ఇతిహాస పరిశోధకమాల-37.

విశ్వబ్రాహ్మణుడగు

# తెనాలి రామలింగని చరిత్ర

(పరిశోధక గ్రంథము)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే డి. 17-12-1966 వ తేదీన
గుంటూరులో సన్మానము పొందిన రచయిత.

894.827092
LAK

చారిత్రక శిరోమణి

[illegible]డాలి లక్ష్మీనారాయణ బి. ఏ.

## గ్రంథకర్త తెలుగు రచనలు

894.827092
LAK
Dr. B.R. AMBEDKAR
OPEN UNIVERSITY
CALL NO: ACC. NO: 10726
AUTHOR: [illegible]
TITLE: [illegible]

| | |
|---|---|
| 1. [illegible] | రూ. 0-25 |
| | 0-25 |
| | 2-00 |
| | 2-00 |
| | -00 |
| | .00 |
| | .00 |
| | -00 |
| | -25 |
| | -00 |
| | -00 |
| | 50 |
| | -50 |
| | -65 |
| 28. ప్రాచీనరోమకులు | 0-50 |
| 29. భారతీయ సంస్కృతి | 2-00 |
| 30. భారతీయ సమాజముపై ఆంగ్లవిద్యా ప్రభావము | 0-50 |

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

Ithihasa Parisodhaka Mala

# LIFE OF TENALI RAMALINGA

## A VISWA BRAHMIN

(A RESEARCH WORK)

Presented to Sri Narla Editor Andhra Jyothi for review. with best compliments by the author K. L. Narayana B.A



V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.
10726

By

The historian who was felicitated by the A.P. Govt. in Guntur on 17-12-1966.

*Charithraka Siromani*

KODALI LAKSHMINARAYANA, B. A.

First Edition : 1969 March.

Copy Right Reserved.

T
894.827092
LAK

Price : Rs. 2-00

MEMORIAL LIBRARY

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N10726

Printed at :
Bharathi Press, Tenali.

-AOUA105B140



# Bibliography

## ENGLISH

T. Watters--On Yuan Chwang's travels in India
G. Mackenzie – Krishna District Manual
బోలశంకరవ్యాస - (హిందీ) భారతీయ సాహిత్యకా రూపరేఖా
శ్రీ పోశెట్టి లింగనకవి - నవచోళ చరిత్ర ✓
,, పెదపాటి జగన్నాథకవి - ప్రబంధరత్నావళి
,, సారంగు తమ్మయ్య - వైజయంతీ విలాసము
,, కందుకూరి రుద్రకవి - నిరంకుశోపాఖ్యానము
,, తెనాలి అన్నయకవి - సుదక్షిణా పరిణయము
,, చరిగొండ ధర్మన - చిత్రభారతము ✓
,, కం. వీరేశలింగము - ఆంధ్రకవుల చరిత్ర 3 భా.
,, గురుజాడ శ్రీరామమూర్తి - కవి జీవితములు
,, కాకునూరి అప్పకవి - అప్పకవీయము
,, వంగూరి సుబ్బారావు - శతక కవుల చరిత్ర
,, యామిజాల పద్మనాభస్వామి - శ్రీకృష్ణదేవరాయలు
,, మద్దూరి శ్రీరామమూర్తి - శ్రీకృష్ణదేవరాయల చరిత్ర
,, కె. వి. లక్ష్మణరావు - ఆంధ్రవిజ్ఞాన సర్వస్వము 3 సం.
- హైందవచక్రవర్తులు
,, తెనాలి రామలింగకవి - ఉద్భటారాధ్య చరిత్ర ✓
,, తెనాలి రామకృష్ణకవి - పాండురంగ మాహాత్మ్యము
- ఘటికాచల మాహాత్మ్యము
,, కోవిడి జమీందారు - ఆంధ్రవిజ్ఞానము అన్నిసం
,, చాగంటి శేషయ్య - ఆంధ్రకవి తరంగిణి అన్ని సం.
,, ఆరుద్ర - సమగ్రాంధ్ర సాహిత్యము అన్ని సం.
,, తెనాలి రామలింగడు - ధీరజన మనోవిరాజితము
,, - శ. విజయము
,, తెనాలి రామభద్రకవి - ఇందుమతీపరిణయము ✓
,, భండారుపల్లె రామకృష్ణకవి - విశ్వకర్మశతకము
,, బుక్కపట్టణము రాఘవాచార్యులు-ఆంధ్రదేశచరిత్ర (అముద్రితము)
మోహనాంగి-మారీచీపరిణయము (శ్రీ శెట్టి లక్ష్మీనరసింహం ప్రచురణ)

చి. వీరభద్రరావు - ఆంధ్రులచరిత్ర 3భా. అళియరామరాయలు
శ్రీ కందూరు ఈశ్వరదత్తు - శీర్ణవిజయనగరచరిత్ర
,, రామరాజభూషణుడు - వసుచరిత్ర
,, క. వేంకటనారాయణ - ఆంధ్రవాఙ్మయచరిత్ర సంగ్రహము
,, కిళాంబి రాఘవాచారి - కృష్ణరాయలు
,, మెకంజీ - L. R. సంపుటములు
,, వే. ప్రభాకరశాస్త్రి - చాటుపద్యమణిమంజరి అన్ని సం.
,, కూచిమంచి జగ్గకవి - చంద్రరేఖావిలాపము
,, మొల్ల-రామాయణము
ఆంధ్రఉగాది సంచికలు, భారతి సంపుటములు,
తెలుగు విజ్ఞానసర్వస్వములు వెం॥

## తొలిపలుకు

ఆంధ్రభాషలోగల ఏడెనిమిదివేల కావ్యములలో చారిత్రకదృష్టి కోణముతో వ్రాయబడినవి, మూడు, నాల్గున్నవి. శ్రీ నేలటూరి వేంకటరమణయ్య వీనినిగూర్చి యిట్లు లిఖించెను "ఈ తెలుగు కావ్యములు సంస్కృతానువాదములే. సంస్కృత పురాణేతిహాస మహాకావ్య నాటక ధర్మశాస్త్రాది పలువిధ గ్రంథములకు తెలుగున డూప్లికేటుల తయారు చేయుటే, తమ జీవిత పరమావధి యని ఆంధ్రకవులు తలంచినట్లున్నది." కాని కొంతమంది ఆదినుండి నవీనయుగము రాక పూర్వమే స్వతంత్రతా భావములు గల్గి హేతువాదముతో, విమర్శనతో మూఢనమ్మకముల ఖండించి గ్రంథములు రచించిరి. కపిలుడు, చార్వాకుడు, బుద్ధుడు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, ఆర్యదేవుడు, బసవేశ్వరుడు, వేమన, విశ్వబ్రాహ్మణుడగు 'తెనాలి రామలింగడు' మున్నగువారీ కోవకు చెందినవారు ఈ భావవిప్లవకారుల చరిత్రల గొన్నింటిని నే నీవరకే వ్రాసితిని, రామలింగని చరిత్రను గూర్చి పరిశోధించుచుండగా గుంటూరు, విశాఖపట్టణము లోకల్ లైబ్రరీ అథారిటీవారు మా గ్రంథముల గొనిమమ్ము ప్రోత్సహించిరి వీరికి మా వందనములు.

మోపర్రు
26-3-69

ఇట్లు
కొడాలి లక్ష్మీనారాయణ

# విశ్వబ్రాహ్మణుడగు
# తెనాలి రామలింగని చరిత్ర

## I బ్రాహ్మణదేశము - విశ్వబ్రాహ్మణుల ప్రతిభ

భరతవర్షమునకు క్రీ.శ. 7వ శతాబ్దమునాటికి 'బ్రాహ్మణ దేశమని' పేరుగలదని 'హూనుత్సాంగు' అను చైనీయ లేఖకుడు వ్రాసినాడు. "దేశములోని వివిధ కులములు, జాతులలో బ్రాహ్మణులు చాల పరిశుద్ధతతోనుండి, చాలగౌరవమునకు పాత్రులైయుండిరి; దీనివలన ఈ దేశమునకు బ్రాహ్మణదేశమని పేరు సర్వసామాన్యముగా వ్యవహారములోనికి వచ్చెను."(T. Watters - On Yuan chwang's travels in India - Vol. I–P 140–"Among the various castes and clans of the country, the Brahmins, he says, were purest and in most esteem. So from their excellent reputation, the name Brahmana country had come to be a popular one for India.") క్రీ. శ. 1443లో హంపి విజయనగరమునకు వచ్చిన "అబ్దుల్ రజాక్" కూడ ఈ విషయమునే వ్రాసెను. "ఇచ్చటి ప్రజలలో నందరికంటె బ్రాహ్మణులు విశేష గౌరవమును పొందుచు పూజింపబడుచున్నారు." (కుందూరు ఈశ్వరదత్తు - జీర్ణవిజయనగర చరిత్రము. పుట 105) బ్రాహ్మణులతోపాటు విశ్వబ్రాహ్మణులు, భట్రాజులు మున్నగువారు సాహితీ సలిలసింధులై,

మేధావులై, ధీశాలులై, ఆత్మసాక్షాత్కారము పొందిన మహాత్ములై, భక్తులై అనేక కృతులను రచించి, ఆశశితారకం బగు ఖ్యాతిగాంచిరి. 1914 ఆంధ్ర ఉగాదిసంచికలో 'యం. వీరభద్రాచారిగారు' బౌద్ధరాజులు విశ్వకర్మ బ్రాహ్మణులను గౌరవించినట్లు శాసనములు గలవని వ్రాయుచు నీ క్రింది వాని నుదాహరించిరి. క్రి. శ. 1644 సం.న ద్వితీయరాజసింహరాజు 'దేవసింహ మూలాచారి' యను విశ్వబ్రాహ్మణుని తన ఏనుగుపై నెక్కించి, నగరునకు దీసికొనివచ్చి మిగుల బహూకరించి యుండెనట. క్రీ. శ. 1763 సం.న 'కీర్తిశ్రీ రాజసింహుడను రాజు' 'విజయవర్ధన దేవసింహ మూలాచారి' యను వానికి దానశాసనము నొసంగెనట. 'రాజకరుణ దేవసురేంద్ర మను వీరవిక్రమ శిరిత్తరాళన అరశణ విచిత్రచిత్ర కర్మాంతనిర్మిత సకలశిల్పతిలక నవరత్నము దవిలి దవుండ శిప్పాచారి' యను వానికి బిరుదములను, భూదానములను నొసగినట్లు తామ్రశాసన మొండు కలదట. సింహాళము నేలిన బౌద్ధరాజులు విశ్వకర్మవంశజుల చేత కిరీటధారణము బొందినట్లు తెలియవచ్చుచున్నదట. విక్రమ బాహుడను రాజు, 'పండితనీలమి' యను విశ్వబ్రాహ్మణునిచే కిరీటమును బొంది, వాని భార్యకును, సుతకును, పుణ్యసందహామి, 'విజయవర్ధన' యను నామముల నొసంగి, గౌరవించి విలువగల దానముల నొసంగెనట. "బెళ్ళనమేస్త్రియనునాతడొక సువర్ణపతకము నందియుండెనట ఆ పతకముమీద నీ యర్థమిచ్చునట్లు వ్రాయబడియుండెనట. "శాకశకము 1634సం.న శ్రీ దంతధాతుమకరధ్వజమండలవల్లి

విశ్వరాజకరుణాముహాందిరమునకు సమర్పితము."

ఇట్లు విశ్వకర్మబ్రాహ్మణులు, తమపాండిత్యప్రభావముచేత శిల్పకళానైపుణ్యముచేత రాజాస్థానములందు గౌరవముపొంది యుండిరి. విశ్వబ్రాహ్మణవంశీయుడగు 'మార్కండేయప్రభువు' పెందోటప్రాంతమును పాలించెను. ఈయనకవి, పండితపోష కుడు, దాతగా గాన్పించుచున్నారు. క్రీ శ. 16 17వ శతాబ్ది ప్రాంతపువాడు. శిల్పకళానైపుణ్యముగల 'నాగార్జునుడు' విశ్వ బ్రాహ్మణుడని కొందరు వ్రాసిరి. విశ్వబ్రాహ్మణులు గ్రామ కరణీకపు ఉద్యోగములను గూడ సంపాదించియుండిరి. కాని గోపరాజు రామన్న తనకాలముననున్న రాజుదగ్గరచేరి ఏడు ఘడియలు ముద్రమొహర్లు తీసికొని ౧౬౩౫మంది విశ్వబ్రాహ్మ ణుల తొలగించి బ్రాహ్మణులకుకరణీకపు ఉద్యోగము లిచ్చి నట్లు శాసనములవలన, సాహిత్యమువలన దెలియుచున్నది. అప్పటిరాజు 'కాకతీయగణపతి' యని కొందరు, ఓఢ్రరాజుల లోని గణపతి గజపతి' యని కొందరు, 'కృష్ణదేవరాయ' లని కొందరు, గోలకొండ ప్రభువని కొందరుపండితులు వ్రాసిరి. క్రీ. శ. 1144 వ సం. అక్టోబరునెలలో సూర్యగ్రహణము వేళ రామయమంత్రికి, రాజు రాష్ట్రముపై అధికారము ఏడు ఘడియలకాల మిచ్చెనని, బుక్కపట్టణము రాఘవాచా ర్యులుగారు వ్రాసిన ఆంధ్రదేశ చరిత్రము (అముద్రితము – పు 101 – 10౫) లోనున్నది. 'ఊర వీరభద్రకవి' రచించిన 'కరణీకోద్ధారిణి' అను గ్రంథములోను, పైడిపాటి నృసింహ కవి వ్రాసిన పద్యములోను ఈ వృత్తాంతముగలదు. ఇది బ్రతుకుకోసము జరిగిన పోరాటముగా (Struggle for

existence) గాన్పించినది. నేనీవిషయముల 'విశ్వబ్రాహ్మణా కరణీకాల చరిత్రములో వ్రాసితిని. 'భండారుపల్లె రామకృష్ణ కవి' రచించిన విశ్వకర్మశతకములో గూడ నీ విషయ మిట్లున్నది.

97. మ॥ కరిణీకంబులు నీదు వంశజులకుఁ దొల్చక్రమందుండగా
నరయన్ గృత్రిమగోపరాజుకుల రామాఖ్యుండు సర్వంబుతున్
ధరణీనాథుని జేరియేడు ఘడియల్దానంబుగా మాద్రికన్
వరుసన్గోరియు నీరసత్వముగ భాస్వచ్ఛక్తి నీ వంశ్యులన్
విరసుండై విడిపించె కొంత ధరణిన్ శ్రీ విశ్వకర్మ ప్రభో!.

98. మ॥ కరిణీకంబులు కృష్ణరాయనృపు డీక్ష్మాపాల నుండేతరిన్
నరవిన్ గృత్రిమ గోపరాజుకుల భాస్వద్రాముడా వృత్తులన్
ధరణి న్గొంత హరించి యా సచివసంతానంబు కిప్పించె భా
స్వర తేజోమయ సద్గురూత్తముడ దేవా! విశ్వకర్మప్రభో!.

99. మ॥ కరిణీకంబులు గొన్ని దేశములకుఁ గాపట్య రామాఖ్యుచే
ధరణిన్ భిన్నతనొందనంతట భవత్సంతాను లార్యుల్సదా

సరసులోన్నదముతోఁడ ఖండములు భాస్వత్తేజులై
తొమ్మిదిన్
బరిపాలించిరి పంచకర్మముల భాస్వద్విశ్వకర్మప్రభో!

ఈ బ్రాహ్మణకవి, విశ్వకర్మ భగవానుని భక్తిగలవాఁడై చారిత్రకసత్యముల బ్రసాదించినాడు.

విశ్వబ్రాహ్మణకరణీకముల దొలగించినది లగాయతు బ్రాహ్మణులకు విశ్వబ్రాహ్మణులకు వైరభావములు గలిగినట్లు స్పష్టపడుచున్నది. అంతకు బూర్వము కూడ కలవేమో! ఈ వైరభావము, మతములలోనికి సాహిత్యములోనికి బ్రవేశించినది. మంత్రిమహానాటిసమ్మెలు కూడ సాగినవి. విశ్వబ్రాహ్మణులు జైన, బౌద్ధమతముల నభిమానించసాగిరి. తెనాలి రామలింగకవి అను స్వర్ణకారుడు రచించెనని చెప్పబడు 'ధీరజనమనోవిరాజితము' లో గర్భకుడను రాజు సచివుడగు 'అమరుని' దుర్బోధలు విని విశ్వబ్రాహ్మణుల నెల్లర వధియించెనని, పౌరుషేయుల నందరిని రాజు వధించుమని ఆజ్ఞయిచ్చెనని కలదు. విశ్వబ్రాహ్మణులే ఈపౌరుషేయులు. కనుక ప్రాచీనకాలమున వారు జైనమతాభిమానులై, క్రమముగా శైవమతమును స్వీకరించినట్లు కాన్పించుచున్నది. పైగ్రంథములోని విషయము చారిత్రకసత్యముకాదు. ఎవరో విశ్వబ్రాహ్మణులమీద ద్వేషముతో నీకృతి రచించి యుండవచ్చును. ఈ తెనాలి రామలింగము కాకుండా, మరియొక తెనాలి రామలింగము కృష్ణరాయల ఆస్థానకవులలో నున్నట్లు కాన్పించుచున్నది. 'ధీరజనమనో విరాజితము పీఠికలో' 'ఓం' అను

పేరున పండిత దంతనాల నాగేశ్వరశాస్త్రిగారిట్లు వ్రాసిరి. "ఇంతకు బూర్వము కృష్ణరాయల యాస్థాన కవులలో నొక తెనాలి రామలింగడుగల డను విషయము సర్వజన విదితమే. ఆ మహాకవియు గూడ నీ వంశములోని వాడేయనుటకు గొన్ని నిదర్శనము లిప్పటికిని నా వంశస్థుల దగ్గరనుండు అముద్రితగ్రంథ సాంప్రదాయమే ప్రబలసాక్ష్య మొసంగు చున్నది. ఈకవి వంశస్థులిప్పటికిని గుడివాడ, దర్శి మొదలగు గ్రామములయందు కవితాప్రసక్తి గలిగి, యశమొందు చుండిరి; అనగా కవిత్వ మూ వంశ పరంపరాగతమనుట వింతగా దోచదు." 'ధీరజన మనోవిరాజిత కర్త' తెనాలి రామలింగము తన కృతిలో 'మాదనయక్కనల్లలరు తత్వజ్ఞాన సంపూర్ణులై' యని యొకచోట, మాదన్న నిజాగ్రజునకు విన్న వించెనని' యొకచోట వ్రాసియుండుటచేత ఈయన క్రీ. శ. 1670 ప్రాంతమునగలడని, రాయల ఆస్థానమునగల తెనాలి రామలింగడు క్రీ శ. 1520 ప్రాంతమునగలడని చెప్పవచ్చును అప్పటి సమాజములోని మతద్వేషములచేత స్వర్ణకారుడగు శైవుడగు తెనాలి రామలింగని పేరును దొలగించి, వైష్ణవుడగు రామకృష్ణకవినాథుడని పేరుగలకవిని, రాయల ఆస్థాన కవిగా, పండితులు వ్రాసిరని ఊహించవచ్చును. ఇక 'ధీరజన మనోవిరాజితము' కృత్రిమగ్రంథమని, ఎవరో రామలింగని పేరిట 'అక్కన్న మాదన్నల' కాలమున రచించిరని కొందరు విద్వాంసులు వ్రాసిరి. ఈ విధముగా రాయల ఆస్థానకవి, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగనిపేరు చరిత్రలో దుడిచివేయబడినది.

## II విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగనిచరిత్ర - అభిప్రాయములు

తెనాలి రామలింగకవిని గూర్చి, అనేక చాటువులు, వింత వింతలైన కథలు వ్యాప్తిలోనున్నవి; కాని ఈ రామలింగ మెవరో, కులమెద్దియో, జన్మభూమి ఎచ్చటో, కృతులేవియో, ఏ కాలమువాడో అను విషయముల బరిశోధించి సరిగా సిద్ధాంతము చేసినవారులేరు. నేను పరిశోధించిన విషయముల గొన్నింటిని లోకమునకు వెల్లడించుచున్నాను.

క్రీ.శ. 1510 ఫిబ్రవరి నాటికి తెనాలిలో గార్లపాటి పురరామపండితు డున్నట్లు శాసనప్రమాణము లభ్యమగుచున్నది. 1. రామపండితుడు, 2 రామధీమణికి లక్కమాంబకు బుత్రుడు (రామనార్యుని సుపుత్రుడు, ఉద్భటారాధ్య చరిత్ర కర్త రామలింగకవి, (రామయలింగ సత్కవి) 3 రామయకు లక్ష్మమ్మకు గల్గిన కుమారుడు, పాండురంగమాహాత్మ్యకర్త 'రామకృష్ణకవినాథుడు' 4 విశ్వబ్రాహ్మణుడు, మల్లికార్జునుని తనూభవుడు, పాండురంగవిజయకర్త, తెనాలి రామలింగడు అనువారు ప్రసిద్ధ పండితులు, కవులు క్రీ.శ. 15-16 శతాబ్దములలో తెనాలిలో వర్ధిల్లిరి. వీరిలో రామపండితుని కుమారుడు రామలింగకవియే రామకృష్ణకవినాథుడని పలువురు వ్రాసిరి. వారిలో నొకరు మాత్రము వికటకవి, బూతుకవి, హాస్యకళానిధి యని పేర్గాంచినవారు. తెనాలి యింటి పేరు ఇద్దరి కుండుటచేత ఇందులో నెవరు రాయుల ఆస్థానకవి యనునది వివాదగ్రస్తమైపోయినది. ఇందులో నొకరు విశ్వ

బ్రాహ్మణులు, ఒకరు బ్రాహ్మణులై యుండిరి; ఒకరి కొకరికి కాలవ్యత్యాసము 50 ఏండ్లకంటె ఎక్కువలేదు. ఇక రామ లింగ కవియే రామకృష్ణకవి యని పలువురువ్రాసిరి. శ్రీ గురు జాడ శ్రీరామమూర్తి (క. జీ. 193, 194, 199) శ్రీ కందు కూరి వీరేశలింగము (ఆ. క. చ. II – పుట 271) శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి (ఉద్భటారాధ్యచరిత్రపీఠిక) శ్రీ మాన వల్లి రామకృష్ణకవి (తెనాలికవులు అనువ్యాసము 1914ఆంధ్ర ఉగాదిసంచిక) శ్రీ చాగంటి శేషయ్య (ఆ క. త. ౮వ సంపుటము) మున్నగు వారెల్లరు నిట్లేవిశ్వసించిరి. 'పాండురంగ విజయము, పాండురంగ మాహాత్మ్యము' అను రెండు కృతులు కూడ ఒక్కటేనని పండితులు సిద్ధాంతము చేసిరి. ఇంతకంటె పొరపాటు వేరుండదు. శ్రీ మా. రామకృష్ణకవి ఇట్లువ్రాసెను. "రామలింగడు స్వర్ణకార కులజుడు. గోలకొండ తానీషా యొద్ద మంత్రులుగా నుండిన 'యక్కన్న మాదన్నల యాస్థానకవి'యని వీరువ్రాసిరి. 'ధీరజన మనోవిరాజితము'లో 'అక్కన్న మాదన్నల' పేర్లుగలవు; కాని ఆస్థానకవులని ఎచటను లేదు. కృష్ణరాయలవలన తెనాల్యగ్రహారముఁబొందిన కవి, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగని గూర్చి వీరెవ రును బేర్కొనకుండుట ఆశ్చర్యకరముగా నున్నది. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి ప్రబంధరత్నావళిలో దీనిని వ్రాయుచు కవిగారివ్రాతలు సత్యమే కావచ్చునుఅని వ్రాసిరి. పరిశోధించి చూడగా చివర వారు వేరువేరు కృతులురచించి ఎవరిమార్గములో వారు గొప్ప వారై గణ్యత గాంచిరని తెలుచున్నది. ("Each is great in his own way") శాసన

ములు, సమకాలీనసాహిత్యము, నాణెములు, ఇవిచరిత్రకారు నికి ప్రథమ ప్రమాణములు. చారిత్రకదృష్టి కోణముగల విద్వాంసుల అభిప్రాయములు ద్వితీయ ప్రమాణములు. ఇంకను కైఫీయతులు మున్నగు వానిని కూడ కొంత ఆధార ముగ గ్రైకొందురు. "సాహిత్యపరిశోధనలు పాశ్చాత్యులు మనకు నేర్పిన విద్యలలో నతిప్రధానమైనది" అని భారతిలో వ్రాసిన విషయము సత్యమైనది. (1965 డిశంబరు భారతి, పుట 7౨) ఇట్టి పరిశోధనలకు మన జీవితము నంకితము చేసి, నూత్న విషయముల సత్యాన్వేషణ తత్పరతతో గనిపెట్టి లోకమునకు వెల్లడించుట మన విధి. తాబట్టిన కుందేలుకు మూడే కాళ్ళను మూర్ఖపట్టుదలతో, నసూయతో వ్రాయుట సరికాదు. సత్యాన్వేషణతత్పరతతో శాసనాదుల బరిశోధించి, చరిత్రకు పునాదులు వేసిన పాశ్చాత్యవిద్వాంసుల గర్హించుట న్యాయముకాదు. ఇదియే మన జాతీయతయైనచో, నింత కంటె ద్రోహము వేరుండబోదు.

## తెనాలి రామలింగకవి విశ్వబ్రాహ్మణుడు

తెనాలిలో తెనాలి యింటిపేరుగల బ్రాహ్మణులుగాని విశ్వబ్రాహ్మణులుగాని ఈ నాడు లేరు. గుడివాడలో తెనాలి ఆంజనేయులు అను విశ్వబ్రాహ్మణులుండెడివారు. బాపట్లలో తెనాలి ఇంటిపేరుగల ఒక విశ్వబ్రాహ్మణుడు తహసీల్దారు ఉద్యోగమును జేసియుండెనట. వంగోలు, మంగళగిరిలో గూడ తెనాలియింటిపేరుగల విశ్వబ్రాహ్మణులు గలరట! తెనాలిలో

తెనాలి యింటిపేరుగల క్రైస్తవులు, హరిజనులున్నారు. దర్శిలో తెనాలి యింటిపేరుగల విశ్వబ్రాహ్మణులు కలరట. రామలింగకవికి తెనాలియను ఇంటిపేరుగలదు. తెనాలిరామలింగము విశ్వబ్రాహ్మణుడని, శిల్పవేత్త యని ఈశ్వరునిపేర సుందరమగు ప్రభనిర్మించిరని, అందుచేత ఈశ్వరప్రభ రామలింగమని పిల్చుచుండిరని, కాలక్రమమున 'ఈశ్వర ప్రెగడ రామలింగము'గా మారిన దని, తెనాలి రామలింగని వంశీకులైన తెనాలి ఆంజనేయులుగారు చెప్పుచుండిరని ఒకపండితుడు వ్రాసినాడు. రామలింగము విశ్వకర్మకులజుడు కూడ కలడని శ్రీ చాగంటి శేషయ్య, డా. కేతవరపు వేంకట రామకోటి శాస్త్రిగార్లు వ్రాసిరి. శేషయ్యగారిట్లు వ్రాసిరి. 'తెనాలిరామలింగమను పేరుగల విశ్వకర్మ కులజుడున్నాడు. అతడును కవియే. 'ధీరజన మనోవిరాజితమను' నొక గ్రంథమును రచించియున్నవాడు. నామ సామ్యముచేత వీరిరువురును నొక్కరేయని భ్రమగొలుపుచుండును. ఆ భ్రమ పోవుటకు 'ధీరజన మనోవిరాజితము'లోని గద్య నిచ్చట నిచ్చుచున్నాడను. ఇది శ్రీమదుమామహేశ్వర చరణారవింద సేవాప్రవీణ తెనాలివంశ పవిత్రకశ్యప గోత్రార్యజనస్తోత్రపాత్ర మృత్యుంజయ నామధేయపౌత్ర మల్లికార్జున తనూభవ రామలింగకవి నామధేయ కవి విరచితంబగు రాజధీరజన మనోవిరాజితంబను గ్రంథంబునందు సర్వంబునేకాశ్వాసము'. ఈ కృతిలోని ఒక పద్యములో నిట్లున్నది.

తే॥ కనకదుర్గాంబ వివరించె గాన దెలిసె
నీ సవిస్తార కథ యెవ్వరెరుగరన్న

రాజ ధీరజన మనో విరాజితంబు
నగుచు నిక నిది భూస్థలి నలరునిట్లు. 11

కనుక ఈ గ్రంథముపేరు రాజధీరజన మనోవిరాజితము అని కూడగలదు. "ఈ గ్రంథపీఠికలో కృష్ణరాయల ఆస్థానకవులలో నొకడగు తెనాలిరామలింగ మహాకవియు నీవంశములోని వాడే యనుటకు గొన్ని నిదర్శనములున్నవని వ్రాసియున్నారు. కాని యిది కేవల మసత్యము. ఆ మహాకవి కౌండిన్యగోత్రుడు; నియోగి బ్రాహ్మణుడు. ధీరజన మనోవిరాజితకర్త విశ్వకర్మ కులజుడు. కశ్యపగోత్రుడు. ఈ రెండు వంశములకు నెట్టి సంబంధములేదు." అని శేషయ్యగారు వ్రాసిరి. రామలింగకవి శి.విజయమున 'వీరజనమనోరంజనము' చేసితినని చెప్పెను కాని 'ధీరజనమనోవిరాజిత' కర్తనని ఎచటను జెప్పలేదు. ఈ రెండవ గ్రంథమున అక్కన్న మాదన్నల పేరుండుటచేత, ఇది 160 ఏండ్ల తర్వాత రచింపబడెనని, మల్లికార్జునుని తనూభవుడగు రామలింగని పేరిట కృతిమ ప్రచురణముగ వెలువడి ఉండవచ్చునని కొందరు వ్రాసిరి. అక్కన్న మాదన్నల కాలమున మరియొక రామలింగడు ఉండవచ్చునని కొందరు వ్రాసిరి; కాని అతని పేరుతో వెలువడిన కృతిమగ్రంథము కావచ్చును.

ఒక తెనాలి రామలింగకవి విశ్వకర్మ కులజుడు అని తేలుచున్నది. ఆయన రాయల ఆస్థానకవి ఏల కాకూడదు? రాయలఆస్థానకవి 'కౌండిన్యగోత్రుడు, నియోగిబ్రాహ్మణుడని' ఎచట నున్నది? విజ్ఞులు కొందరు రాయల ఆస్థానము

లోని విశ్వబ్రాహ్మణుడగు రామలింగని పేరును తుడిచివేసి, రామకృష్ణుని పేరును పెట్టుటకు ప్రయత్నించి, విషయమును మభ్యపెట్టిరి. "రామలింగకవి క్రీ.శ. 1525 సం. ప్రాంతమున ఉద్భటారాధ్యచరిత్రమును 'దేచమంత్రి'కి కృతియొసంగెనని, ఉద్భటారాధ్యచరిత్రము లభించక పూర్వమురచించిన దాటచే నాంధ్రకవులచరిత్రమున రామలింగకవి కృష్ణదేవరాయల ఆస్థానముననుండి యుండడని వ్రాసియున్నారని 'ఉద్భటారాధ్యచరిత్రమునుబట్టి రామలింగకవి కృష్ణరాయలకాలమున నున్నాడనుట స్పష్టమని, దేచమంత్రికిని గోపమంత్రికిని గల సంబంధమునుబట్టి యామంత్రులమూలమున రాయల యాస్థానమున రామలింగకవికి ప్రవేశము గలిగియుండవచ్చుననియు' రాయలు జీవించియున్నంతవరకు రామలింగకవి యాతని యాశ్రయమున నున్నాడనియు దలంచుటకు విరుద్ధమేదియు గాన్పించదని చాగంటి శేషయ్యగారు వ్రాసిరి; కాని ఈ రామలింగమే రాయల ఆస్థానకవి యనుటకును ఈ రామలింగమే రామకృష్ణు డనుటకు ప్రబలమైన ప్రమాణములు లభ్యము కాలేదు. రామపండితుని కుమారుడు 'రామలింగకవి' క్రీ.శ. 1500 ప్రాంతమున జన్మించియుండవచ్చును. ఈయన తన 'ఉద్భటారాధ్య చరిత్రను' ఊరదేచ మంత్రికి తన 25వ ఏట కృతి యొసంగినచో, ఆ కాలము క్రీ.శ. 1525 ప్రాంతమగును. అంతవరకు ఈయన కొండవీటి ప్రాంతములోనే, దేచమంత్రి ఆస్థానములో గాలము గడపియుండును. క్రీ. శ. 1526 ప్రాంతమున రాయలకుమారుడు చనిపోవుటచేత, తిమ్మరుసే ఆయన మరణమునకు గారణభూతుడని భావించి

రాయ లాయనను ఖైదులో నుంచెను. తిమ్మరుసు తమ్ముడు మున్నగువారితో రాయలకు ప్రబలమైన విరోధము గల్గెను. అప్పటినుండి రాయలకు కవితాగోష్ఠియందు అభిమానము తగ్గెను. ఆ తరువాత ఆయన మనస్తాపముతో క్రీ.శ. 1530 లో మరణించెను. కనుక క్రీ. శ. 1526 ప్రాంతమున రామలింగ కవి, రాయల ఆస్థానమున కేగుటకు వీలులేదు. అంతకు బూర్వము ఆయన రాయల ఆస్థానమునకు వెళ్ళినాడని అంగీకరించినచో, 20 ఏండ్ల యువకుడుగానుండి పెద్దనాది కవులను గేలిచేయు శక్తిసామర్థ్యము లాయనకు లేవని దృఢముగా జెప్పవచ్చును. ఇక రాయల ఆస్థానమున నున్న కవి విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగడని అనుభవముగల కవియని చెప్పవచ్చును. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, ఉద్భటారాధ్యచరిత్ర పీఠికలో తెనాలి రామలింగకవినిగూర్చి వ్రాయుచు నిట్లు వ్రాసిరి. "విశ్వకర్మవంశ్యుడు, ధీరజనమనోరంజనకర్త, తెనాలి రామలింగకవి యొకడున్నాడు. అతడు వేరు.'' "ధీరజనమనోవిరాజితము కలదు కాని ధీరమనోరంజనము లేదు, రామలింగకవి రచించిన గ్రంథము 'వీరజనమనోరంజనము' అని తెలియుచున్నది. కాని ధీరజనమనోరంజనము కాదు. ఈ విషయము తెనాలి రామలింగకవి రచించిన 'శ విజయమును బట్టి తెలియుచున్నది. శాస్త్రిగారికీ పేరు ఎట్లు లభించినదో ! పండితులలో గొందరు శ. విజయమును జూచి కూడ, రాయల ఆస్థానకవి, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగకవి ప్రస్తావనను వదలి, అక్కన్న మాదన్నల కాలమునాటి కృత్రిమగ్రంథమును, ఆ కవిని

ప్రస్తావించుటకుగల కారణము, రామకృష్ణకవినాథుడంతకు పూర్వుడగుటచేత, ఈయననే రాయుల ఆస్థానకవిగా జేయు సంకల్పమేకాని మఱియొండుకాదు. ఇది అజ్ఞతయో, విజ్ఞతయో తెలియకున్నది. డా॥ వేంకటరామకోటిశాస్త్రిగారిట్లువ్రాసిరి. (ఘ.మా. పీఠిక) "తెనాలి రామలింగమని మరియొక తెనుగు కవి 'ధీరజనమనో (విరాజిత)రంజనము' అను కృతిని రచించినవాడుగలడు; ఆయన విశ్వబ్రాహ్మణుడు. తెనాలి రామకృష్ణునకుగల రామలింగమను పేరునకును, ఆ విశ్వబ్రాహ్మణకవి పేరునకును, ఆ పేరుకు మించి మఱెట్టి సంబంధము లేదు" శాస్త్రిగారు పైన ఉదాహరించిన గ్రంథముపేరు సరికాదు. 'తెనాలి రామలింగడు' ధీరజనమనోరంజనము రచించెనని, ఆయన విశ్వబ్రాహ్మణుడని అందరు అంగీకరించిన విషయమే. ఇంకను 'ధీరజనమనోవిరాజితము' అను కృతిని రచించెనని చెప్పబడు, తెనాలి రామలింగకవి, విశ్వబ్రాహ్మణుడు అక్కన్న మాదన్నల కాలమువాడు కాన్పించుచున్నారు.' శ.విజయమండలి గద్య, 'ధీరజనమనోవిరాజితము'లోని గద్య చూడగా, భిన్నత్వము గాన్పించినది. తండ్రులుపేర్లు ఒకటిగానున్నను, మిగతా వానిలో భిన్నముగానుండుటచేత నీయన మఱియొక రామలింగమని తోచినది. కాని యిది అసలు కృత్రిమగ్రంథమని కృష్ణరాయుల కాలమునాటివాడు, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగకవి పేరునుతుడిచి పెట్టుటకే కృతినల్లిరని కొందరు విశ్వబ్రాహ్మణవిద్వాంసులు వ్రాసినారు. విశ్వబ్రాహ్మణుల నెల్లరిని వధించినట్లు వ్రాయబడిన గాథగల ఈకృతినివవిశ్వబ్రాహ్మణుడు వ్రాసికొనడు. కృష్ణరాయుల

కాలములో గూడ, తెనాలి రామలింగనికి గౌరవము లేకుండ జేసి, అలసాని పెద్దనకు గౌరవ మొసంగుట చూడగా రామ లింగడు శైవుడగుట, అలసాని పెద్దన వైష్ణవాచారి యగు శఠ గోపయతి శిష్యుడగుట, వైష్ణవమతాభిమాని యగుట కార ణము గావచ్చునని తోచుచున్నది. రామలింగని చేష్టలు కూడ కొంతకారణము గావచ్చును. ఈ క్రింది చాటువు దీనిని బల పరచుచున్నది.

గీ॥ భంగ మొందిన యుల రామలింగముఖులు
సాటి రాఁగల వారె నీతోటి నౌర
యాంధ్రకవితా పితామహ యల్లసాని
పెద్దనార్య విశేష వివేకధుర్య! (చాటువు)

కవిజీవితములు ౬౧౨వ పుటలో సీసపద్యము చివర గీతపద్యము గానిది వ్రాయబడినది. 'రామలింగ ముఖులు' ఎచటెచట, ఎట్లు భంగ మొందిరో ఈ చాటుపద్యము వ్రాసిన కవివ్రాయ లేదు. ప్రాచీన కాలములో సమాజములో మతద్వేషము లు బాగా పనిచేసినవి. ఈ కారణమున, రామలింగని పెక్కు గ్రంథములు అదృశ్యమైపోయినవి.

## రామలింగని జననభూమి – ఇంటిపేరు

రామకృష్ణ కవినిగూర్చి వ్రాయుచు శ్రీ వీరేశలింగము యిట్లువ్రాసెను. "ఇతని నివాసము కృష్ణామండలములోని తెనాల్యగ్రహారమని, ఇతని పూర్వులు కాపురమున్నచోటు

తెనాలికి రెండుక్రోసులదూరముననున్న గార్లపాడు గ్రామమని, ఇతడు తన నివాసము నచటనుండి తెనాలి గ్రామమునకు మార్చెననియు నొకరు వ్రాసియున్నారని, ఇతడు చిన్నతనములో 'బట్టుపల్లె' యను గ్రామమునందుండు భట్రాజులతో సాంగత్యముచేసి, వారి చెలిమిచేత సంస్కృతాంధ్ర సాహిత్యమును, కవిత్వకౌశలమును సంపాదించి, బుద్ధిబలముచేత ప్రబంధకవీశ్వరుడై వన్నెకెక్కెనట" యని వ్రాసిరి. (ఆ. క. చ. II - పుట 271) ఈయన తలిదండ్రులు చిన్నతనముననే గతించుటచేత, మేనమామయింట పెరిగెనని, నివాసము గార్లపాడని, ఇంటిపేరు ఈశ్వరప్రెగడయని, తర్వాత తెనాలిగా మారినదని సిద్ధుని ఉపదేశము వలన, కాళికాదేవి వరమువలన ఈయన కవియాయెనని అనేకులు వ్రాసిరి. తెనాలి కాపురస్తుడు తెనాలిరామలింగము-ఈయన యింటిపేరు 'ఈశ్వరప్రెగ్గడవారు' అని కొండవీటి దండకవిలె లోగలదని కవిజీవితకర్త వ్రాసినారు. (పుట 477) కాని విశ్వబ్రాహ్మణుడో బ్రాహ్మణుడో చెప్పలేదు. గార్లపాటి వారికి ఈశ్వరప్రెగడ వారికి బంధుత్వము గలదని శ్రీ ఆరుద్ర వ్రాసిరి. ఆంధ్రవిజ్ఞానములో దేవిడిజమీందారుగారిట్లు వ్రాసిరి. "తెనాలి రామకృష్ణకవి-తెన్నేటి రామకృష్ణకవియనియు, తెనాలి రామలింగమనియు ననేక రీతుల వాడుకలు గలవు. ఇంటిపేరు ఈశ్వరప్రెగడవారు. తలిదండ్రులు బాల్యముననే మరణింప మేనమామ కడ తెనాలియందు (గుంటూరుమండలము) బాల్యమునందుండుటంజేసి, తెనాలి యింటిపేరుగనై ఈశ్వరప్రెగడపేరు మాసిపోయెనట." విశ్వబ్రాహ్మణుడగు

రామలింగమునకే తలిదండ్రులు చనిపోవుటచేత తెనాలి చేరియుండవచ్చును.

గుంటూరు మండలములోనే 'గార్లపాడు' అను పేరుగల గ్రామములు ఐదు ఉన్నవి. తెనాలి గుంటూరు మధ్య వేంకటకృష్ణాపురమువద్ద ఒక గార్లపాడు ఉన్నది. కాకాని బెజవాడ మధ్య ఒక గార్లపాడున్ను, బాపట్ల తాలూకాలో నొక గార్లపాడు గలవు. సత్తెనపల్లి తాలూకా మాదల గ్రామమున కెదురుగా తూర్పున 4 మైళ్ళదూరమున నొక 'లక్కరాజు గార్లపాడు' గలదు. నరసరావుపేట తాలూకాలో 'బేహార గార్లపాడు' కలదట. రామలింగకవి జన్మస్థానము, గుంటూరుకు తూర్పుగా ఏడవమైలుకు సమీపమున నున్న 'గార్లపాడు' కావచ్చునని కొందరువ్రాసిరి. ఈ గార్లపాడు నుండి కొందరు వైశ్యులు, కొందరు కమ్మవారు, గుంటూరుదగ్గరఉన్న కొరిటెపాడు వెళ్ళి అచటనే కాపురముండి, గార్లపాటి ఇంటిపేరుతో వ్యవహరించబడుచున్నారు. గార్లపాడుకు దగ్గరగా భట్టుపల్లె కాన్పించలేదు. కృష్ణామండలములో నొకభట్టుపల్లె గలదని, కాసుల పురుషోత్తమకవి చరిత్రలో శ్రీ వంగూరి సుబ్బారావుగారు వ్రాసిరి. అది ఎచట నున్నదో ? భట్టుపల్లె బళ్లారిజిల్లాలోని పాలమండలం తాలూకాలో నున్నదని కొందరును, కడపమండలములోని పులివెందల తాలూకాలో నున్నదని దక్షిణహిందూస్థానకవుల చరిత్రలో కావలి రామస్వామిగారు వ్రాసినారని కొందరువ్రాసిరి. కొందరు భట్టుకులస్థులు శ్రీ గురుజాడ శ్రీ రామమూర్తిగారిని కాకినాడలో గలసికొని, భట్టుమూర్తి గ్రామము 'మోదుకూ

రని' తాము భట్టుమూర్తివంశస్థులమని చెప్పినారట. భట్రాజులుండు ప్రదేశమును 'భావదేవరపల్లె'యని పిల్చు చున్నారు; కాని యిచట భట్టుపల్లెలేదు. కనుక ప్రబంధాం కము వారి కివ్వబడిన గ్రామము 'భట్టుపల్లె' దత్తమండలము లోని దగుట వాస్తవము. మోదుకూరులో 'రాయభట్టు వీర రాఘవరాజకవి, అమ్మిరాజు' మున్నగుకవులు ఖ్యాతిగాంచిరి. ఇచట 'ప్రబంధాంకము' వారున్న ఆధారములు లేవు. 'వీర రాఘవ రాజకవి' ఒకపద్యములో నిట్లుపేర్కొనెను. "పటు ప్రబంధాంకంబు భట్టుమూర్తన కాడబిడ్డసంతతి వానిప్రేమ దనర"; ఈయన మన్నారురంగశతకము, గాలివానసీసమాలిక రచించెను. రామలింగకవి జన్మస్థానమేదియో సరిగా తెలియ కున్నది. ఇంటిపేరు ఈశ్వరప్రెగడ కావచ్చును. తర్వాత యిది తెనాలిగా మారియుండవచ్చును. విశ్వబ్రాహ్మణుడైన రామలింగన గురువుపేరు తెలియదు. ఈయనపాండిత్యము నకు మెచ్చి, రాయలు తెనాల్యగ్రహార మిచ్చియుండ వచ్చును. సమాజములో గవులకుగల పరస్పర వైషమ్య ములచేత అగ్రహారస్వామ్యము పొందిన రామలింగని పేరును తుడిచిపెట్టియుండవచ్చునని నమ్ముట కవకాశము లుగలవు.

ఇట్టి ద్వేషభావములు క్రీ. శ. 11 వ శతాబ్దములోగూడ గాన్పించుచున్నవి. జైనుడని చెప్పబడుచున్న అథర్వణాచా ర్యుని భారతమును 'నన్నయభట్టు' తగులవేయించెనని కవిజీవిత ముల కర్త శ్రీ శ్రీరామమూర్తి వ్రాసెను. నన్నయభట్టు ఇంటి వారలబిలిపించి, వారికి కొంత ధన మొసంగి యిట్లుచెప్పెనట. "రేపటిదినం బా కవి యింటలేని సమయంబున మీయింటికి

జిచ్చిడుడు. దానిచే నతనిపౌత్త్రంబులు సెడును.'' అథర్వణుడు వచ్చునంతలో దన పౌత్త్రంబులన్నియు దగ్ధమౌటగాంచి ఓర్వలేమిచేత అచటి పండితు లీ దుస్తంత్రమును గావించిరని గ్రహించి "నాకిట్టి యుపకృతి నొనరించినవాడు, నాకుం బోలె సర్వైహిక ఫలంబులకు వెలియయ్యెడు" అని శాపం బొసంగి, అగ్నిలోబడి మరణించెను. ఇదియే నన్నయకు మతి చాంచల్య కారణమని విద్వాంసులు వ్రాసిరి." (క.జీ.పుట57) అథర్వణుడు జైనుడని, హేమచంద్రుని శిష్యుడో, సమకాలీనుడో యగునని క్రీ. శ. 13 వ శతాబ్ది నాటికే వీరశైవ మత ప్రాబల్యమువలన జైనమతము తాళలేకపోయినదని డా. బోల శంకరవ్యాస వ్రాసినారు. అథర్వణుడు జైనమత పరముగా భారతములిఖించి, రాజరాజనరేంద్రునివద్దకు వచ్చి ఆయన ఆస్థానముననున్న నన్నయభట్టుకు జూపగా, వైదిక మతప్రబోధముచేయ సమకట్టిన నన్నయకిది కష్టమై కృత్రిమ మార్గమున నా కృతిని గాల్పించియుండవచ్చును. ఈ విషయమును శ్రీ ప్రసాద భూపాలుడు కూడ ఆంధ్రవిజ్ఞానము 1 వ సం. లో వ్రాసెను. అథర్వణుడు విశ్వబ్రాహ్మణుడని, అథర్వణశాఖ విశ్వబ్రాహ్మణులుగలరని, అథర్వణుడు తన భారతముతో రాజరాజనరేంద్రుని యొద్ద కేగెననియు, నన్నయభట్టు స్వగ్రంథప్రాశస్త్యము చెడునను వెఱపున, నీ అథర్వణు డింటలేనిసమయమున నాతనిగ్రంథమును తగుల బెట్టించెననియు, అట్లు భస్మముకాక మిగిలినది విరాటపర్వము మాత్రమనియు నొక పలుకుగలదని శ్రీ ప్రసాద భూపాలుడు వ్రాసెను. కనుక అథర్వణుడు జైనుడు, విశ్వ

బ్రాహ్మణుడు కావచ్చును. ఈ విధముగా ప్రాచీనకాలములో కుల, మత ద్వేషములవలన అసూయవలన ('Jealousy is a national sin') ఎట్టి సాహిత్యము నశించిపోయినదో గ్రహించవచ్చును. 'సెక్యులారిజమ్' ఆ కాలమున లేదు. కుల మత ద్వేషములు భారతదేశమునకు గొప్పశకంకము. జాతీయభావము లేకుండుట కిదియొక ముఖ్యకారణము. ఒక ఆంగ్లరచయిత వ్రాసినది సత్యముగానున్నది. ('The average Indian I met, was a communalist first and an Indian afterwards') సర్వవిషయజ్ఞానము (Liberal education) వలన, రాజకీయ చైతన్యము వలన, గాంధిమహాత్ముడు మున్నగువారి బోధలవలన, ఈ కుల, మత, జాతిభేదములు క్రమముగా నశించి, మానవతావాదము బయలు దేరుట, భారతీయ సంస్కృతి నభిమానించుట, శుభము. అధర్వణుని 'విరాటోద్యోగ భీష్మపర్వము'లలోని కొన్ని పద్యములు లభ్యమగుచున్నవని శ్రీ వీరేశలింగము వ్రాసెను. మూలగ్రంథమును జూచుభాగ్యము మనకు లేదు.

## రామలింగకవి తెనాల్యగ్రహారమును బొందుట

రామలింగకవి తిట్టుకవి, బూతుకవి, వికటకవి యని ఈయన చాటువులు, కృతులు తెల్పుచున్నవి. ఈయన శ. విజయము అను గ్రంథమును రచించెను; అందలి గద్యము యిట్లున్నది. "ఇది యాది పురాణాది సద్గ్రంథకార కృష్ణరాయ దత్త తెనాల్యగ్రహార తెనాలివంశ పవిత్రాార్యజన స్తోత్ర

మల్లిఖార్జున తనూభవ రామలింగనామధేయ ప్రణీతంబగు శ. విజయంబను మహాప్రబంధంబునందు సర్వంబు నేకాశ్వాసము సంపూర్ణము". దీనినిబట్టి కృష్ణరాయలవలన తెనాల్యగ్రహారమును బడసినవాడు, విశ్వబ్రాహ్మణకవి, తెనాలిరామలింగకవియని చెప్పవచ్చును. రాయలు కొండవీటిని జయించినపుడు, ఆ ప్రాంతములోనే అనగా 'అమరావతి, విజయవాడ, శ్రీకాకుళము' మున్నగుచోట్లఉండి, తిరిగి 'హంపివిజయనగర' మేగినట్లు కాన్పించుచున్నది. ఇది రెండవ దండయాత్రయని, మొదటి దండయాత్రలో ఉదయగిరిలో 18 నెలలుండి జయించెనని హంపికేగెనని విద్వాంసులువ్రాసిరి రామలింగని కీర్తివిని ఆయనపాండిత్యముచే నాకర్షింపబడి, రామలింగని తోడ్కొని, విజయనగర మేగి, తెనాల్యగ్రహారమిచ్చెనాయను సందియము డెందంబున బాధించుచున్నది. రాయలు కొండవీడును క్రీ. శ. 1515-6-23 న జయించెను. అమరావతిలో 1515-7-8 న, 1515-7-25 న శ్రీశైలములోను, తిరుగు ప్రయాణములోనుండి, రాయలు విజయనగరముచేరెను. అట్లు పోవునపుడు రామలింగకవిని వెంటతోడ్కొని పోయెనేమో తెలియకున్నది. మూడవసారి తిరిగివచ్చి రాయలు క్రీ. శ. 1516-2-7 న కొండపల్లిని జయించెను. క్రీ. శ. 1516-3-30 న రాయలు 'సింహాచలము' లో నుండి తరువాత 'కటకము' వరకుపోయి (1517-2-11) దానిని జయించి, క్రీ. శ. 1520 మేనెల 19 వ తేదీన రాయచూరుకోటను ముట్టడించి జయించెను. క్రీ. శ. 1525వ సంవత్సర ప్రాంతము వరకు అనగా కుమారుని మరణకాలము వరకు (శ్రీ ఆరుద్ర

ప్రకారము) నిరంతర సాహిత్యగోష్ఠిలో గాలక్షేపము చేసెను. క్రీ. శ. 1515-'17 మధ్యకాలములో రామలింగనికి తెనాలగ్ర గ్రహారము లభించియుండెనేమో! ఈ సమయమునుండి 'రామ లింగకవి' అష్టదిగ్గజములలో నొకడై భువనవిజయ సభా రత్నమై సప్తవర్షముల కాలము ప్రకాశించియుండవచ్చును.

తెనాలిశాసనములోని 'గార్లపాటి పురవాసి రామపండి తుని సూనుడు 'రామలింగమని', ఈయన కొండవీటినుండి రాయుల ఆస్థానమునకేగెనని, అచట వైష్ణవము స్వీకరించి 'రామకృష్ణుడాయె'నని, పండితులు నిరాధారములగు వ్రాతలు వ్రాసిరి. బలమైనప్రమాణము లేనపుడిట్టి వ్రాతలు వ్రాయుట పొరపాటు. మహోన్నత వైభవముతోనున్న 'హంపివిజయ నగరమును' రామకృష్ణకవి కంటితోనైన జూచియుండలేదు. తాను రాయుల ఆస్థానకవినని ఎచటను చెప్పలేదు. పాండురంగ మాహాత్మ్య గద్యలో 'సరసకవితాసనాథ రామకృష్ణకవినాథ' యని యున్నది; కాని ఈయన ఇంటిపేరు 'తెనాలి' యని ఎచటను లేదు. ఈ కృతిలో 'తెనాల్యగ్రహార నిర్ణేత' యను వచనముగలదు. ఇది ఇంటిపేరుకు దోడ్పడదు. "ఆశ్వాసాంత గద్యభాగమునుబట్టి ఈప్రబంధమును తెనాలి రామకృష్ణకవి రచియించెనని స్పష్టపడుచున్నది," అని శ్రీ బులుసు వేంకట రమణయ్యగారు 'పాండురంగ మాహాత్మ్య గ్రంథపరిచయ ము'లో వ్రాసినారు. అనేకు లిట్లనేవ్రాసినారు. తెనాల్యగ్ర హార మెవరికిచ్చిరను విషయము సరిగా తేలలేదు. అసలు తెనాలి అగ్రహారమేకాదు, దీనికి పాతతెనాలి అని పేరున్నది అనికొందరు తెనాలిపండితులు నాతో వాదించిరి. 'కొండవీటి

దండకవిలె'లో నిట్లున్నదని శ్రీ గురుజాడ శ్రీరామమూర్తి వ్రాసిరి. (క. జీ. 497) "రాయలవారు భూసురులకు ననేక గ్రామములను అగ్రహారములుగా నిచ్చినదేగాక, మున్నంగికి కొల్లిపరగ్రామమునకు మాచెర్ల వారు మహంకాళివార్లను, మున్నంగికి కేతనభొట్లవారిని, ఈవనికి నగరంవారిని, అతుమూరికి శిష్టావారిని, తెనాలికి పిల్లలమర్రి వారిని, సుద్దపల్లికి దంటువారిని, పడమటి జొన్నలగడ్డకును 'పోతవరముకును' పానలవారిని, యజమాన పెత్తనదార్లనుగా నేర్పరచెను. సీమలుయావత్తు కర్ణాటకముక్రింద చేరినవెనుక పూర్వమందు రెడ్లవలన యియ్యబడిన యగ్రహారములన్నియు నడువవేమో అను భీతిచే అగ్రహారికులందఱు కృష్ణునివద్దకే తెంచి, ఆయనను మిక్కిలికొనియాడి, తమ మనోభావముల నెఱింగించగా నేయగ్రహారపు యజమానత్వము, ఆ యగ్రహారీకులకే స్థిరపఱచబడెను. అందుమీాద రాయదత్త యజమానపెత్తనమని వ్యవహారము జరిగెను." (క. జీ. పుట 498) కనుక దీనినిబట్టి, తెనాల్యగ్రహారమునకు పిల్లలమర్రివారిని యజమాన పెత్తనదార్లగా నేర్పరచిరని తెలియుచున్నది. కనుక రాయదత్త యజమాన పెత్తనము, తెనాలిలో పిల్లలమర్రి వారిదికావచ్చును. శ. విజయమునుబట్టి విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగన్నకు, 'కృష్ణరాయదత్త తెనాల్యగ్రహార' మను వచనమునుబట్టి తెనాలి అగ్రహార మివ్వబడినట్లు తేలుచున్నది. ఇక 'పాండురంగమాహాత్మ్యము' లోని 'శ్రీతెనాల్యగ్రహార నిర్ణేత' అను పద్యచరణమువలన, రామకృష్ణకవినాధునికి అగ్రహార మివ్వడమో, యజమాన పెత్తన

మివ్వడమో జరిగినట్లు తెలియుచున్నది. 'నిర్ణేత' అనగా అర్థ మేమి?- కవితరంగిణిలో శ్రీ శేషయ్యగారు 'నిర్ణేతశబ్దమునకు నిర్ణయించువాడు, కలిగించువాడు లేక అధ్యక్షుడు' అను నర్థములున్నవి, అనివ్రాసిరి. "వీనినిబట్టి ఈ యగ్రహారమునం దీతనికి స్వామ్యము లేదనియు, నగ్రహారము జేయించిన వాడో లేక నగ్రహారీకుల కధ్యక్షుడో యై యుండుననియు దోచుచున్నది. ఈ యగ్రహార స్వామ్యమెవరిదో పరిశోధింప వలసియున్నది."(ఆ.క.త. 8సం.-పుట 31-32) అనిశ్రీ శేషయ్య వ్రాసిరి. తెనాలిరామకృష్ణకవిఆంధ్ర దేశములోని 'తెనాలి'యను నగ్రహారమునేర్పర్చినవాడని శ్రీగురుజాడ శ్రీరామమూర్తి 'కవి జీవితముల'లో వ్రాసిరి (పుట 195)క్రీ శ. 14వ శతాబ్దములోని వాడగు పిల్లలమఱ్ఱి పినవీరభద్రయ్య తెనాలిఅగ్రహారప్రశంస చేసియుండలేదు. ఆ కాలమున పిల్లలమఱ్ఱివారికి తెనాలి అగ్ర హార మిచ్చియున్నచో, దీనిని కవి పేర్కొనియుండెడివాడే. కనుక ఈయనతర్వాతనే తెనాల్యగ్రహారమును ఒసంగియుండ వచ్చునని తోచుచున్నది. ఎవరికి, ఎపుడు, ఎవరిచ్చిరి?అనునది ఆలోచించవలసియున్నది. విష్ణుభొట్ల సూర్యనారాయణగారి వ్రాతప్రకారము రామకృష్ణకవినాథుడు తెనాల్యగ్రహారము పొందెనని తెలియుచున్నది. ఎవరివలనఅనునది సరిగా తేలలేదు విరూరివేదాద్రికి తెనాలితోగల సంబంధము సరిగా బోధపడ లేదు. తెనాలిశాసనములోని రామపండితుడే తెనాలి రామ లింగకవియని, ఈతడే రామకృష్ణుడనియు పిలువబడుచుండెడి వాడని, జన్మస్థలము లక్కరాజు గార్లపాడని, ఈతనికి తెనాలి గ్రామము అగ్రహారముగ నివ్వబడెనని, రామలింగకవి

సూచించి యుండెనని, పైచరిత్రకారుడు వ్రాసిరి. ఈ వ్రాతనే నమ్మి, మేము ప్రమాణముగా గైకొని, వేదాద్రిమంత్రిసింహాము వలన అగ్రహార మివ్వబడెనేమోనని తలంచితిమి నిర్ణేత అర్థమును పండితులు సరిగా వ్రాయుకపోవటమే దీనికి కారణము.

## తెనాలి రామలింగని జననకాలము

క్రీ. శ. 1822 వ సంవత్సరమున ఏలూరు వాసి 'సర్వేయరు జనరల్ కలనల్ కాలిన్ మెకంజీకి' సహాయభూతుడై పనిచేసిన చరిత్రకారుడు 'కావలి వేంకట బొఱ్ఱయ్య' కు సోదరుడైన 'కావలి రామస్వామి' ఆంగ్లభాషలో 'దక్షిణ హిందూస్థానకవుల చరిత్రను' వ్రాసి ముద్రింపించి, (History of Deccan Poets) 'లార్డుకారన్ వాలీస్' అను 'గవర్నరు జనరల్'కు అంకితమొసంగెనని తెలియుచున్నది. ఇది కలకత్తా చెన్నపట్టణములలో ముద్రితమైనదని, దీనిలో నిట్లున్నదని పరిశోధకులు వ్రాసిరి. "రామలింగము క్రీ. శ. 1462 వ సంవత్సరమున జననమొందెననియు, పైకాలమును సూచించెడి ఈతని జన్మపత్రికవలననితడు మంచి లగ్నమునందు బుట్టినట్లుగానవచ్చుచున్నదనియు, నరువది సంవత్సరముల క్రిందట తన 'దక్షిణహిందూస్థానకవి చరిత్రము' నందు 'కావలి వేంకట రామస్వామిగారు' వ్రాసియున్నారు. (ఆ. క. చ. II–పుట 287) ఈ జననపత్రికలోని కాలము సరియైనచో, నీయన రాయల ఆస్థానమునకు క్రీ శ. 1518 నాటికి జేరియుండవలెనని, అప్పటి కీయన వయసు 56 ఏండ్లు ఉండవచ్చునని చెప్ప

వచ్చును. ఈ జాతకచక్రము నాకు లభ్యము కాలేదు. "ఈ జన్మపత్రిక విశ్వాసార్హమైనది గాదు,' అని శ్రీ కందుకూరి వీరేశలింగము వ్రాసెను. (ఆ.క.చ. II -పుట 265) రామకృష్ణకవి క్రీ. శ. 1560 ప్రాంతమున నుండెనని, ఆయన అభిప్రాయమగుటచేత, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగమును గూర్చి ఆయనకు తెలియకుండుటచేత, అట్లు వ్రాసియుండవచ్చును. ఈ జననకాలము సరియైనదని ఇది విశ్వబ్రాహ్మణుడగు 'రామలింగని' జననకాలమని నేను తలంచుచున్నాను.

## తెనాలి రామలింగని కృతులు-చాటువులు

'రామలింగము'అనేక కృతులను రచించినట్లు తెలియుచున్నది. ఈ కవి 'నిరోష్ఠ్యరామాయణమును' రచించెనను వార్తగలదు; కాని అది లేనందున నిజముకాదు. (ఆ. క. చరిత్ర II -పుట287) ఈయన 'ఆదిపురాణము, పాండురంగవిజయము, శ.విజయము, వీరజనమనోరంజనము'అనుకృతుల రచించినట్లు శ.విజయములోని ఈక్రిందిపద్యము తెల్పుచున్నది.

గీ. పాండురంగవిజయంబుఁ బలికి వీర
జనమనోరంజనము జేసి జగతి కాది
కారణంబైన వేలోక కథ రచించి
శ.విజయంబుఁ జెప్పితి సత్యమనుచు. (శ.వి. 127 ప)

గీ. రామలింగనుకవి రాయడిట్టుల వల్కెఁ
గాన దప్ప వశమె కలియుగమున. (128 ప.)

లింగపురాణమును గూడ ఈయన తెలిగించెనని, ఆ గ్రంథ మింతవరకు లభ్యముకాలేదని శ్రీ వీరేశలింగము వ్రాసిరి. పాండురంగమాహాత్మ్యమునకు క్రీ.శ. 1913లో "శ్రీతెన్నరము శ్రీరంగాచార్యులు' లఘుటీక వ్రాయుచు దీనిని 'పాండురంగ విజయమనియుం జెప్పుదురు' అని, తెనాలి రామకృష్ణకవి నాథునిచే రచింపబడినదని వ్రాసినారు. "పాండురంగ విజయము" అను వేఱొకగ్రంథము నీ కవి రచించినట్లు ప్రతీతి. అది పాండురంగ మాహాత్మ్యమై యుండునేమో!'' యని శ్రీ బులుసు వేంకటరమణయ్య వ్రాసిరి. ముద్రించబడిన శ. విజయమును పండితులుచూచికూడ, ఈవిధముగా వ్రాయుట సరికాదు. శ్రీ గురుజాడ శ్రీరామమూర్తిగారిట్లు వ్రాసిరి."అంతకు విశేషమగు వృత్తాంతము లేమైనను పాండురంగ విజయమను గ్రంథములోనుండవచ్చును. కాని యాగ్రంథమాయూలాగ్ర ముగ బ్రస్తుతము దొరకుటలేదు. నామిత్రులుకొందఱాగ్రంథములోని కొన్ని యాశ్వాసములుచూచినట్లే చెప్పియున్నారు. కాని వారికే యది రామకృష్ణ కవిత్వమని చెప్పదగినట్లుగా గనుపించలేదని చెప్పియున్నారు. రామకృష్ణునిచే రచింపబడిన గ్రంథము పాండురంగ మాహాత్మ్యమేగాని 'విజయము'గాదని సంప్రదాయజ్ఞులైన పురాతన పండితుల యభిప్రాయము." (క. జీ. 193-194 పుటలు) ఈ వ్రాతలనుబట్టి 'పాండురంగ విజయము' రామకృష్ణకవి కృతముకాదని తెల్లమగుచున్నది. అట్లయినచో 'బూతుకవి' రామలింగకవి కృతము అనుటకేమి అభ్యంతర ముండదుకదా! ఇంకను శ్రీరామమూర్తిగారిట్లు వ్రాసిరి. "కావున విజయమను గ్రంథమును మాహాత్మ్య

గ్రంథమువలెనే ప్రామాణిక గ్రంథమనికాని; మాహాత్మ్య గ్రంథకర్తయగు రామకృష్ణకవి విరచితమని కాని యంగీకరింపజాలము." (క. జీ. 194 పుట) అప్పకవి 'పాండురంగ మాహాత్మ్యము'లోని పద్యముల నుదాహరించెను. కాని పాండురంగ విజయములోని పద్యముల నుదాహరించ లేదు; కనుక ఇది ప్రామాణిక గ్రంథముకాదని కవిజీవితకర్త అభిప్రాయము. చాగంటి శేషయ్యగారు అనేకచోట్ల పాండురంగ మాహాత్మ్య మనుటకు బదులు, పాండురంగ విజయమనియే వ్రాసిరి. (ఆ. క. త. 8 సం.) 'కొండవీటి దండకవిలె'లో గూడ పాండురంగ విజయము' (పాండురంగమాహాత్మ్యము) అని కలదని 'కవిజీవితకర్త'వ్రాసెను. (పుట 477) 'పాండురంగ మాహాత్మ్యమునకే 'పాండురంగ విజయము' అను పేరు గలదని శ్రీ గురుజాడ శ్రీరామమూర్తి మున్నగువారు తమ అభిప్రాయమును వెలిబుచ్చిరి. కొందరీ రెండు గ్రంథములు వేరువేరని చెప్పుచుందురు. కాని, ముందుగా 'పాండురంగ విజయము'వ్రాసి తిరిగి పాండురంగమాహాత్మ్యమును వ్రాయవలసిన అవసరము కవికిలేదని, విజయములోని పద్యములు దొరకుటలేదని శ్రీ వీరేశలింగము వ్రాసెను. బూతుకవి, హాస్యకళానిధియగు ఒక విశ్వబ్రాహ్మణకవి వేరుగా గలడని ఈయన ఊహించలేదు. ఇంతటి భక్తుడగు 'రామకృష్ణకవి' యిట్టి తుచ్ఛకార్యములకు లొంగునాయని ఈయన ప్రశ్నించెను. శ. విజయమునుగూర్చి వ్రాయుచు, నిది పనికిమాలిన బూతుపుస్తకమని పేర్కొనెను. ఈ గ్రంథములోని రెండు చరణముల నిట్లుదాహరించెను.

"శ. విజయంబు చెప్పెద చిత్తగింపు
మేకదంతుడు నీ కిచ్చు నింతబొచ్చు."

శ్రీ వీరేశలింగకవి కీ చరణ మెందులభించెనో! యతికూడ సరిలేదు. ముద్రిత శ. విజయములో నిట్లున్నది.

"చెప్పెదను శ. విజయమ్ము చిత్తగింపు
డేకదంతుడు మీకిచ్చు నింతబొచ్చు."

శ్రీ గురుజాడ శ్రీరామమూర్తి (క. జీ. 475-477) పాండురంగవిజయనిర్మాణకుడగు 'తెనాలిరామకృష్ణకవి' అనిఒకచోట, తెనాలి కాపురస్థుడగు తెనాలిరామలింగము, పాండురంగవిజయము (పాండురంగమాహాత్మ్యము) కర్తయని ఒకచోట వ్రాసెను. ఇట్లు అనేక మంది పండితులు, పొరపాట్లకులోనైరి. శ. విజయకర్తృత్వమువిషయమై శ్రీ వీరేశలింగకవియిట్లువ్రాసెను. "శ.విజయ కృతికర్తృత్వము రామకృష్ణుని కారోపించిరి కాని యందొక పద్యమునైనను జదివిన వారికి నాపాడుపుస్తకము 'రామకృష్ణకవి' విరచితము కాదని తోపకమానదు" (ఆ. క. చరిత్ర ద్వి.భా 297వ పుట) అట్లయినచో నీ పాడు పుస్తకము కర్త విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగ కవియే యని, ఆయనయే రాయల ఆస్థానకవి యని సిద్ధాంతము చేయవచ్చును కదా! దీని కెవరు ఆక్షేపించరుకదా! ఈ పాడుపుస్తకము కర్తయే రాయుల ఆస్థానకవి. ఆస్థానకవి పదవిపోకుండ, పాడుపుస్తకము కర్తృత్వములేకుండ, మనపండితులు రాయల ఆస్థానకవి పదవిని, రామకృష్ణుని కంటగట్టిరి. ఇంతకంటె పొరపాటు వేరుండదు. తెనాలి రామలింగయ్య

రచించిన 'కందర్పకేతువిలాసము'లోనిపద్యములునాలుగున్ను, ఆయన రచించిన 'హరిలీలావిలాసము' లోని పద్యములు 21 యున్ను 'పెదపాటి జగన్నాథకవి' రచించిన 'ప్రబంధ రత్నావళి'లో నున్నవి. ఈ రెండు గ్రంథములు తాను రచించి నట్లు విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగకవి చెప్పి యుండలేదు; రామకృష్ణకవినాథుడు తెల్పియుండలేదు;'ఉద్భటారాధ్యచరిత్రకర్త రామలింగకవియింటి పేరునుతర్వాతకవులు 'తెనాలి' యని పేర్కొనిరి. పైరెండు గ్రంథములకు అవతారికలు, గద్యలు లేనందున ఎవరి రచితములో సరిగా నిర్ధారణ చేయువీలు లేకున్నది. శ. విజయ రచనానంతరము, విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగడు రచించెనేమో తెలియదు.విజయనగరముచేరినతర్వాతరామకృష్ణకవినాథుడు 'కందర్పకేతువిలాసము' రచించెనని, రామలింగము వైష్ణవ మతము పుచ్చుకొనెనని, భట్టరుచిక్కాచార్యుల శిష్యుడై నాడని, అపుడు 'హరిలీలావిలాసము' వ్రాసెనని శ్రీ ఆరుద్ర వ్రాసినారు. కాని ప్రమాణములుచూపించలేదు. శ.విజయము అట్టమీద 'తెనాలి రామకృష్ణ' విరచితము' అని ఉన్నది. ఈ 'ఏకాశ్వాస ప్రబంధమునకు' భూమికవ్రాసినవారి పేరు లేదు. ఈ గ్రంథమును రచించినది తెనాలి రామకృష్ణుడేయని భూమికలో వ్రాసిరి. ఏ భూసురుడు ఈ గ్రంథమును వ్రాయ డనియే నానమ్మిక. కాని భూమికలోనిట్లున్నది."కావ్యరచనా వ్యాజంబున, భూసురుల కంతటి యప్రతిష్ఠం దెచ్చినవాడు బ్రాహ్మణేతరుడేమోననిసహృదయులుశంకింతురేమో;కూడదు. తనజాతిని దూయబట్టుకొనుచునైన ప్రతిష్ఠ నిలుపుకొనగలిగిన

సామర్థ్యము, ఔదార్య మగ్రవర్ణుడగు భూసురునికే గలదు. తక్కువవారలవలె నాత డన్యుల దెగడెడి న్యూనతకు బాల్పడడు." ఈ బూతుగ్రంథకర్త, భక్తుడగు రామకృష్ణుడు కాడని నా యభిప్రాయము. ఛాందసులు సందియం పడక మానరని, కొంటెకోణంగియగు తెనాలి రామకృష్ణుడే దీని కర్తయని భూమికలో గలదు. ఛాందసులెవరో ఈయన చెప్ప లేదు. బ్రహ్మచర్యము, యోగము, ఓజశ్శక్తి, ధారణాశక్తి గలిగినట్టి ప్రాచీనఋషులచే గూర్చబడిన వేదముల నిట్లు ఈకవి విమర్శించెను.

42. గీ॥ అపరకర్మంబులను జేయునట్టి వేద
మేల చదివెదు; ఛీ! నాకు చాల కష్ట
మట్టి వేదము విందువహో యిదేమొ
కాంచఁగూడదె మఱికొన్ని గ్రంథములను.

43. గీ॥ ఒడుగు చేయింతువో చిన్నబుడుతవాని
కహహా! పెండిలి చేయింప నరుగువాడ
వా! వచింపుము యేటికీ పాడువేద
మెవరు బోధించిరయ్య నీకిది వృథాగ.

45. గీ॥ పాడువేదమెవరు మెత్తురు? దాని
యందేమి ఘనత ?

50. గీ॥ మొప్పినెత్తించు తుదకు సంతుష్టి ద్రుంచి
సొగసు చెడగొట్టు రసికతఁ దగులబెట్టు.
ముదిమి గనుపించు రోతను ముట్టడించు
వెఱ్ఱి వెంకన్నలకు దప్ప వేదమేల ?

ఇత్యాది పద్యములు గలట్టి,తారాశశాంకవిజయమువలెపచ్చి శృంగారరసముగల ఈ కావ్యమును, పరమభక్తాగ్రేసరుడగు రామకృష్ణకవి రచించియుండడు, కొంటెకోణంగి, బూతుకవి యని పేర్గాంచిన 'తెనాలి రామలింగడు' విశ్వబ్రాహ్మణుడు, రాయల ఆస్థానకవి, ఈ కృతికర్తయగుట నిశ్చయమని నా యభిప్రాయము.

గ్రంథరచనా సందర్భము – భూమికారచయిత కావ్య రచనాసందర్భమును వ్రాసెను. నెల్లూరిమండలమున 'బైసీని ఎల్లి' అను మాలసాని కొక సంకల్పము గల్గెనట. 'సప్త సంతానములలో ప్రశస్తిగాంచి, ఖిలము గాకుండునదికృతికాన, తన పేరనొక కృతి రచింపుమని ఆమె రాయల ఆస్థానము లోని కవులచెంత కేగెనట! తన పేరనొక కృతి రచింపుమని కోరగా, పెద్దన తిరస్కరించెనట. అంతట రామకృష్ణుడు శ. విజయంబును రచించి యివ్వగా, ఆమె అమందానందకందళిత హృదయారవిందురాలై, ఉప్పొంగి మిగత కవులకు జూపెనట. వారు కడుపుబ్బనవ్వి యిట్లనిరట "రామకృష్ణుడు నీకు దగిన శాస్తియొనరించి తగినటుల బుద్ధిచెప్పినాడు. వెఱ్ఱిదానా! ఇంక నీనామము, కావ్యము దుర్యశముతోబాటు కలకాలము తెలుగునాటను నిల్వగలదులే!" అని పరిహసింప, ఆమెతిరిగి రామకృష్ణుని దగ్గరకువచ్చి "నమ్మి వచ్చినందులకు నాబ్రతు కిటులనా అడిసేయనగునా?" యనెనట.వికటకవి,చిఱునగవుతో నాసానిని సమాశ్వాసించి, "యసూయాపరుల వాక్యంబుల నీవు లెక్కగొనరాదు. తమశా గౌరవము దక్కినది కాదు గదాయన్న, యుత్కోశముతో నావంచకు లిటుల నిన్ను

గలవర పరచినారు. మంచిది; దానికై దగిన ప్రతిక్రియ నొనరించెదను. ఇకమీద నెవడేని యేమైన కాని మాట లాడునో, చదివి యభినందించునో మాతువుకాని, యని యిట్లు చెప్పెనట.

క౦। ఒప్పుగ బైసీనెల్లికి
కప్పురగంధికిని నిత్యకల్యాణికి నే
జెప్పిన కవితము నిప్పుడు
దప్పన్నను దాని...కొడుకే."

(రెండుబూతుపదములు వదలినాను) రామకృష్ణుడను చోట రామలింగమని చదువుటసరియైనది. ఏలనన శ.విజయములో 128వ పద్యములో రామలింగసుకవియని, గద్యలో 'తెనాలి వంశపవిత్ర, రామలింగనామధేయ' యని ఉండుటయే దీనికి కారణము. రామలింగని 'పాండురంగవిజయము'లోని పద్యముల గొన్ని, చాటుపద్యముల, దశావతార పద్యముల గొన్ని, కవిజీవిత కర్త వ్రాసినాడు. ఈ క్రిందివి పాండురంగవిజయము లోనివట (పుట 239)

సీ। ద్విరదంబు నడతోడ సరిరాక ముఖభంగ
దశనొంది నవ్వుతోఁ దనరఁ జూచె
గగనంబు నడుముతోఁ బగఁజెంది మధ్యమాం
తము నొంది వేణితో సమతఁబూనె
సారసం బంఘ్రితో సరిరాక సావర్ణ్య
గతి మాని మోవితోఁ గదియఁజూచెఁ

గనకారికటితోఁడనెనమానినారి వే
మనుఁబూని మేనితో సరిగఁజూచెఁ

గీ॥ దిరిగి సతి కంఠ కుచ బాహు సరసనాసి
కలకు భయమంది మొఱ వెట్టిగతులు మాని
యొరగి ధరఁ గూలవత్తులై యొకట రెంట
మూఁట నాల్గింటితో సరి మొనయవయ్యె.

చ॥ సతికుచ వాక్సమత్వమరిజాత సుధల్గొనఁబూని వాదులై
హతులయి వారిజాత వసుధాకృతులూని యుదృజ్జితంబని
ర్జిత రుచిగాంచియుందు దినరిత్వముఁజెందిన చంద్రసేవధి
స్థితిని ముఖాంగముల్గెలిచె సీతగ దిన్నిటనొంటి నోడినన్.

చాటువులు - కొన్ని కల్పిత చాటు పద్యములుకూడ ప్రచారములో నున్నవి. ముద్రణా యంత్రములు రాకపూర్వము పండితులు అనేక చాటువులనన్ని రామకృష్ణున కంటగట్టిరి. రామలింగకవియే రామకృష్ణుడని ధ్రువపరచుటకు కొందరు కవులు కొన్ని చాటువులను రచించిరి. పండితు లుదాహరించిన చాటు పద్యమిది. ఈ పద్యములో గమనించదగిన మఱియొక విశేషము గలదు – 'నేను రామకృష్ణ కవిని, పాండురంగ విజయమును జెప్పినది నేనే' యని ఈ చాటువులో నుండుట చూడగా, విశ్వబ్రాహ్మణుడగు రామలింగని పాండురంగ విజయ కర్తృత్వము రామకృష్ణుని కాపాదించుట జరిగినది. 'పాండురంగ విజయము' పుట్టుట వాళక్కి యని రామలింగము చారిత్రములో నిదివరకే నేను చెప్పియుంటిని." అని కవి జీవితకర్త వ్రాసినారు. (పుట 577) విశ్వబ్రాహ్మణు

డగు రామలింగకవి ఒకడున్నాడనియే ఈయనకు దెలియదు.
ఉభయులు ఒకరే అనుటకు ఈ చాటువును గల్పించియుండుట
నిశ్చయము. రామలింగని గూర్చిన అనేక చాటువులు, కథలు
విదేశములలో గూడ వ్యాప్తిచెందినవని కొందరు చెప్పిరి.

చాటువు

సీ॥ ప్రౌఢదీర్ఘ సమాసపదములుగూర్చి (శ్రీ)
నాథుండు కూలార్చె నైషధంబు
దానితల్లిగ నల్లసానిపెద్దన తెల్పె
మదిదుడిదప్పి యా ముక్తమాల్య
దూహించి తెలియరాకుండ సూరపరాజు
భ్రమఁగళా పూర్ణోదయము రచించె
నతిశ్లేషశబ్ద వాగాడంబరం బొప్పఁ
బసఘటించెను మూర్తి వసుచరిత్ర

నిట్టికవులకు నేను వాకట్టుకొరకు
చెప్పినాడ మదీయ వైచిత్రి మెరయ
బాండురంగ విజయమును బటిమతనర
విష్ణువర్ధిష్ణుడను రామకృష్ణకవిని.

వసుచరిత్ర రచనానంతరము (క్రీ. శ. 1572) పాండురంగవి
జయమును 'రామలింగకవి' రచించెననుట పొరపాటు. రామ
కృష్ణకవి పాండురంగమాహాత్మ్యమును రచించెను. దీనిని తెలి
యనివాడు, ఇద్దరు నొకరేయని భ్రమపడిన ఒకకవి, ఈ
చాటువు నల్లియుండుట సత్యము. ముక్కుతిమ్మనచేత రామ

కృష్ణుడు తన్నులు తినెనని, దానికి భట్టుమూర్తి ఆక్షేపించెనని చెప్పుచాటువుకూడ కల్పితమే.

ఉ॥ ఆరవివీరభద్ర చరణాహతి డుల్లిన బోసినోటికిన్
నేరఁడు రామకృష్ణకవి నేరిచెబో మన ముక్కుతిమ్మన
క్రూర పదాహతిన్ దెగిన కొక్కిరిపంటికి దుప్పికొమ్ము ప
ల్గారచియించెనౌర ! రవిగాననిచోఁ గవిగాంచునేకదా!

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి ఆంధ్రదేశమంత సంచరించి అనేక చాటువులను సంపాదించి, చాటుపద్య మణిమంజరిని రెండు భాగములుగాజేసి ప్రకటించిరి. అందలి కొన్ని చాటువులు, రామలింగని విట్లున్నవి.

కం॥ ఒడ్డారపు నా కొడుకులు
దొడ్డ దొరల్ కవులకీయ దొరకొనుచోఁ దా
ముడ్డాలె వచ్చుచుందురు
ముడ్డా చూచెదవు భట్టు మూర్తనగారూ!

అళియ రామరాయలుకు 'వాయురోగము రాగా, అంతఃపుర స్త్రీలతో నిట్లు చెప్పెనట.

కం॥ ఓయమ్మలార! మందులు
వేయేల మకారకొమ్ము విషకవి గానిన్
వాయొత్తకుండఁ జేసిన
వాయొత్తదు రామరాయ వసుధేశునకున్.

మకార కొమ్ము విషకవి = మూర్తికవి, వాయి = వాయు రోగము.

చ॥ తెలియనివన్ని తప్పులని దిట్టతనాన సభాంతరంబు వం
బలుకఁగ రాకు రోరి పలుమాఱు పిశాచపు బాడెకట్ల! నీ
పలికిన నోట దుమ్ముపడ! భావ్యమెఱుంగవు పెద్దలైనవా
రల నిరసింతురా! ప్రెగడ రాణ్ణరసా! విరసా తుసా భుసా!

అంతటిలో నూరకుండక యిట్లు పల్కెను.

చ॥ ఒకని కవిత్వమం దెనయు నొప్పులు తప్పులు నాకవిత్వమం
దొకనికిఁ దప్పుపట్టు పనియుండదు కాదని తప్పుపట్టినన్
మొకమటు క్రిందుగా దిగిచి ముక్కలుపోవని నుంప
కత్తితో
సికమొదలంటఁ గోతుమటి చెప్పునఁ గొట్టుదు
మోము దన్నుదున్.

ఇవి 'నరసనను' గూర్చి చెప్పినవట. ఇంకొక చమత్కార
పద్యము.'

కం॥ చిన్నన్న ద్విపద కెరగును,
బన్నుగఁ బెద తిరుమలయ్య పదమున కెరగున్
మిన్నంది మెఱయు నరసిం
గన్న కవిత్వంబు పద్య గద్య శ్రేణిన్.

రామలింగని ఒక చాటువులో కృష్ణరాయల అల్లుడు, రామ
రాజుయొక్క సోదరుడగు 'తిరుమలరాయని' వర్ణనకలదు.
కృష్ణరాయలు, రామరాజు, తిరుమలరాయలు సమకాలీనులు.
రామలింగడుకూడ ఆకాలమున నుండెను. రామలింగడు
చెప్పిన పద్యమిది.

క॥ అన్నాతిఁగూడ హరుడగు
నన్నాతిని గూడకున్న నసురగురుండౌ
నన్నా! తిరుమల రాయఁడు
కన్నొక్కటి లేదుగాని కంతుఁడుగాఁడే!

ఇది సత్యమైనచో, రామలింగడు 'తిరుమలరాయుని'కూడ దర్శించియుండెనని చెప్పవచ్చును. కాని తిరుమలరాయుని కన్ను 1565-1-23 న జరిగిన తాళికోటయుద్ధములో బోయెను. అప్పటికి రామలింగడులేడు; కాని రామకృష్ణకవి జీవించి యుండెను. ఈయన కీ సంస్థానములతో పనియే లేదు.

## రామలింగని చరమదశ

విశ్వబ్రాహ్మణుడు, పాండురంగ విజయకర్తయైన తెనాలి రామలింగకవి, తెనాలి, హంపి విజయనగరములలో గాలము గడపి రాయలకుముందే మరణించియుండవచ్చును. ఈయన మృతినొందినపుడు రాయలు కడసారిచూచి, 'అయ్యో! హాస్య కళానిధీ! మమ్ము తుదిసారి మోసంచేసి పోయినావా?" అని చింతాక్రాంతస్వాంతుడాయెనని పండితులు వ్రాసినది సత్యమనియే నేను తలంచుచున్నాను. (త్రిలింగ 12-6-1944 చూ. దేశహిత ప్రదీపిక పుట 53) ప్రఖ్యాత కవులు రామలింగ కవిని అనేకచోట్ల ప్రశంసించిరి. కానివీ రామలింగకవియో తెలియ లేదు.

సాహిత్యము—నల్లూరి నరసింహాకవి నాగ్నజిత్తీపరిణయములో తెనాలి రామలింగమును బేర్కొనెను.

ఉ॥ రంగుగఁ బాండురంగని తెలుంగలరంగ రచించి వేడ్క మీ
అంగ ఫలోత్తులన్ నృపుగరంగ నొనర్చు హొరంగునింగిము
ట్టంగ మెలంగు నేరుపుఁ గడంగి చెలంగునభంగ సద్యశో
లింగుని రామలింగశశలింగ కళానిధినిన్ గణించెదన్.

'సరస్వతి సోమయాజి' రచించిన 'పృథు చరిత్రములో' 'రామ లింగని ప్రశంస గలదు.

కం॥ శృంగార రసాలింగిత
రంగత్కవితా నదీ తరంగము హృదయ
త్వంగ ద్భుజంగ మాంగద
లింగమ్ము తెనాలి రామలింగముఁ దలతున్.

రాజలింగకవి 'కూర్మపురాణము'లో, రంగనాథుని, 'రామ లింగకవి' పేర్లు గలవు.

కూచిమంచి జగ్గనకవి రచించిన 'చంద్రరేఖా విలాపము బూతుగ్రంథమని కవిస్తుతిలో 'రామలింగని' పేరు గలదని సాధు కవులను విడిచి తిట్టుకవులనే పేర్కొనెనని శ్రీ వీరేశ లింగము వ్రాసిరి.

కం॥ భీమకవి రామలింగని
శ్రీ మన్మథుడై చెలంగు శ్రీనాథకవిన్
రామకవి ముఖ్యులను బ్రో
ద్దామ గతిన్ జిత్తవీథిఁ దలచి కడంకన్.

పై పద్యములన్నిటిని ప్రభాకరశాస్త్రిగారు వ్రాసిరి. కవి చరిత్రాదులందుదాహరింపబడి యున్నవి. అప్రకటీయము వ్రాసిన

'కాకుమాను అప్పకవి,' రామకృష్ణకవి రచించిన పాండురంగ మాహాత్మ్యము'లోని పద్యముల నుదాహరించెను. కాని విశ్వబ్రాహ్మణుడగు రామలింగకవి రచించిన ఏ గ్రంథములో నివి ఉదాహరించలేదు. కారణ మూహింప శక్యముకాదు. ఇంకను 'రామలింగకవి యశస్సు' చాటువులలోఁగూడ వర్ణిం చఁబడి యున్నది, (చూడుడు చా. ప. పుట 142)

ఉ॥ లింగనిషిద్ధుఁగల్వలచెలింగని మేచకకంధరున్ ద్రిశూ
లింగని సంతతాళి లవలింగని కర్దమదూషితన్మృళా
ళింగని కృష్ణచేలుని హలింగని నీలకచన్ విధాతృనా
లింగని రామలింగకవి లింగని కీర్తి హసించుదిక్కులన్.

సోమనాథకవి రచితంబగు 'ప్రాచీన విచిత్రరామాయణము'లో సుకవి స్తుతి యిట్లున్నది.

క॥ దిగ్గజములలోఁ నొకడని
నెగ్గిన భద్రయకు మ్రొక్కి నృపసంస్తుతికిన్
దగ్గని రుద్రుని దలచుచు
నగ్గించెద రామలింగు నలఘుప్రౌఢిన్.

## రామలింగకవి వినోదములు

ఈయన జీవితకాలములో తాతాచార్యులను 'వడగాలు' తెగకు చెందిన వైష్ణవగురువు ననేక విధముల నాక్షేపించినట్లు చాటువులు, కథలు తెల్పుచున్నవి. ఈ 'తాతాచార్యులు' కృష్ణరాయల సమకాలీనుడు; గురువు. ఈయన రాయల అల్లుడగు 'రామరాయుల'కుకూడ గురువు. 'శ్రీనివాసా

చార్యుల పుత్రుడు 'తాతాచార్యులు' అని, గురుశిష్యు లిరు వురు చంద్రగిరిలోవిద్వ ద్గోష్ఠి. జరిపిరని 'ప్రసన్నా మృతము' తెల్పుచున్నదని శ్రీ చిలుకూరి వీరభద్రరావు తాను రచించిన 'అళియ రామరాయలు' అను గ్రంథమున వ్రాసెను. 'రామలింగకవి' గేలిచేసినదీ 'తాతాచార్యులనే' యని ఊహించవచ్చును. క్రీ. శ. 1470 ప్రాంతమున జన్మించి, క్రీ. శ. 1565వ సంవత్సరములో తాళికోట యుద్ధములో 'రామ రాజు' మరణించెను. కృష్ణరాయలు, రామరాజు, తాతా చార్యులు, విశ్వబ్రాహ్మణకవి తెనాలిరామలింగకవి సమ కాలీనులని చెప్పవచ్చును. ఆకాలపు వైష్ణవ గురువులు, ఆచార్యులు 'భట్టరు చిక్కాచార్యులు, కందాళప్ప, తాతా చార్యులు, అనువారి పేర్లు శాసనాదులందు, గ్రంథములం దనేక చోట్ల తగిలినవి. రామరాజు గురువు 'తాతాచార్యులు లేక తాతరాయ' అని తెలియుచున్నది. ఈయన కుమారుడు 'లక్ష్మీకుమార తిరుమల తాతాచార్యులు' క్రీ.శ. 1586–1614 వరకు పాలించిన 'వేంకటాద్రి గురువు'గా గాన్పించు చున్నాడు. 'భట్టర్ ఆపత్సహాయర్' అనువారు 'రాయచూరు యుద్ధము'లో గృష్ణరాయల మెప్పును బొందినట్లు తెలియు చున్నది.

రామానుజీయ వైష్ణవగురువుల జాబితాయిట్లున్నది.

(చూ. ప్రసాదభూపాలుడు - ఆంధ్రవిజ్ఞానము పుట.1353)

తిరుమల తాతాచార్య వంశము

|

నృసింహాచార్యులు (మూలపురుషుడు - ఏటూరుపురవాసి)

(విరూపాక్షరాయలగురువు, క్రీ. శ, 1465-1478)

|

తాతాచార్యులు

|

శ్రీశైలపూర్ణులు

|

శ్రీనివాసాచార్యులు

|

తాతాచార్యులు

|

వేంకటాచార్యులు

|

సుదర్శనాచార్యులు (సుందరాచార్యులు)

|

శ్రీనివాసాచార్యులు (ఈయన నంద్యాల కృష్ణంరాజుగారి గురువు)

|

తాతాచార్యులు (కృష్ణరాయల గురువు)

|

లక్ష్మీకుమార తాతాచార్యులు (చిదంబరం అప్పయ్య దీక్షితుల సమకాలీనులు)

|

ఆయనకు 'వేంకటాచార్యులు' సంతతిగా చెప్పబడినది.

కనుక శ్రీనివాసాచార్యుల తరువాత వాడగు, రాయలగురువు 'తాతాచార్యులతోనే రామలింగనికి వాదనలు జరిగినట్లు తేలుచున్నది. కనుక వీరు ముగ్గురు సమకాలీనులు. 'పాండు రంగ మాహాత్మ్యకర్త' రామకృష్ణకవి నాథుడు, అప్పయ్య దీక్షితులవారితోను తిరుమల తాతాచార్యులతోను సమ కాలికుడని, చంద్రగిరి రాజగు వేంకటపతి రాయల ప్రభుత్వ కాలములో నుండెననుటకు కొన్ని నిదర్శనములు కనబడు చున్నవని, వేంకటపతిరాయల రాజ్యకాలము క్రీ. శ. 1585–1614 అని శ్రీ వీరేశలింగముగారు వ్రాసిన వ్రాతలు సరియైనవని నేను తలంచుచున్నాను; కాని ఏ తాతాచార్యులో ఈయన వ్రాయులేదు; 80 పుస్తకములువ్రాసిన అప్పయ్యదీక్షి తులు 'వేంకటపతిరాయల' కాలముననుండెనని, తాతా చార్యులనోడించి రాజసన్మానముపొందెనని పై చరిత్రకారుడు వ్రాసెను. అప్పయ్యదీక్షితులు ఓడించినది 'లక్ష్మీకుమార తాతాచార్యులనని' గ్రహించనచ్చును. కనుక వీరి కాలములో నున్న రామకృష్ణకవికి, కృష్ణరాయలగురువగు తాతాచార్యు లతో వాదించిన విశ్వబ్రాహ్మణుడగు రామలింగకవికి ఏ విధమైన సంబంధములేదని నేను తలంచుచున్నాను. రామ కృష్ణకవినాథుని గ్రంథములలో నెచట హాస్యపువాసన లేదని వ్రాయుచుకూడ, హాస్యకవియగు రామలింగడే రామకృష్ణు డని పండితులు వ్రాయుట విచిత్రముగా నున్నది; వీరి నమ్మ కములు శాస్త్రీయ సత్యములు (Scientific truths) కావు; ఈనమ్మకములకు కొలతబద్దలేదు.

కుమ్మరిమొల్ల లేక మల్లి – ఈమె రామాయణము రచించెను. ఈమెను 'రామలింగకవి' గేలిచేసినట్లు, ఆమె యింటిపేరు 'ఆతుకూరు' అగుటంజేసి, దాని నుదాహరించి ఆక్షేపించెనని, చాటువులు, కథలు తెల్పుచున్నవి. పెద్దన, తిమ్మన, ధూర్జటి, భట్టుమూర్తి మున్నగు కవుల నందరిని 'రామలింగన' ఆక్షేపించినట్లు తెలుపు చాటువు లనేకములు గలవు. కాని ఈ చాటువుల ఆధారముననే చరిత్రను రచింప జాలము. వీనినికూడ ఒక సాధనముగా చరిత్రకారులు గైకొని ప్రమాణమైనచో గైకొందురు; లేనిచో వర్జించెదరు

మొల్ల 'నివాసము' నెల్లూరుజిల్లాలోని 'గోపవరము'; పడుగు పాడులోకూడ కొన్నాళ్లుండెను. తండ్రి వీరశైవుడైన కేసవశెట్టి. గోపవరములోని 'శ్రీకంఠ మల్లేశ్వరస్వామి' వరమువలన నీమె కవిత్వము చెప్పుచుండెనని ఈమె వ్రాసి కొనెను. 'విఖ్యాత గోపవరపు శ్రీకంఠ మల్లేశు వరముచేత, నెఱిఁగవిత్వంబుఁ జెప్పగా నేర్చికొంటి'.

మొల్లను 'ప్రతాపరుద్ర చరిత్ర కర్త' ఏకామ్రనాథుడు పేర్కొనెనని, ఆకాలమున 'మల్కిభరాం కొడుకు, ముహమ్మద్ కులీ (1581-1612) గోల్కొండను బాలించుచుండెనని, కనుక క్రీ. శ. 1581 కు పూర్వమే మొల్ల కలదని శ్రీ ఆరుద్ర వ్రాసినది సత్యముగానే కాన్పించినది.

ఈమె ప్రతిదినము శిరస్నానము చేయుచుండెనని, తలవెంట్రుక లారునంతలో నీమె కవిత్వము చెప్పుచుండెనని, అట్లే ఈమె రామాయణమంతయు రచించెనని, ఒక కథ

గలదు. మొల్ల రాయలచేత సన్మానించబడినదని ("Honoured by Krishna Raya',) పండితులు వ్రాసినారు. బహుశ 'విదుషీమణి మోహనాంగి, (రాయలకుమార్తె) చేత ఆహ్వానింపబడి యుండవచ్చును. ఇది సత్యమైనచో, రామలింగకవి, మొల్ల సమకాలీనులని రాయల ఆస్థానమునకు వచ్చినపుడు, రామలింగ మామెను ఏదో వంకతో బరిహసించి యుండవచ్చునని తోచుచున్నది. మొల్లగురువైన 'శ్రీశైల శైవారాధ్యులుకూడ ఆ కాలపు వాడే కావచ్చును. ఆకాలమున 'పండితారాధ్యులు, శైవారాధ్యులు చాలమందికి గురువులుగా నుండిరి. 'శ్రీశైల మల్లికార్జున పండితారాధ్యకుల ప్రదీపిక వీరన పండితారాధ్యుడు,' మున్నగువారి పేర్లు కొన్నిచోట్ల తగిలినవి.

ఇంకను 'రామలింగకవి' అక్బరువద్దనున్న 'వీరబలుని, వలె రాయల ఆస్థానమున అనేక వినోదములు చేసినట్లు కాన్పించుచున్నది. తన కిష్టములేనిరాజుల, మంత్రుల, రాజోద్యోగుల, కవుల, పండితుల ననేకవిధముల గేలిచేసినట్లు ఈయన చాటువులు, కథలుచెప్పుచున్నవి. అందుచేత ఈయన మీద అందరికి ద్వేషభావముండెను. విశ్వబ్రాహ్మణుడగు 'కందుకూరి రుద్రకవి'కూడ క్రీ. శ. 1518 ప్రాంతమున రాయల ఆస్థానమును జేరెనని, 8 ఏండ్లు వుండెనని కొందరు 12 ఏండ్లు వుండెనని కొందరు వ్రాసిరి, కాని ఈకవి గుంటుపల్లి భాస్కరుని కాలపువాడని, క్రీ! శ- 1620 కావచ్చునని శ్రీ వీరేశలింగముగారి అభిప్రాయము. దీనినింకను విచారించవలసి యున్నది.

## III గార్లపాటి రామపండితుడు - ఆయన కుమారులు

క్రీ. శ. 1510 ఫిబ్రవరి నాటికి తెనాలిలో గార్లపాటి పుర రామ పండితుడున్నట్లు శాసన ప్రమాణము లభ్యమగు చున్నది. గార్లపాటివారు కవులు, పండితులు, భక్తిపరులు, ధర్మాత్ములుగాను ప్రసిద్ధికెక్కిరి. మా గ్రామమునకు వాయవ్యమూలలో 'గార్లగుంట' యను చెరువున్నది. ఇది గార్లవారు త్రవ్వించిరట. దీనికి దగ్గరగానే మోతుకూరువద్ద, భత్రాజులుండు పల్లెగలదు. ఈ గార్లగుంటకు, భత్రాజు లుండు పల్లెకు, గార్లపాడుకు, భట్టుపల్లెకు గల సంబంధ మెద్దియో తెలియకున్నది.

'పోశెట్టి లింగనకవి' 'నవచోళ చరిత్రము' అను ద్విపద కావ్యములో 'గార్లపాటి లక్ష్మణకవి' వీరభద్ర చరిత్రమును రచించెనని ఈ క్రింది ద్విపదలో వ్రాసెను.

"వీర భద్రేశ్వరు విజయసాహసము
వీర రసంబున విరచించి తాను
దాతయై కవులకు ధాత్రిలో నుత వి
ధాతయై మఱి నెఱదాతయై మిగుల
బాటల సద్భక్తి పరులు నుతిసేయఁ
బాటి కెక్కిన గార్లపాటి లక్ష్మణుని
వెలయుగా వినుతించి." (పుట 2.)

ఈ లక్ష్మణకవి శిష్యుడే 'లింగనకవి' యని శ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు వ్రాసిరి.

'పోశెట్టివారు' కుమ్మరులు, వీరశైవులు. ఈకవి క్రీ. శ. 15వ శతాబ్ది చివరవాడని శ్రీ శాస్త్రిగారు వ్రాసినది సత్యముగానే కాన్పించుచున్నది. కృతిప్రేరకుడు 'లింగప్పకూడ' కుమ్మరియే నట. కన్నడభాషనుండి ఈ గ్రంథము తెలుగులోనికి మార్చ బడినది. కుమ్మర గుండయ్య, శంకర దాసయ్య, లింగప్ప, లింగనకవి కుంభకారులు, వీరశైవులుగా గాన్పించుచున్నారు. కనుక లింగనకవి గురువైన 'గార్లపాటి లక్షణకవి' కూడ వీరశైవుడని మన మూహింపవచ్చును. ఈయన రచించిన 'వీరభద్ర చరిత్రము'కూడ వీర రసప్రధానముగలదై యుండ వచ్చును; కాని ఆ గ్రంథము మనకు లభ్యముకాకపోవ డము ఆంధ్రుల దురదృష్టము.

"శ్రీ నందినాథుని శ్రీ భృంగినాథు
మానకంజారు కుమ్మరగుండ విభుని
శంకర దాసయ్య శమనారి మగుభు-"

అను ద్విపదలో 'కుమ్మర గుండయ్యతో' నారంభించి, వీర శైవులైన మిగత కుమ్మరుల బేర్కొనెను. ప్రాచీనకాలములో కుంభకారులుకూడ పండితులు, కవులై వర్థిల్లిరి. కుమ్మరి గురునాథుడు, (తిక్కన్న లేఖకుడు) కుమ్మరి మొల్ల, నవచోళ చరిత్రకృతి ప్రేరకుడు 'లింగప్ప' కృతికర్త 'లింగనకవి' మున్నగువారు, ఈ కులమునవిఖ్యాతిగాంచిరి. తెనాలి శాస నము లోని 'గార్లపాటి రామపండితుడు', గార్లపాటి లక్ష్మణ కవి, సోదరులో జ్ఞాతులో తెలియలేదు.

## A. గార్లపాటి రామలింగకవి

జననము—ఈకవి తెనాలిలోని శాసనకర్త 'గార్లపాటి పుర రామపండితుని' కుమారుడని తెలియుచున్నది. బహుశ ఈయన తెనాలిలోనే క్రీ. శ 1500 ప్రాంతమున జన్మించి యుండవచ్చును. అందుచే నీయనను తెనాలికవులు, తెనాలి రామలింగమని పేర్కొనిరి. తెనాలి రామలింగము, తెనాలి రామకృష్ణుడు ఒక్కరేనని శ్రీ వీరేశలింగము, శ్రీ ప్రభాకర శాస్త్రి మున్నగు విద్వాంసులు విశ్వసించిరి. కాని వారు వ్రాసిన కృతులనుబట్టి ఈ విషయము అవుననుటకు, కాదనుటకు వీలులేకున్నది, అని మొదట శ్రీ ప్రభాకరశాస్త్రి వ్రాసిరి.

తలిదండ్రులు, గురువులు—రామలింగకవి మూడాశ్వాసములు గల 'ఉద్భటారాధ్య చరిత్ర' వ్రాసెను. ఇది మొదటి కృతియని తర్వాత పాండురంగ మాహాత్మ్యము, పిమ్మట ఘటికాచల మాహాత్మ్యము రచించెనని శ్రీ ప్రభాకరశాస్త్రి వ్రాసినారు. ఈపద్యముల జూడుడు (ఉ. చరిత్ర)

సీ॥ కౌండిన్యముని రాజమండలేశ్వర వంశ
పాదోధి నవసుధా భానుమూర్తిఁ
బాలగు మేలేశ పదపయోజద్వయీ
ధ్యాన ధారణ సముదాత్త చిత్తు
మానితాయాత యామానామ భావిత
విపుల మహాయజుర్వేద వేది
రామేశ్వరస్వామి రమణీయ కరుణా వి
శేష పోషిత విలసిత సమగ్ర

గీ॥ సహజ సాహిత్య మాధురీ సంయుతాత్మ
లక్కమాంబకు ఘన యశోలక్ష్మి వెలయు
రామ ధీమణికిని బుత్రు రామలింగ
నామ విఖ్యాతుఁ గావ్య నిర్ణయ ధురీణు. 21

ఇంకొకపద్య చరణములో నిట్లున్నది.

"నీ వలఘు వచో విలాస సుగుణాకర రామయలింగ సత్కవీ!

ఈ కృతిలోని గద్య యిట్లున్నది.

"ఇది శ్రీ మదేలేశ్వర గురువరేణ్య చరణారవింద షట్చరణ సకల కళాభరణ రామనార్య సుపుత్ర సుకవి జనమిత్ర కుమార భారతీ బిరుదాభిరామ రామలింగ నామధేయ ప్రణీతంబైన శ్రీ మదుద్భటారాధ్య చరిత్రంబను మహా ప్రబంధంబు, 'ఈ పై వానినిబట్టి రామలింగని వృత్తాంతమిట్లు తెలియుచున్నది. ఈయన కౌండిన్యగోత్రుడు. శుక్ల యజుర్వేది. తండ్రి 'రామధీమణి లేక రామనార్యుడు; తల్లి లక్కమాంబ, పాలగుమి ఏలేశ్వరుడు గురువు. 'కుమార భారతి' యను బిరుదు గలదు. (కుమార భారవియని శ్రీ ప్రభాకర శాస్త్రి ప్రబంధ రత్నావళి పీఠికలో వ్రాసిరి. రామేశ్వరస్వామి (తెనాలి) కరుణాకటాక్ష వీక్షణంబుల నీకవి సాహిత్యవేత్త అయినాడు. రామయ పండితుడు తన కుమారునిపేరు స్వామిపేరున 'రామలింగమని' పెట్టెను. ఈయన శైవుడు పైగ్రంథముకూడ శైవ సంబంధమే. ఈయన మొదట శైవుడని, తర్వాత వైష్ణవుడై 'పాండురంగ మాహాత్మ్యము'

'ఘటికా చలమాహాత్మ్యమును రచించెనని కొందరు పండితుల ఊహ. రామకృష్ణుని కృతులలో నెచట తాను శైవుడనని, ఉద్భటారాధ్య చరిత్ర వ్రాసితినని, తెనాలి వాస్తవ్యుడనని, రాయల ఆస్థాన కవినని, వ్రాసియుండలేదు. ఈ రామలింగమే రామకృష్ణుడని అంగీకరించిన, ఈయన రాయల ఆస్థానకవి యనుటకు ప్రమాణములు లేవు. కొన్ని కథలు, చాటువులుమాత్ర మున్నవి. ఇవి తల తోక లేకుండ ఉన్నవి. ఇంతకు రాయల ఆస్థానములోని విశ్వబ్రాహ్మణకవి, తెనాలి రామలింగని పేరును తుడిచివేసి, రామకృష్ణకవి నాథుని చేర్చుటమే కొందరు పండితుల ప్రధానలక్ష్యము. కృతిపతి వృత్తాంతము-ఉద్భటారాధ్యచరిత్ర క్రీ.శ. 1517-1533 మధ్యకాలములోని రచన యని ఊహించవచ్చును. క్రీ. శ. 1525 నాటిదని శ్రీ ప్రభాకరశాస్త్రి, శ్రీ కుందూరి ఈశ్వర దత్తు యిది క్రీ. శ. 1530 నాటి రచన యనెను. ఏలయనిన రామలింగన ఈ గ్రంథమును 'ఊరదేచమంత్రికి' కృతి యొసంగెను. 'ఊర' యనునది ఒక అగ్రహారముగా గాన్పించి నది. తిమ్మరుసు మేనల్లుడగు నాదెండ్ల గోపమంత్రి క్రీ. శ. 1517 న 'దేచమంత్రి'కి 'ఊర' యను అగ్రహారము నిచ్చి నట్లు కాన్పించుచున్నది. కొండవీటి పురాధ్యక్షుడగు 'నాదెండ్ల గోపమంత్రి' వద్ద దేచమంత్రి కార్యనిర్వాహకోద్యోగి (Executive officer) గా నున్నట్లు ఉద్భటారాధ్య చరిత్ర లోని ఈక్రింది పద్య చరణము తెల్పుచున్నది. "నల గోపన మంత్రి రాజకార్య నిర్వాహకుడూరం దేచ సచివ ప్రవరుండు దలిర్చు నుర్వరన్." దేచమంత్రి తల్లి 'ఈశ్వర ప్రెగడ

మల్లన కూతురు కృష్ణమాంబ' యని శ్రీ ఆరుద్ర వ్రాసిరి.' దేచమంత్రి శైవుడు. ప్రోలనారాధ్యుని వంశీకుడని, చంద్ర శేఖర వాచంయ మునిశిష్యుడని, లొల్ల లక్ష్మీధర పండితుని శిష్యుడని, శ్రీ ప్రభాకరశాస్త్రి వ్రాసిరి. ఈ రామలింగమే రామకృష్ణుడని, ఈయన కృష్ణరాయల సభలో నున్నాడని తేలుచున్నదని శ్రీ ప్రభాకరశాస్త్రి వ్రాసిరి. దీనికి ప్రమాణ ములు లేవు. ఈయనయే రామకృష్ణుడైనచో, తెనాల్యగ్ర హార నిర్ణేతనని ఈయన ఇందులో జెప్పుకొనలేదు ఊరదేచ మంత్రికి కృతియిచ్చిన తర్వాత, కొండవీటి ప్రభువగు గోప మంత్రి ఈయనను 'తెనాల్యగ్రహార నిర్ణేతగా,చేసిరేమో తెలియలేదు. రామలింగకవి పాలగుమ్మి ఏలేశుని శిష్యుడు. ఈయన సోదరుడు 'అన్నయ' సుదక్షిణా పరిణయములో "పాలగుమి భీమగురుని సద్భక్తి గొలుతు" అని వ్రాసినారు. ఏలేశ, భీమేశులు అన్నదమ్ములో, తండ్రికొడుకులో కావచ్చు నని శ్రీ ప్రభాకరశాస్త్రి వ్రాసినారు. కావచ్చును. రామ లింగకవియే రామకృష్ణుడైనచో, ఈయన క్రీ శ. 1500 ప్రాంతమున జన్మించి క్రీ. శ, 1585 ప్రాంతమున మరణించి యుండవచ్చును.

'దేచమంత్రి' 'శివపంచస్తవనికి' వ్యాఖ్య రచించెనని శ్రీ బులుసు వేంకటరమణయ్య వ్రాసిరి. శ్రీ లక్ష్మీరంజనము 'ఆంధ్రుల చరిత్రలో' నిట్లువ్రాసిరి. "ఈ రాయుని ఆస్థానమందు 'లొల్ల లక్ష్మీధర పండితుడను బ్రాహ్మణ విద్వాంసుడు నివ సించెను. ఈతడు మొట్టమొదట కటకపురాధీశులగు గజ

పతుల కడనుండి, ఆపైన విజయనగర రాజ్యమునకు వచ్చి నట్లు తెలియుచున్నది. ఈతడు శివానందలహరి మున్నగు గ్రంథములకు వ్యాఖ్యానమును, 'దైవజ్ఞాన విలాసమను' అపూర్వ గ్రంథమును వ్రాసెను. దైవజ్ఞాన విలాసమొక విజ్ఞాన సర్వస్వమని పండితుల యభిప్రాయము. రామానుజ మతస్థులగు దొడ్డయాచార్య, తాతాచార్య ప్రభృతులును, విజయనగర ప్రభువులచే నాదరింపబడిరి" శివపంచస్తని, శివా నందలహరి ఒకటియేకాబోలు! ఈ లక్ష్మీధరశాస్త్రి కొండ వీటిలోనుండి, క్రీ. శ. 1516, 1517, 1521 సం. లలో మూడు శాసనముల జెక్కించెను. కాజ, కొండవీటి శాసనము లీయనవే. ఈయన తెనాలి తాలూకా, కొల్లూరు వాసియని, సరస్వతీ విలాసకర్తయని పండితులు వ్రాసిరి. దేచమంత్రి, ఈయన గురువు 'లొల్ల లక్ష్మీధరశాస్త్రి', నాదెండ్ల గోపమంత్రి, తిమ్మరుసు, ఉద్భటారాధ్య చరిత్రకర్త 'రామలింగకవి, కృష్ణ రాయలు - వీరెల్లరు సమకాలీనులే. రామలింగకవి కొండ వీటియందే జీవితము గడపినట్లున్నది. కాని హంపి విజయ నగరమేగి రాయల ఆస్థానకవియైనట్లు కాన్పించదు. 'కుమార భారతి' బిరుదును పెద్దవాడైన పిమ్మట 'పాండురంగ విజ యము'లో వేసికొనలేదని శ్రీ శేషయ్య వ్రాసిరి. పాండు రంగవిజయమని వ్రాయుట పొరపాటు.

ఉద్భటారాధ్య చరిత్రము రమ్యమైనది. రామలింగ కవి శైవుడు; ఈ మతము వీడి వైష్ణవమతము స్వీకరించె ననుట కాధారములులేవు. ఈయన "కాళిదాసు" కావ్య ములను లెస్సగా బఠించినట్లు తెలియుచున్నది.

గీ॥ శైశవంబునఁ జదువును జవ్వనమున
భోగసక్తియు వార్థకమున మునీంద్ర
వృత్తినిలుచుటయును మీఁదవిపులయోగ
కలనమై డ్రోచుటయు మనకులమునడక.

కాళిదాసుః శ్లో. శైశవేభ్య స్త విద్యానాం
యౌవనే విషయైషిణాం
వార్థకే మునివృత్త్యానాం
యోగేనాంతే తనుత్యజాం.

ఈ శ్లోకభావమే పై పద్యముననున్నది.

కం॥ దొరకు నిరంతర పుణ్యము
పరోపకారమునఁ గరము పాపమువచ్చున్
బరపీడనంబుచేనని
పరువడి నయశాస్త్రవిదులు పల్కిరివత్సా!

"పరోపకారాయ పుణ్యాయపాపాయ పరపీడనం" అను మహా భారతములోని చరణమున కనువాదము. హరికథలు మరచిన చో మూర్ఖుడు ఘోర పాతకములకు గురియగునని కవి వ్రాయుచున్నాడు.

కం॥ చదివియు వివేక మెఱుగక
మదమున హరకథలు చదువ మఱచిన మూఢున్
గుదియింపవె యమకింకర
సదభి దురకఠోర ఘోర పాతకములు తుదిన్.

కం॥ శివలింగము ధరియింపని
యవివేకికి నిహముఁ బరమునంద దనుచు వే
ద విదులు చెప్పఁగ విని విని
తవులుముఁ జింతాభరంబు తత్వార్థ నిధీ!॥

లింగధారణవిధి, శివార్చనా విధానంబు, పంచాక్షరీ రుద్ర మణులు మున్నగువానియందు పట్టుదలగల ఈకవి, వైష్ణవ మత స్వీకారము చేసెనా ? ఇట్టి భల్లూకపు పట్టుగల శైవుడు, వైష్ణవు డెట్లాయెను ? అని సందియము గల్గుచున్నది.

కం॥ శివదీక్ష లేక మోక్షముఁ
దవులదు జనుఁ డెంతవాఁడుఁ దనయంతనె య
ట్లవుఁ గాన భక్తిగలిగిన
భవదూరుడు లింగదీక్ష భజియింపదగున్.

ఇంకను శంకరుని భజించుటకు, ఋతువులుఁ మాసములు, తిథులు, నక్షత్రములు, ముహూర్తములు, రాసులు, కాల ములు పేర్కొన్న ఈకవి శైవము వీడెనను నమ్మకము నాకు లేదు. "శ్రీపతి, కక్కయ్య, మాచిరాజు, బసవేశ్వరుని మాడ్కి భక్తియుక్తి శంభుఁ బూజించి బ్రదుకు రాజన్య చంద్ర!" అని ఈయన పేర్కొనెను. ఇట్లందరికి శైవమత ప్రబోధము, మోక్షమార్గము, శైవమత ఉత్కృష్టత ప్రబో ధించిన ఈకవి, మతమును మార్చియుండునా అని సందియము గల్గుచున్నది.

## B తెనాలి శ్రీగిరి

ఈయన రామధీమణి పుత్రుడు. రామలింగకవి అన్నయ సోదరులు. శ్రీగిరి శ్రీశైల మాహాత్మ్యమును రచించెనని, రామభద్రకవి తన 'ఇందుమతీ కల్యాణము'లో జెప్పినారు; కాని శ్రీశైల మాహాత్మ్యము లభ్యము కాలేదు. అందుచేత అందలి అవతారికగాని, గద్యగాని లభించనందున ఈకవినిగూర్చి విశేషముగా జెప్ప వీలుపడకున్నది. ఈకవి కుమారుడు 'రామకృష్ణుడు'; ఈయనయే 'రెండవ రామకృష్ణుడని, ఇమ్మడి రామకృష్ణుడని పేర్గాంచెనట! ఈయన క్రీ. శ. 1505-1560 ప్రాంతపు వాడని శ్రీ శేషయ్య వ్రాసిరి. ఇంచుమించుగా నీకాలము 20 ఏండ్ల తేడాగా గాన్పించు చున్నది.

## C తెనాలి అన్నయ

తెనాలి అన్నయ 'సుదక్షిణా పరిణయము' రచించెను. దీని కృతిపతి 'పులిజాల సోమామాత్యుడు, క్రీ శ. 1580 ప్రాంతపు వాడని శ్రీ కందుకూరి వీరేశలింగము వ్రాసెను. ఈ వంశవృక్ష మిట్లున్నది.

తిరుమలరాజు (1520-1551)
|
చిన కొండరాజు
|
కోనేటి తిమ్మరాజు
|
కోనేటి రామరాజు

ఈయన మంత్రి పులిజాల సోమరాజు - అన్నయ ఈయనకే కృతి నొసంగెను. సుదక్షిణా పరిణయమను ప్రబంధమును రచించిన తెనాలి అన్నయనుగూర్చి ఆంధ్ర విజ్ఞానములో నిట్లు కలదు. (3 సం. పుట 1378) 'ఈకవి శ్రీకృష్ణరాయల అల్లుడగు రామరాజు పెదతండ్రికి ముమ్మనుమడును, రామరాజు మంత్రియునగు 'పులిజాల' సోమామాత్యున కాశ్రితుడుగనుండి 'సుదక్షిణా పరిణయమను ప్రబంధమును రచించి సోమామాత్యునకు గృతియిచ్చెను. కృతిభర్తకు ప్రభువగు రామరాజు కందాళ శ్రీరంగాచార్యుల శిష్యుడై రామానుజీయ వైష్ణవ మతదీక్ష నందినాడు. కాన ఆయనకాలము క్రీ. శ. 1580 ప్రాంతము కానోపు. కవియు నాకాలమువాడై యుండవలయును." శ్రీ మానవల్లి రామకృష్ణకవి, 'సోమామాత్యుడు క్రీ. శ. 1560 ప్రాంతపువాడని, సుదక్షిణా పరిణయ రచన క్రీ. శ. 1565 ప్రాంతమని ఊహించుచున్నారు. ఇంచుమించు గానిది సరిగా నేయున్నది. తిరుమలరాజు కాలమునకు మూడు తరముల తర్వాత కోనేటి రామరాజుండుటచేత, తరమునకు 15 ఏండ్లు

వేయుటచేత, క్రీ. శ. 1560 ప్రాంతమున 'అన్నయకవి' జీవించి యుండవలెను.

తెనాలి శాసనము వీరితండ్రిదని క్రీ. శ. 1510 నాటిదని చెప్పవచ్చును. ఉద్భటారాధ్యచరిత్రకర్త 'రామలింగకవియే రామకృష్ణ కవినాథుడని అనేకులు వ్రాసిరి. ఈ వంశ వృక్షము నిట్లు తయారు చేయవచ్చును.

గార్లపాటి రామపండితుడు

- 1 రామలింగము (ఉద్భటారాధ్యచరిత్రకర్త)
- 2 శ్రీగిరి
  - (శ్రీశైల మాహాత్మ్యకర్త)
  - (ఇది లభ్యముకాదు)
- 3 అన్నయ (సుదక్షిణాపరిణయకర్త)

“ఈ రామపండితునకు రామలింగము, శ్రీగిరి, అన్నయ్య యని మువ్వురు పుత్రులు - ఇందులో రామలింగము కవియై ఉద్భటారాధ్యచరిత్రము, ఘటికాచల మాహాత్మ్యము, పాండు రంగ విజయము మొదలైన శైవ వైష్ణవ గ్రంథములను రచియించినవారు” అని కలగూరగంపగా శేషయ్యగారు వ్రాసిరి. “ఇందుమతీ పరిణయము లోని ఒక చరణములో 'రామకృష్ణనుకవి' యని యుండుటే ఈ పొరపాటుకు కారణ మని నేను తలంచుచున్నాను. ఇక “పాండురంగ విజయమే.

పాండురంగ మాహాత్మ్య"మని భ్రమించుట మఱియొక పొర పాటు. కనుక క్రీ. శ. 1510 నాటికి రామభీమణికి మువ్వురు కొమరులు గల్గియుండవచ్చును. ఉద్భటారాధ్య చరిత్ర కృతి యిచ్చునాటికి, రామలింగకవికి 25 ఏండ్లు ఉన్నచో, ఈయన క్రీ. శ. 1500 ప్రాంతమున జన్మించియుండవచ్చును. శ్రీగిరి క్రీ. శ. 1503 లోను అన్నయ క్రీ. శ. 1505 ప్రాంతమున జన్మించియుండవచ్చును. ఈ జననము గార్లపాటిలో గాకుండ, తెనాలిలో జరిగియుండవచ్చును. (శ్రీ) వేటూరి ప్రభాకర శాస్త్రి ప్రబంధరత్నావళిలో నిట్లు వ్రాసిరి "పాండురంగ మాహాత్మ్యకర్తయు, నేతత్కృతి (ఉద్భటారాధ్య చరిత్ర) కర్తయు నొక్కడేయనిగాని, వేఱనిగాని నిర్ధారింపఁ దేల కున్నది. ఆతడు నీతడును రామయపుత్రులే. "శైవవైష్ణవ పురాణావళీ నానార్థ రచనా పటిష్ఠిక రమ్యమతివి" కావున నాతడు కూడ నీ శైవకథ రచించి యుండవగును. ఉద్భటా రాధ్య చరిత్ర బయల్పడినగాని యదార్థము తేలదు. తర్వాత నీ గ్రంథము 1925 లో ముద్రింపబడినది. శాస్త్రిగారే దీనికి పీఠిక వ్రాయుచు, రామలింగడు, రామకృష్ణుడు ఒకడేయని వ్రాసిరి. ఈ రామలింగడే రాయల ఆస్థానకవియని మన పండితులే కాకుండా, మెకంజీకూడ కృష్ణాజిల్లా మాన్యుయల్ లో వ్రాసెను. "విజయనగర ప్రభువగు కృష్ణరాయుల ఆస్థా నము నలంకరించిన అష్ట దిగ్గజములలో గార్లపాటి రామలింగ మొకడు. ఈయన జన్మస్థలము తెనాలి; (G. Mackenzie - Krishna District Manual "Tenali is the birth place of Garlapati Ramalinga, one of the eight

poets that adorned the Court of Krishna Raya of Vijayanagara) "కృష్ణరాయల ఆస్థాన కవి ఈయనే అనుటకేమి ఆధారములు వ్రాయలేదు. ఈ పాశ్చాత్యునికి 'తెనాలి రామలింగడను' విశ్వబ్రాహ్మణుడు రాయలకాలమున గలడను విషయమే తెలియదు. అన్నయకవి తన 'సుదక్షిణా పరిణయము'లో దన గురువు నిట్లు స్తుతించెను.

గీ॥ కాళిదాసాది సంస్కృత కవులఁ దలచి
యాంధ్రభాషా విశేష భాషాధిపతుల
నన్న పార్యాదులను బుద్ధి సన్నుతించి
పొలగుమి భీమగురుని సద్భక్తి గొలుతు. (9)

ఇంకను మఱియొకచోట ఇంకొక గురుని బేర్కొనెను.

కం॥ కందాళ భావనార్యుల
నందను శ్రీరంగ గురుని నతబుధరత్నా
మందారంబు నుతింతును
మందార మరంద బిందు మధురారభటిన్ ॥

కందాళ భావనార్యుల కుమారుడు 'శ్రీరంగగురుడు'కూడ ఆకాలమున ప్రసిద్ధికెక్కిన వైష్ణవ గురువుగా గాన్పించుచున్నారు. కృతిపతి 'రామయామాత్య పులిజల సోమ విభుడు, రామవిభు సోమమంత్రి, అని ఉండుటచేత, 'సోమ విభుడు కృతిపతియని తేలుచున్నది.

తన యన్న రామకృష్ణ కవినాధుడని ఈయన పేర్కొనలేదు. తెనాలికవులు అను శీర్షికలో శ్రీ మానవ

రామకృష్ణకవి, వీరినిట్లు పేర్కొనెను.

1. తెనాలి రామకృష్ణకవి　2. శ్రీగిరి　3. అన్నయ

(అభినవ రామకృష్ణుడు) ఇమ్మడి రామకృష్ణుడు,

1. వీరరాఘవుడు　2. రామభద్రుడు

"ఇందులో రామకృష్ణకవి కందర్పకేతు విలాసము, హరిలీలా విలాసము, పాండురంగ మాహాత్మ్యము, ఘటికాచల మాహాత్మ్యమును రచించెను.

'తెనాలి అన్నయ సుదక్షిణా పరిణయము' రచించెను. శ్రీగిరి శ్రీశైల మాహాత్మ్యమును రచించెను. నేడిది లభ్యముకాదు. ఇమ్మడి రామకృష్ణుడు కృష్ణచరిత్రము రచించెను. రామభద్రుడు ఇందుమతీ పరిణయమును రచించి పాలచురి కృష్ణ భూపాలుని కంకితము చేసెను." పైవానిని శ్రీరామకృష్ణకవి వ్రాసెను. రామభద్రుడు ప్రథమముగా, రామకృష్ణకవి, అన్నయ సోదరులని ఈ క్రింది పద్యములలో జెప్పినాడు.

మత్పితా మహున్

రామయ రామకృష్ణ కవిరాజు దలంచి నుతించి మ్రొక్కెదన్.

గీ॥ తదను సంభవ మణిని సుదక్షిణా ప
రిణయ ముఖ కావ్యరచనా ధురీణు నంధ్ర

కవి కదంబములోనఁ బ్రఖ్యాతిగన్న
యన్నప కవీంద్రు ధీసాంద్రు నభి నుతింతు.

తన ఇంటిపేరు 'తెనాలి'యని ఈయన పేర్కొనినాడు. "నను - - 'తెనాలి వంశమణి' అని ఈకవి వ్రాసినాడు. ఇందుమతీ పరిణయ కృతిపతి గురువు 'తిరుమల శ్రీనివాసా చార్యులని ఈకవి వ్రాసినారు. తిరుమలవారి వంశవృక్షము 'వేంకటాచార్యులవారి వరకు లభ్యమైనది కాని తర్వాత లభ్యముకాదు. 'రామభద్రకవి' క్రీ. శ. 1575 ప్రాంతమున నీకృతిని రచించెనని శేషయ్యగారు వ్రాసిరి.

సీ|| ప్రౌఢి మీ పెదతాత పాండురంగా దిస
త్కృతులు చేసెను రామకృష్ణ సుకవి
యనుజుడన్నప్ప మీ పినతాత రచించె
బరఁగ సుదక్షిణా పరిణయంబు.

అని 'రామభద్రకవి' వ్రాసెను. కాన 'రామకృష్ణసుకవి, అన్నప్ప' సోదరులని ఈ కవియే ప్రథమముగా బేర్కొనెను. రామకృష్ణకవిగాని, అన్నయకవిగాని పేర్కొనని ఈ వృత్తాంతమును ఈ కవి పేర్కొనెను. ఉద్భటారాధ్యచరిత్ర 'కర్తయగు' రామలింగసత్కవియే, రామకృష్ణకవినాథుడని ఈయన భావముకావచ్చును. ఇంకను 'శ్రీశైలమాహాత్మ్య కర్త' శ్రీగిరికూడ పైవారి సోదరుడే. "ఒకరినిగూర్చి యొకరు వీరు మువ్వురును తమతమ గ్రంథములయందు వ్రాసికొని యుండలేదు. అయినను వీ రన్నదమ్ములనుట నిర్వివాదాంశము! అని శేషయ్యగారు వ్రాసిరి. పైనజెప్పిన

భ్రాతృత్వము సరియైనదే కాని రామలింగమే రామకృష్ణు డనుటలో మాకు సందేహము గలదు.

ఇక 'సుదక్షిణా పరిణయము' లోని గద్య, అవతారికలోని పద్యములు చారిత్రక సత్యముల బ్రసాదించుచున్నవి. గద్య యిట్లున్నది. "ఇది శ్రీ మత్తెనాలి రామేశ్వర శాశ్వత కృపాకటాక్ష లక్షిత కవితాభిరామ రామయ పండిత కుమారసహజ శైవాచార సంపన్న ధీమ దన్నయ నామధేయ ప్రణీతంబైన సుదక్షిణా పరిణయంబను శృంగార కావ్యంబునందు బ్రథమాశ్వాసము." ఇందు తల్లిపేరు లేదు. తెనాలిలో శాసనము వేయించినట్టి, రామలింగేశ్వర స్వామివారి ఆలయములో నుత్సవ విగ్రహముల దయారు చేయించినట్టి, గార్లపాటి పురరామ పండితుని కుమారుడే ఈ 'అన్నయ' యని నిస్సందేహముగా చెప్పవచ్చును. రామపండితుడు పెన్నాళ్లు తెనాలిలో నుండుటచేత, తెనాలియని యింటిపేరు వచ్చి యుండవచ్చును. 'సుదక్షిణా పరిణయ' కృతిపతి తననుగూర్చి పలికిన దానినిట్లు కవి వ్రాయుచున్నాడు.

గీ॥ నవ్య సుగుణాభిరామ తెనాలిరామ
పండితాగ్రణి సత్పుత్రు భవ్య మిత్రు
హార పదాంభోజ సౌముఖ్య నన్నపాఖ్య
నన్నుఁ బిలిపించి యాదరోన్నతి వహించి. (14)

15 వ పద్యములో నిట్లున్నది.

"పలుకగనేర్తు పూర్వకవి పద్ధతి రామయయన్న సత్కవీ!"
దీనినిబట్టి 'అన్నయ' తండ్రి 'రామపండితాగ్రణి' యని స్పష్ట

పడుచున్నది. తెనాలి యింటిపేరు ప్రథమముగా నిందే తగులుచున్నది. కనుక క్రీ. శ. 1510 ఫిబ్రవరి నాటికే తెనాలి శాసనము తయారగుట చేత, అప్పటినుండి గార్లపాటి పోయి తెనాలి రామపండితాగ్రణి యని వాడుకలోనికి వచ్చినట్లు, తరువాత ఈ వంశీకులు – అనగా అన్నయ మొదలు తరువాత కవులు ఈయింటిపేరుతో పిలువబడినట్లు స్పష్టపడుచున్నది.

1 శాసనములు – మెకంజీకృత L. R. 5వ సంపుటము 281వ పుటలోను, L R 48వ సంపుటములోను తెనాలి కైఫీయతును తెనాలి శాసనము నున్నవి ఈ శాసనము క్రీ.శ. 1510 ఫిబ్రవరినాటిది, (శుక్ల నామసం॥ మాఘశు. పంచమీ గురువారము) కైఫీయతులో కృష్ణరాయల, సాళ్వ తిమ్మరుసు, రామపండితుని పేర్లున్నవి. కుమారుల పేర్లులేవు కాని ఇచటకు కూడ జైనులు వచ్చిరని ముక్కంటి వచ్చిన తర్వాత బస్తీ అయినదని జయిన ప్రతిమలు మలిపించినారని, అచట రామలింగస్వామి ఆలయము గట్టించినారని, దీని అర్చకులు అయ్యవార్లని పై వానినిబట్టి తెలియును వీరశైవ మత ప్రాబల్యముతో అనేక జైన మతకేంద్రములు, శైవమత కేంద్రములుగా మారి, శైవాలయములతో విలసిల్లినవి. అట్టి వానిలో తెనాలి ఒకటి; ఇచటనున్న జైనవిగ్రహామును వెలికి దీసి, ఒకచోట దక్షిణపువైపున ఉంచినారు.

ఉత్సవమూర్తులు మూడు రామలింగనిచే నివ్వబడెనని, వీరు గార్లపాటి వారని, స్వామివారి ఉత్సవమూర్తి పాదమున

గల శాసనమువల్ల తెలియుచున్నదని, ఉత్సవ విగ్రహములు దొంగలెత్తుకొని పోయిరని, క్రొత్తవానిని రామలింగడు చేయించెనని, మూలవిరాట్టు మామూలు శివలింగమువలె గాక మూడుపలకలతో నుండెనని, జైనమత జాడలు కాన్పించుచున్నవని, జైనవిగ్రహము ఐదుఅడుగులది బయల్పడినదని కొందరు పండితుల వ్రాతలు, కైఫీయతులు తెల్పుచున్నవి. రామలింగేశ్వరుని ఆలయములో, రామలింగ స్వామి విగ్రహపీఠముమీద వ్రాయబడిన శాసనములో రామలింగము 'రామకృష్ణుని' పేరు లేకపోగా, రామపండితుడే ఈ విగ్రహముల నిచ్చినట్లు వ్రాయబడి యున్నది. ఆశ్లోక మిది.

శ్లో॥ శ్రీ తెనాలి నగరే వ్యరాజయ
ద్గార్లపాటి పుర రామ పండితః
శుక్లమాఘ సిత పంచమీగురౌ
రామలింగముమ హోత్సవా కృతిం

ఈ శాసనకాలము క్రీ. శ. 1510 ఫిబ్రవరి కావచ్చును. పై శ్లోకములోని 'రామపండితుడే' తెనాలి రామలింగకవి యని, ఈతడే రామకృష్ణుడనియు పిలువబడుచుండెడి వాడని, ఈయన జన్మస్థలము లక్కరాజు గార్లపాడని, ఈతనికి తెనాలి గ్రామము అగ్రహారముగ నివ్వబడినట్లు పాండురంగ మాహాత్మ్యము లోని ఒక పద్యములో రామలింగకవి సూచించి యుండెనని, విష్ణుభొట్ల సూర్యనారాయణగారు గుంటూరు మండల సర్వస్వములో తెనాలి చరిత్రలో 171 వ పుటలో

వ్రాసినారు. దీనినిబట్టి రామయపండితుడు, రామలింగము, రామకృష్ణుడు - వీరందరు ఒక్కటియేనని వీరి నిర్ణయము. ఈ శ్లోక తాత్పర్యమిది. "గార్లపాటి రామపండితుడు తెనాలి నగరమున శ్రీ రామలింగేశ్వరస్వామివారి, ఉమాదేవియొక్క ఉత్సవ విగ్రహములను ప్రతిష్ఠించెను" ఇచ్చట రామేశ్వర స్వామి ఆలయము గలదని, అష్టభుజ దుర్గమూర్తిని రామలింగడు సిద్ధుని ప్రోద్బలమున పూజించి, వరములపొంది, తరువాత రాయల ఆస్థానమున కేగెనని, ఒకపండితుడు వ్రాసినాడు. తెనాలిలోని శాసనమునుబట్టి క్రీ. శ. 1510 ఫిబ్రవరినాటికి గార్లపాటిపురవాసి, రామపండితుడు జీవించి యున్నట్లే చెప్పవచ్చును. ఉత్సవమూర్తులు ప్రతిష్ఠించుటలో రామపండితునికిగల సంబంధము శాసనరీత్యా తెలియుచున్నది. ఈయనకు తెనాలితో నేదియో సంబంధముండవచ్చును. ఈ రామపండితునికి రాయలవారితో నెట్టిసంబంధము కాన్పించదు. ఈయన వ్రాసిన కృతులేమి కాన్పించలేదు. శాసనములోని రామపండితుడే, రామలింగడని, కైఫీయతులలో, పండితుల వ్రాతలలో నుండుటచేత చాల కలతలకు కారణభూత మైనది. రామపండితుడే, రామలింగమై, రామలింగడై, రామకృష్ణుడై, శైవుడై, వైష్ణవుడైన ప్రమాణములు లభ్యముకాలేదు. తెనాలిరామలింగడని తేలికగా సంబోధించుటచూడగా నాయన విశ్వబ్రాహ్మణుడని, రామపండితునితో సంబంధము లేదని చెప్పవచ్చును. అథర్వణ శాఖకుచెందిన విశ్వబ్రాహ్మణులు, బ్రాహ్మణులు కలరు, కాని ఒకకులమునకుమఱియొక కులమునకు సంబంధములేదు.

## IV రామకృష్ణకవినాథుడు

ఈయన 'పాండురంగమాహాత్మ్యమను'కృతిని రచించి విరూరివేదాద్రికి కృతినొసంగెను. ఈయన జన్మస్థలమేదియో సరిగా తెలియకున్నది. రామలింగ మీాయనయే అయినచో తెనాలిజన్మభూమికావచ్చును. "విరూరుపట్టణమునెల్లూరుజిల్లా పినాకినీనదికి వంతెన కట్టదలచిన సంగమునకు రెండుక్రోసుల దూరమున నున్నదని" శ్రీ వీరేశలింగము వ్రాసెను. ప్రథమాశ్వాసము 20 వ పద్యములో "భద్రగుణసీరి విరురి వేదాద్రిశౌరి" అని ఈయన 'విరూరు'ను 'విరురి'గా గణము కొరకు మార్చెను. అట్లు మార్చుట కీయనకు హక్కు గలదేమో!

ఈయన తల్లి 'లక్ష్మమ'యని, తండ్రి 'రామయ'యని తెలిసికొనవచ్చును.

క॥ కౌండిన్యస గోత్రుడవా,
ఖండల గురునిభుడవఖిల కావ్యరససుధా
మండన కుండలుడవు భూ,
మండల వినుతుడవు లక్ష్మమా వరతనయా!

సీ॥ తగసంస్కృతము దెనుంగుగఁ జేయ దెనుఁగు సం
స్కృతముగ జేయుంగ జతురమతివి
పలుదెఱంగుల నెన్నగల కావ్యధారల,
ఘనుడ వాశువునందు గరము మేటి

వఖిల భూమీపాలకాస్థాన కమలాక
రోదయ తరుణ సూర్యోదయుడవు
శైవ వైష్ణవ పురాణావళి నానార్థ
ములు నీకుఁ గరతలామలకనిభము
తే॥ లంధ్రభూమీ కుచాగ్రహారాభమైన,
శ్రీ తెనాల్యగ్రహార నిర్ణేత వగ్ర
శాఖికా కోకిలమవీవు సరసకవివి
రమ్యగుణ కృష్ణరామయ రామకృష్ణ!. (23ప.)

తండ్రిపేరు రామయ యని వ్రాసెనేకాని, రామపండితుడని లేక రామధీమణి యనికాని వ్రాయలేదు. ఈయన గురువు భట్టరు చిక్కాచార్యులని ఈ పద్యములోనున్నది.

కం॥ వాక్కాంతాశ్రయ భట్టరు,
చిక్కాచార్యుల మహాత్ము శ్రీ గురుమూర్తిన్
నిక్కపు భక్తి భజించెద,
నిక్కావ్య కళాకలాప మీడేఱుటకున్. (17ప.)

కృతిపతియగు వేదాద్రి మహాప్రధాని గురువు 'యాళవందారు కందాళయప్పగారు' అని తెలియుచున్నది. "మహాంధ్ర కవితా విద్యాబల ప్రౌఢి నీ కెనరేరీ," అని వేదాద్రి పల్కెనట.

మ॥ ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబునుం జుట్టిరా
విదితంబైనమహిన్ మహాంధ్రకవితా విద్యాబలప్రౌఢి నీ
కెనరేరీ సరసార్థ బోధఘటనా హేలాపరిష్కార శా
రదనీరూపము రామకృష్ణకవిచంద్రా! సాంద్రకీర్తీశ్వరా!

పైపద్యములలోని కొన్ని చరణంబులబట్టి ఈయన ఆత్మ శ్లాఘాప్రియుడని శ్రీ వీరేశలింగము వ్రాసినది సత్యముగా నున్నది. "ఇతడెంత ప్రౌఢకవియైనను స్వోత్కర్ష ప్రకటనము నింతిగా జేసికొనక నమ్రతను జూపినచో నధిక శ్లాఘాపాత్రుడై యుండును."

'పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి' వాణినారాణి' అని పిల్చు చుండెడివాడట. అట్లనే ఈయన 'శారదనీరూపము' అని సంబోధించుకొనినాడు. చివర గద్యములో నిట్లున్నది. "ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరస కవితాసనాథ రామకృష్ణకవినాథ ప్రణీతంబయిన పాండురంగ మాహాత్మ్యంబను పరమ భాగవత చరిత్రంబునందు''. ఇందు తెనాలి యింటిపేరు లేదు. కృష్ణరాయలవలన అగ్రహారము పొందినట్లుగాని, ఆయన ఆస్థానకవిననిగాని ఈయన ఎచట వ్రాయలేదు. 'తెనాల్యగ్రహారనిర్ణేత' అను ఒక్క పదము చేత ఈయనను గూర్చి ఇతర విశేషములు చెప్పలేకున్నాము. ఈ నలుగురు కవులను గూర్చి యిట్లు తెలిసికొనవచ్చును.

1. తెనాలిరామలింగడు:- ఇంటిపేరు ఈశ్వరప్రభ లేక ఈశ్వరప్రెగడ కావచ్చును. క్రీ. శ. 1462 – 1526 వరకు ఉండవచ్చును. రాయలకు ముందే మరణించియుండవచ్చును. శిల్పి, యజుర్వేద విశ్వబ్రాహ్మణుడు. పాండురంగ విజయాది కృతులకర్త. మల్లికార్జున పుత్రుడు. కృష్ణరాయలవలన తెనాల్యగ్రహారమును బడసితినని చెప్పుకొనినాడు. శైవుడు. అష్టదిగ్గజములలోనివాడు కావచ్చును. వికటకవి, బూతుకవి, హాస్యకళానిధి.

2. గార్లపాటి రామపండితుడు :- తెనాలిలోని రామలింగేశ్వరస్వామివారి ఆలయములోని క్రీ. శ. 1510 నాటి శాసననిర్మాత, పండితుడు, శైవుడు. గార్లపాటినుండి తెనాలి చేరియుండవచ్చును. ఈయనకు కుమార్లు 1. రామలింగము. 2. శ్రీగిరి 3. అన్నయ అనువారు కలరు. కుమారులను సంస్కృతాంధ్ర భాషలలో ప్రవీణులుగాను, కవులుగాను తయారుచేసెను. బ్రాహ్మణుడు; తెనాలిలోని రామలింగేశ్వరస్వామి ఆలయములో పోయిన ఉత్సవ విగ్రహము లొసంగెను. ఈయన భార్య జన్మభూమి తెనాలికావచ్చును. ఆమెపేరు 'లక్కమాంబ'.

3. గార్లపాటి రామలింగకవి:- ఉద్భటారాధ్యచరిత్ర కర్త. తెనాలిలో జన్మించియుండవచ్చును. లక్కమాంబ, రామధీమణి (రామనార్యుడు) పుత్రుడు. 'కుమారభారతి' బిరుదుగలడు. పాలగుమ్మి ఏలేశ్వరుని శిష్యుడు. ఆరాధ్య బ్రాహ్మణుడు కౌండిన్యసగోత్రము. యజుర్వేదవేది-ఉద్భటారాధ్య చరిత్ర కొండవీడులో నున్న 'ఊరదేచ మంత్రికి' కృతి నొసంగెను. (క్రీ. శ. 1517 - 1533) దేచమంత్రి దీక్షాగురువు 'ముదిగొండ చంద్రశేఖరారాధ్యులని, దేచయ కుమారుడు 'శంకరకవియని, ఈయనయే హరిశ్చంద్రోపాఖ్యాన కర్తయని రాయలఆస్థానకవియని పండితులు వ్రాసినారు. రామలింగము 'భట్టరుచిక్కాచార్యుల' శిష్యుడని శ్రీ ఆరుద్ర వ్రాసిరి. రామలింగము, రామకృష్ణుడు ఒకరేనని విశ్వసించిన వారిలో నీయన ఒకరు. 'కందర్పకేతువిలాసము, హరిలీలావిలాసము' అనువానిని కూడ ఈయనయే రచించి

యుండవచ్చును. ఇందలి కొన్నిపద్యములు ప్రబంధరత్నావళి లోగలవు. 'రామలింగము కవియై ఉద్భటారాధ్యచరిత్రము, ఘటికాచలమాహాత్మ్యము, పాండురంగవిజయము మొదలైన శైవవైష్ణవ గ్రంథములను రచించెనని శ్రీ శేషయ్య వ్రాసినారు. ఈ వ్రాత కలగూరగంపగా నున్నది. 'ఘటికాచలము ఉత్తర ఆర్కాటుజిల్లాలోని వాలాజీ తాలూకాలోని 'షోళింగ పురము' అని తెలియుచున్నది. ఉద్భటారాధ్యచరిత్రలో గద్య యిట్లున్నది. "ఇది శ్రీమహేశేశ్వర గురువరేణ్య చరణారవింద మత్సరణ సకలకళాధరణ రామనార్య సుపుత్ర సుకవి జన మిత్ర, కుమారభారతి బిరుదాభిరామ, రామలింగయప్రణీతం బైన'' అని ఉన్నది. ఇందు తెనాలియని ఇంటిపేరు లేదు. బహుశ తెనాలిలో జన్మించుటచేత ఈయన వంశీకులు 'గార్లపాడు' వదలి 'తెనాలి' ఇంటిపేరుతో వ్యవహరింపసాగి రని చెప్పవచ్చును.

4. రామకృష్ణకవినాథుడు:— క్రీ.శ. 16 వ శతాబ్దము లోని వాడు. కౌండిన్యసగోత్రుడు. తల్లి లక్ష్మమ. తండ్రి రామయ. గురువు మహాత్ముడైన తెంగలు తెగకు జెందిన 'భట్టరుచిక్కాచార్యులు'. తెనాల్యగ్రహారనిర్ణేతం పాండురంగ మాహాత్మ్య కర్త. 'విరూరివేదాద్రి' కిది కృతియివ్వబడి నది. ఇంటిపేరు గద్యలోలేదు. 'ఘటికాచలమాహాత్మ్యము' కూడ ఈయనదేనట. ఇందలి గద్యయిట్లున్నది. "ఇది శ్రీమ త్పరమ పదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచితసరస కవితా సనాథ తెనాలి రామకృష్ణకవినాథ ప్రణీతంబైన ఘటికా చలమాహాత్మ్యము" "ప్రతిపద్యశిరఃకంపము" అను కృతిని

కూడ ఈయన రచించెనని అది లభ్యముకాదని శ్రీ శేషయ్య వ్రాసిరి. 'ఇందుధరో పాఖ్యానము' కూడ ఈయన కృతియే నట.

గార్లపాటి రామపండితునికుమారుడు 'రామలింగమే' రామకృష్ణుడని మొదట శైవుడుగానుండి 'ఉద్భటారాధ్య చరిత్ర' వ్రాసెనని, అపుడు కొండవీడులోనుండి, అచటి పాలకుల ప్రాపకమువలన రాయలఆస్థానమున కేగెనని, అచట వైష్ణవుడై కాలము గడపెనని, రాయల మరణానంతరము విరూరి పట్టణమేగెనని, అచట పాండురంగమాహాత్మ్యము వ్రాసి 'వేదాద్రికి' కృతి యిచ్చెనని, పిమ్మట వార్ధక్యములో ఘటికాచలమేగి, ఆ క్షేత్రమును జూచి 'ఘటికాచలమాహాత్మ్యము' వ్రాసెనని, మధ్యకాలములో 'కందర్పకేతు విలాసము, హరిలీలావిలాసము' వ్రాసెనని కొందరు పండితుల యభిప్రాయమగు చున్నది. కాని ఆధారములు లభించవు.

రామలింగకవికి రామకృష్ణకవికి ఈ భేదములున్నవి:-

| రామలింగము | రామకృష్ణుడు |
|---|---|
| 1. తల్లి లక్కమాంబ, తండ్రి రామధీమణి లేక రామనార్యుడు. | 1. తల్లి లక్ష్మమ్మ, తండ్రి రామయ్య, ఈ యన పండితుడని, ధీమణియని లేదు. |
| 2. గురువు-పాలగుమ్మి ఏలేశ్వరుడు. శైవుడు. | 2. భట్టరు చిక్కాచార్యులు. వైష్ణవుడు. |

| రామలింగము | రామకృష్ణుడు |
|---|---|
| 3. బిరుదు - కుమారభారతి; కొండవీటిలో నుండెను. | 3. బిరుదు లేదు. శారద నీరూపము, బిరుదు కాదు. తెనాల్యగ్రహార నిర్ణేత, విరూరు, ఘటికాచలములలో నుండెను. |
| 4. శైవ గ్రంథమగు ఉద్భటారాధ్య చరిత్రను ఊరదేచ మంత్రికి కృతి నొసంగెను. ఇది కొండవీటిలో జరిగెను. | 4. వైష్ణవగ్రంథమగు 'పాండురంగ మాహాత్మ్యమును' విరూరి వేదాద్రికి కృతియొసంగెను. ఇది 'విరూరి' పట్టణమున జరిగెను. |

బ్రాహ్మణుడగు, శైవుడగు తెనాలి రామలింగకవి, వైష్ణవుడగు తెనాలి రామకృష్ణుడని అనుకొన్నను, ఈయన మాత్రము 'పాండురంగ విజయకర్త' కానేరడు. రాయల వద్ద తెనాల్యగ్రహారమును బొందినవాడుకాదు. రాయల ఆస్థానకవికాదు. వికటకవి, బూతుకవి ఈయన కానేరడు. విశ్వబ్రాహ్మణుడగు "తెనాలిరామలింగడే" "పాండురంగ విజయకర్త'' యని రాయల ఆస్థానకవి యని నిస్సందేహాముగా జెప్పవచ్చును. బ్రాహ్మణుడగు రామలింగమే రామకృష్ణుడైనచో నీయనకాలము క్రీ. శ. 1500 - 1585 కావచ్చును. కాటికి కాళ్లుచాచిన సమయములో 'రామకృష్ణకవి' ఘటికాచల మాహాత్మ్యమును ముగించి, అవతారిక వ్రాయదలంచిన సమయములో మరణించియుండవచ్చును.

## రామకృష్ణకవి కాలనిర్ణయము

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు పాండురంగ మాహాత్మ్యమునకు గ్రంథపరిచయము వ్రాయుచు, రామరాజభూషణుడు వసుచరిత్రను 1569-70 లో పెనుగొండ పాలకుడైన తిరుమలరాయుల కంకితమిచ్చెనని, దాని రచన అంతకు పూర్వమే జరిగి యుండవలెనని, పాండురంగమాహాత్మ్యమప్పటిదేనని అందుచేత రామకృష్ణకవి క్రీ. శ. 1505 న జన్మించి, క్రీ.శ 1575-80 ప్రాంతమువరకు జీవించి యుండెనని నిశ్చయముగా జెప్పవచ్చునని వ్రాసిరి. ఈ కాలము కొంచెమించుమించుగా సరిపోవుచున్నది.

తాళికోటయుద్ధము (1565-1-23) జరిగిన తర్వాత తిరుమల రాయలు అనంతపురముజిల్లాలోని పెనుగొండకు విశేషధనసంచయములతో బారిపోయెను. తిరిగి విజయనగరమును బునరుద్ధరించవలెనని, క్రీ. శ. 1565 జులై ప్రాంతమున వచ్చి వ్యాపారాదుల నారంభించదలచెను. కాని విఫలమనోరథుడాయెను. అంతట తిరిగి పెనుగొండకుబోయి దానిని ప్రధాన రాజధాని నగరముగాను, చంద్రగిరిని రెండవ రాజధాని గాను జేసికొని పాలించసాగెను. యుద్ధములో తిరుమల రాయలకొక కన్నుపోయెను. అప్పటికి 90 ఏండ్ల వృద్ధుడాయెను. తాళికోట యుద్ధములో జ్యేష్ఠకుమారుడైన రఘునాథరాయలు చనిపోయెనట. ఇక 1వ శ్రీరంగరాయలు, శ్రీరామరాజు, రెండవ వేంకటపతిరాయలు అను ముగ్వురు కుమారులకు క్రీ శ. 1571 లో రాజ్యమును భాషాభేదమునుబట్టి

బంచి యిచ్చెను. ఈ ఆరేండ్లకాలములో దేశమంతా అరాచక స్థితిలో నుండెను. శ్రీరంగరాయలు పెనుగొండను రాజధానిగా జేసికొని తెలుగుదేశపాలనను, 'శ్రీరామరాజు' శ్రీరంగపట్టణమును రాజధానిగా జేసికొని కన్నడదేశమును, వేంకటపతిరాయలు చంద్రగిరిని రాజధానిగా జేసికొని ద్రవిడదేశమును, బాలించసాగిరి ఈవిధముగా జీర్ణకర్ణాటరాజ్యోద్ధరణ జరిగెను. ఇంతలో క్రీ. శ. 1572లో తిరుమలరాయలు మరణించెను. ఈయన పాలన రెండువర్షములే. అపుడు ఒకటవ శ్రీరంగరాయలు మొత్తము రాజ్యమునకంతటికి ప్రభువై పాలించసాగెను. కృష్ణరాయుల పాలనతర్వాత అచ్యుతదేవరాయులు క్రీ శ. 1530–1542వరకు, తర్వాత ఒక సంవత్సరములోపు పాలన 1542-1543 వరకు 1వ వేంకటపతిరాయులది, అక్కడనుండి 1543-1576 వరకు సదాశివరాయులది గానిపించినది; కాని వీరిపాలన నామకా జరిగెను. 1వ శ్రీరంగరాయలు క్రీ. శ. 1572-1585 వరకు పాలించెను. కొందరు 1574 అనిరి. తర్వాత రెండవ వేంకటపతిరాయలు క్రీ. శ. 1586–1614 వరకు, రెండవశ్రీరంగదేవరాయలు 1614–1619 వరకు పాలించిరి. ఈ కాలనిర్ణయము నాధారముచేసికొని, రామకృష్ణునికాలమును నిరూపించెదము. 1926 మార్చి భారతిలో విద్వాన్ డి. రామమూర్తిశాస్త్రిగారు తెనాలి రామకృష్ణకవి కాలనిర్ణయమును జేసిరి. శ్రీ కందుకూరి వీరేశలింగముగారు సరిగానే నిర్ణయించిరి. వారు చూపించిన ప్రమాణములివి.

1. తే॥ వెలయు మంగయగురవ భూ విభునిపెద్ద
సంగభూపాలమణి వ్రాయస ప్రవర్తి
జయయుతుండైన రామానుజయ్యసుతుడు
భద్రగుణ సీరి విరురి వేదాద్రి శౌరి.

తే. గుఱుతుగలరాజు మంగయ గురవరాజ
పుత్రుఁ బెదసంగ భూపాలుశత్రు జైత్రు
భాను సమతేజు విద్యానిధానభోజుఁ
గొల్చి వేదాద్రి నిత్యలక్ష్ములఁ దలిర్చు.

ఇందుఁగో బేర్కొనబడిన 'పెదసంగరాజు తండ్రి గురవరాజు' క్రీ.శ. 1543వ సంవత్సరమున (శా.శ. 1465 శోభకృతు)సదాశివరాయనికాలములో దేవునినిమిత్తమునాలుగుగ్రామములు సంపాదించినట్లు మెకంజీ స్థానికచరిత్రలలో నుండుటచేత, సంగరాజు, వ్రాయసప్రవర్తి 'విరూరివేదాద్రి' ఆయనకు కృతి యిచ్చిన 'రామకృష్ణకవి' క్రీ.శ. 1560-70 ప్రాంతములనుండ నోపుదురని వీరేశలింగముగారు వ్రాసిరి ఇది సహేతుక గానేయున్నది. (చూ. చింతకుంటతాలూకా కైఫీయతు-కవి జీవితములు. (పుట-198)

2) విరూరివేదాద్రికి కందాళప్పగురువని, సీసపద్యము క్రిందనున్న తేటగీత, శార్దూలవృత్తము తెల్పుచున్నవి.

తే. పట్టమేనుంగు శ్రీరంగపతికి నణ్ణ
గారి గర్భాంబురాశి నీహారరశ్మి
సారసాహిత్య సర్వస్వశయ్యనేటి
యాళవందారు కందాళయప్పగారు. (77ప.)

శా. తత్తాదృగ్విభవప్రభావనిధిఁ గందాళప్పగారిన్ దయా
యత్తస్వాంతు నితాంతశాంతియుతు లోకాచార్య
వర్యున్‌సుధీ
చిత్తాంభోరుహభానుఁ గొల్చుచుఁ దదాశీర్వాద
లబ్ధోన్నతిన్
హత్తెన్ దాను విరూరి మంత్రిమణివేదాద్రీశుఁ
డుద్యద్రుచిన్. (78ప.)

ఈ గురువద్దనే వేదాద్రి వైష్ణవమత స్వీకారము పొందియుం డెను. ఈయప్ప పండితుడు 'వైజయంతీ విలాసకర్త' యగు సారంగు తమ్మయ్యకు గురువు.

ఈ కృతిలో నిట్లున్నది.

కం. వందారు దాసజనతా
మందారున్వేదశాస్త్రమహిత ప్రజ్ఞా
బృందారక గురుమద్గురు
గందాళప్పలగురున్జగద్ధితు గొల్తున్. (11ప)

అని గురుజన పురస్కారంబు గావించె. ఈ కృతికి 'విప్ర నారాయణచరిత్ర' యని కూడ పేరుగలదు. 84 దుర్గములకు ప్రభువైన 'మహమ్మద్ శాహి' యను గోల్కొండ ప్రభువు కాలమున, నీయన గోల్కొండ కరణముగానుండి తన గ్రంథ మును రచించి, శ్రీరామున కంకిత మొసంగెను. 'మహ మ్మద్‌కులీకుతుబ్ షా' క్రీ. శ. 1580–1612 వరకు పాలించిన గోల్కొండ ప్రభువు. ఈయనను గూర్చి కవి యిట్లువ్రాసెను.

Acc No- 10726

చ. ఇనసమతేజులౌ నృపులనెల్ల మహమ్మదుసాహియేలు నీ
యెనుబది నాల్గుదుర్గముల నేలిన యేలిక గోలకొండఁ ద
ద్ఘన నగరీస్థలిన్ గరణికంబొనరించెడుఁ దమ్మమంత్రియా!
జనపతి రమ్ముహమ్మనఁ బ్రజల్ జయపెట్టగృహస్థులౌ
ననన్. (30 ప)

ఈయననే తమ్మయ్య 'మహమ్మద్ శాహి'యని పేర్కొనెను. మల్కిభరాముడని పేర్గాంచిన ఇబ్రహీంషా కుమారుడే ఈయన. ఇబ్రహీంషా రాజ్యకాలము క్రీ. శ. 1550–1580. 'మల్కిభరాముడు' ఆంధ్రభాషాపోషకుడు. ఈయనకాలమున 'అద్దంకి గంగాధరకవి' తపతీసంవరణోపాఖ్యానమును రచించి ఈనవాబుకు గృతినొసంగెను. 'నిరంకుశోపాఖ్యానము' రచించిన కంసాలి రుద్రకవి కీ రాజు 'చింతలపాలెమను' నగ్రహారము నిచ్చి సత్కరించెనట. 'మల్కిభరాముని' ఉద్యోగి (An official of the court of Malik Ibrahim) 'అమీనుఖానుకు' 'పొన్నిగంటి తెలగనార్యుడు' తన 'యయాతి చరిత్రము' నంకిత మొసంగెను. 'మల్కిభరాముని' మార్గమునే కుమారుడు, 'మహమ్మద్ కులీకుతుబ్ షా' అనుసరించెను. పైవానినిబట్టి మహమ్మద్ శాహి, సారంగుతమ్మయ్య, (గోలుకొండకరణము) ఆయన గురువు 'కందాళయ[...] వేదాద్రికి కూడ ఈయన గురువగుటచేత [...]యున్నది. ఈయనకు గృతియొసంగిన 'రామకృష్ణకవియు' వీరెల్లరు సమకాలీనులని క్రీ. శ. 1580–1610 ప్రాంతము వారని నిర్ణయింపవచ్చును. రెండవ వేంకటపతిరాయలు (క్రీ. శ. 1586–1614) కూడ ఆకాలమున నుండుటచేత, రామకృష్ణకవి కూడ ఆ

V. R. NARLA MEMORIAL LIBRARY
V. R. NARLA
D. P. R. L.
Acc.

కాలమున గలడని స్పష్టముగా జెప్పవచ్చును. వీరేశలింగము గారు వ్రాసినది సత్యముగానేయున్నదని భావించుచున్నాను. ఇంకను ఈ కాలమున 'షట్చక్రవర్తిచరిత్రము మొ. గ్రంథములు రచించిన 'మల్లారెడ్డి' జీవించియుండెనని తెలియుచున్నది.

3) 'చరిగొండ ధర్మనామాత్యుడు' చిత్రభారతమను ప్రబంధమును రచించి, 'ఎనుములపల్లి (నిమ్మలపల్లి యని కొందరు) పెద్దనామాత్యున' కంకిత మొసంగెను. ఈయన 'చిత్తాంబుఖాను, చిత్తాపుఖాను, సీతాబుఖాన్' షితాబుఖాన్ అను పేరప్రఖ్యాతిగాంచిన 'సీతాపతిరాజు' మంత్రిగా గాన్పించుచున్నారు. ఈ రాజు 'గజపతి సామంతుడు'. 'గోల్కొండ' రాజ్యస్థాపకుడైన 'సుల్తాన్ కులికుతుబ్ షా' క్రీ. శ. 1512 లో స్వతంత్రుడై, ప్రతాప రుద్రగజపతితోను, శ్రీకృష్ణదేవరాయలతోను, ఓరుగలు నాక్రమించిన 'సీతాపతిరాజు'తోను పలు యుద్ధముల నొనర్చెను. మూడుసార్లు సీతాపతిరాజు కులికుతుబ్ షాల మధ్య యుద్ధములు జరిగెను. 'సీతాపతిరాజు నోడించి, ఆయన క్రిందనున్న 'బిలంకొండ' మున్నగు అనేక దుర్గములు స్వాధీనపరచుకొనెను. సితాపతిరాజు క్రీ శ 1516-17 ప్రాంతముల రాయలుదండయాత్రకు వచ్చినపుడు, ఆయనచేనోడించబడి, రాయల సార్వభౌమత్వము నంగీకరించెను. 'కులి కుతుబ్ షా' క్రీ. శ. 1543 నవంబరు 21 వ తేదీన మరణించెను.

పెద్దనామాత్యుడే కాకుండ, ఈయన తమ్ముడు సింగరాజు కూడ 'చిత్తాంబుఖాన్' అనుగ్రహము సంపాదించె

వని, చిత్రభారతము తెల్పుచున్నది. 'తపతీసంవరణోపాఖ్యా
మును' బట్టి 'ఇబ్రహీం' తండ్రియగు 'కులీకుతుబ్ షా'
చిత్తాపుఖానును జయించి గోదావరిని దాట బంపెనని,
ఆయన క్రిందనున్న 'కంబముమెట్టు' గ్రామమును గైకొనెనని
తెలియుచున్నది. కనుక 'సీతాపతిరాజు' క్రీ.శ. 1470 ప్రాంత
మున జన్మించి, క్రీ శ. 1620 ప్రాంతమువరకు జీవించియుండ
వచ్చును. చిత్రభారత కృతిపతియగు ఎనుములపల్లి పెద్దనా
మాత్యుని తండ్రి, పెదతండ్రియగు మాదయనారయలకు
'కందాళయప్ప' గురువని 'చిత్రభారతమును' బట్టి తేలుచున్నది.
"కందాళప్ప గురున్ వివేకనిధిలోకఖ్యాతు వర్ణించుచున్"
(36 ప.)

క॥ ఆదేశిక పద కమలము
లాదరమున హృదయవీధి ననవరతంబున్
మోదమున నిల్పి శ్రీలల
నాధవుని గొలుతురు నారనయు మాదనయున్. (37ప.)

చిత్రభారతమునకు టీక వ్రాయుచు, ఓలేటి వేంకట రామ
శాస్త్రిగారిట్లు వ్రాసిరి. "ఈ పద్యముల బట్టి ఈ చిత్రభారత
కృతిపతియు, పాండురంగ మాహాత్మ్య కృతిపతి కాలములోని
వాడయిన ట్లేగురు శిష్యత్వమువలన దేటపడుచున్నందున,
ఈ 'ధర్మకవి' యించుమించుగా తెనాలి రామకృష్ణకవి
కాలమువాడే. కందాళ అప్పలాచార్యులుగారు, చిత్రభారత
కృతిపతి తండ్రికి గురువైనందున, ధర్మకవి రామకృష్ణకవికి
గొన్ని సంవత్సరములు తరువాత నుండిన నుండవచ్చును''.

పైన చెప్పబడినగురువు 'కందాళ యప్పయే' కాని శేషయ్య గారు చెప్పినట్లు 'కందాళ యప్పలాచార్యులు' కాదు. సారంగు తమ్మయ్యకు కూడ ఈయనే గురువని నేను వెనుక వ్రాసితిని. కనుక 'చితాపుఖాను' అనుపేరు గల 'సీతాపతి రాజు' చిత్రభారత కృతిపతి, సీతాపతిరాజు మంత్రియగు 'ఎనుములపల్లి పెద్దనామాత్యుడు', కృతికర్త 'చరిగొండ ధర్మనామాత్యుడు' కందాళప్ప, ఈయన శిష్యులు ధర్మన తండ్రి, పెదతండ్రియగు మాదయ నారయలు క్రీ. శ. 1510 ప్రాంతమున గలరని చెప్పవచ్చును. శాసనములు, కావ్యములు, కైఫీయతులు మున్నగువానిని బట్టి ఈక్రింది విషయములు తేలుచున్నవి.

క్రీ. శ. 1470–1520 చితాబుఖాను జనన మరణములు.

క్రీ. శ. 1503–1512 చితాబుఖాను ఒరంగల్లును జయించి, శాసనము వేయించుట. – 9 ఏండ్లుపాలన ఈ కాలముననే మంత్రి పెద్దనామామాత్యుడు చిత్రభారతకృతికి కృతిపతి యగుట.– ఇందు ఓరుగల్లును గూర్చిన పద్యములు గలవు.

క్రీ. శ. 1512–'43 తొలి గోల్కొండనవాబు 'కులికుతుబ్ షా' పాలన–ఈ నవాబు చితాపుఖానును ఓరుగల్లునుండి క్రీ. శ. 1512 ప్రాంతములో బారదోలియుండవచ్చును. చితాపుఖాను గజపతి రాజుల సామంతుడు.

క్రీ. శ. 1512-1520 కులి కుతుబ్ షాకు చితాపుఖానుకు మూడు సార్లు యుద్ధములు జరిగెను. కులీ,కంభము మెట్టు లాగుకొని చితాపుఖానును గోదావరినది దాటబంపెను. ఈయన గజపతి రాజుల సామంతుడుగా, గోదావరి నుండి సింహాద్రి వరకుగల మన్యపు సీమకు ప్రభువై రాయల నెదిర్చెను. తరువాత 'అవసరాల పెద్దిరాజు, కుతుబ్ షా సైనికులుగలసి మన్యములో చితాపుఖానును క్రీ. శ. 1520 ప్రాంతములో వధించిరి.

క్రీ. శ. 1450-1510 ఎనుములపల్లి మాదయ, నారయల కాలము.

క్రీ. శ. 1503-1510 కందాళయప్ప వద్ద పైవారి వైష్ణవమత స్వీకారము.

క్రీ. శ. 1490-1590 కందాళయప్ప కాలము.

ఈ తిథి క్రమపట్టిక నా యూహతో నిర్ణయించబడినది.

చరిగొండ ధర్మన తన కృతిలో ఏకశిలానగర ప్రభువగు 'మాన భూపాలచిత్తాంబు ఖానఘనుడు, (13) మానధనుడైన చిత్తాంబుఖానఘనుడు' అని పేర్కొనెను. ఇంకను 'మాదవిభు తిమ్మామాత్యు ముఖ్యుండు పాంచాలీశ్వర ప్రాంగణస్థలిఁ గట్టించె, సువర్ణకుంభ విలసత్సౌధంబు నోర్గంటిలోన్". అని

ఓరుగల్లును బేర్కొనుటచేత ఓరుగల్లులో సీతాపతిరాజు రాజ్యమేలుచుండగానే, ఈయన మంత్రి కీకృతిని 'ధర్మనకవి' అంకిత మొసంగెనని తెలిసికొన వచ్చును. 'ఒరంగల్లు'లోని శాసనమునుబట్టి చూడగా, క్రీ. శ. '15 3-1512 మధ్య కాలములో మంత్రి 'పెద్దనామాత్యుడు' చిత్రభారత కృతికి, కృతిపతియగుట జరిగియుండవచ్చును.

కైఫీయతులలో 'ఇబ్రహీం పాదుషా' (1550-1580) సైన్యములు, చితాప్ ఖాను మీాదకు వచ్చెనని, క్రీ.శ. 1573న 'వేమగిరి కోటస్వాధీనమాయెనని కలదు కాని ఈ పాదుషా కాలమునాటికి 'చితాపుఖాను' మరణించి యుండుటచేత నీ వ్రాతలు సరిలేవని చెప్పవచ్చును. శాసనములకు, సమ కాలీన రచనలకు సరిపోయినపుడే కైఫీయతులప్రామాణ్యము. ఇంతశ్రమ 'కందాళప్ప' ఎవరని తేల్చుటకే. శేషయ్యగారు మాదయ నారయుల గురువు కందాళయప్ప తాతయని, సారంగు తమ్మయ్య, విరూరి వేదాద్రియొక్క గురువు, మనుమ డని,ఇద్దరు కందాళయప్పలు గలరని, ఒకరు కందాళయప్పలా చార్యులని, రెండవవారు కందాళయప్పయని వ్రాసిరి. మొదటివారు వ్యాకరణ శాస్త్రవేత్త. రెండవవారు గురు వర్యులు. రామానుజులవారు 120 ఏండ్లు జీవించినట్లు, కందాళయప్ప దాదాపు 100 ఏండ్లు జీవించి యుండవచ్చని, మాదయ, నారయులకు తన 20 వ ఏట వైష్ణవమత దీక్ష నొసంగియుండవచ్చని, సారంగు తమ్మయ్యకు, విరూరి వేదాద్రకి క్రీ. శ. 1570 ప్రాంతమున దీక్ష నిచ్చియుండవచ్చని

ఊహించవచ్చును. కందాళప్పను గూర్చి మూడు చోట్ల సిట్లున్నది.

(1) ''సారసాహిత్య సర్వస్వ శయ్య నేటి, యాశవందారు కందాళయప్పగారు (77)
తత్తాదృగ్విభవ ప్రభావ:ధి గందాళప్పగారిన్ దయాయత్త
స్వాంతు। రామకృష్ణకవి పాండురంగమాహాత్మ్యము
(2) "వందారుదాసజనతా మద్గురు గందాళప్పల గురున్ఙగద్గితు
గొల్తున్. సారంగు తమ్మయ్య - వైజయంతీ విలాసము.
(3) వందారు - గందాళప్ప గురున్ వివేకనిధి లోకఖ్యాతు వర్ణించుచున్.

చరిగొండ ధర్మనామాత్యుడు - చిత్రభారతము. మూడుచోట్ల 'వందారు' అని కలదు. వైష్ణవ సాంప్రదాయములోని 'వడహల్' తెగకు అర్థమా! మూడుచోట్ల 'కందాళయప్ప' కందాళప్పల గురు, కందాళప్పగురు' అని కలదు ఈ మూటిలోను గురువు ఒకడేనని చెప్పవచ్చును. ఈ 'కందాళప్ప' శ్రీ రామానుజుల వారివలె పేరుగడించి, ఒక శతాబ్ద కాలము జీవించి దక్షిణదేశమంత పర్యటించి. పలువురకు వైష్ణవమతదీక్ష నొసంగినట్లు కాన్పించుచున్నది. కనుక కందాళయప్ప యౌవనములో మాదయ, నారయలకు. వృద్ధావస్థలో సారంగు తమ్మయ్యకు, విరూరి వేదాద్రిశౌరికి, గురూపదేశ మొసంగి యుండవచ్చును. ఇంకను 'కందాళప్ప' పేరుతో నున్న శాసనములు క్రీ. శ. 1540-45 మధ్యకాలములో గలవని తిరుపతి శాసనములబట్టి శేషయ్యగారు వ్రాసి

యున్నారు. క్రీ. శ. 1542 పరాభవ సం.లో గండికోట ప్రభువు, కందాళ అప్పలాచార్యులకు భూదానమిచ్చెనని, శ్రీ మానవల్లి రామకృష్ణకవికూడ పేర్కొనెను. ఆకాలము, ఈ గురువుగారి ప్రారంభదశ, అంతిమదశ కాకుండా మధ్య దశగా గాన్పించుచున్నది. నేను వేసిన తిథి క్రమపట్టికను జూచి ఆంధ్ర పండితులు, విద్వాంసులు సత్యాసత్య నిర్ణయమును జేయుదురని నమ్ముచున్నాను. కేవలము, చాటువులు, కథలనుబట్టి చరిత్రను లిఖించలేము.

ఇంకను విద్వాన్ డి. రామమూర్తిగారి నిర్ణయము కూడ సరిగానే కాన్పించినది(1926 మార్చి భారతి.) "పట్టమేనుంగు శ్రీరంగపతికి" అను పద్యమే కృతిభర్త గురువగు కందాళ అప్పలాచార్యులు క్రీ. శ. 1574-1585 వరకు జంద్రగిరిలో రాజ్యముచేసిన శ్రీరంగరాయలకుఁ బ్రధానుడు లేక ముఖ్యుడు లేక గురువునై యుండెడివాడని విశదీకరించుచున్నది. కాన నాతని శిష్యుడైన వేదాద్రియు, నాతనికిఁ గృతియిచ్చిన రామకృష్ణకవియు నాకాలపువారే యనఁదగును. మఱియు వైష్ణవులక్కాలమున రాజగురువులుగా నుండుట సుప్రసిద్ధమగుటచేతను, పైని నిరూపించినకాలము నకియ్యది బాధకముగాకుండుటచేతను నీ గ్రంథము వసుచరిత్ర కృతిభర్తయగు తిరుమల దేవరాయలకుఁ గుమారుడగు శ్రీరంగరాయల కాలములో రచింపఁబడిన దనుటకు గాని, రామకృష్ణకవి యక్కాలమున నుండెననుటకుఁగాని సందేహము లేదని తోఁచుచున్నది.'

మఱియు

కం॥ శ్రీరంగరాజసేవా
పారంగత హృదయ! కమల భవవంశ పయః
పారావార సుధాకర!
మారసమానావతార! మాదయ పెద్దా!

శా॥ కందాళప్పగురున్ వివేకనిధిలోకఖ్యాతు వర్ణించుచున్.

కం॥ ఆదేశిక పదకమలము
లాదరమున హృదయవీధి ననవరతంబున్
మోదమున నిలిపి శ్రీలల
నాథవుని గొలుతురు నారనయు మాదనయున్.

అను చిత్రభారత పద్యములవలన, జిత్రభారత కృతిభర్తయగు 'నిమ్మలపల్లి పెద్దనామాత్యుడు' శ్రీరంగరాయల కాలములో నున్నట్లును నాతని తండ్రియుఁ బెదతండ్రియుఁ గందాళప్పయ గురువునే కొల్చుచున్నట్లును విశదమగు చుండుటంజేసి కందాళప్ప లాచార్యులు శ్రీరంగ రాయల కాలములో నున్నట్లు దృఢముగాఁ జెప్పనోపును. కాన నాయప్పలాచార్యులే పాండురంగ మాహాత్మ్యకృతి భర్తయగు విరూరి వేదాద్రికిని గురువగుటంజేసి ఈ గ్రంథము శ్రీరంగరాయల కాలములో రచింపఁబడిన దనుటకును వసుచరిత్రమునకుఁ దరువాత రచింపఁబడిన దనుటకునుసందేహాము లేదు." ఇది 1 వ శ్రీరంగరాయల కాలము (1574–1585).

కందాళ యప్పలాచార్యు లనుటకు బదులు 'కందాళయప్ప' యనుటయే సమంజసము. చాటువునుబట్టి కందాళ

అప్పలాచార్యులు వ్యాకరణశాస్త్రములో బ్రవీణుడుగా గాన్పించుచున్నాడు. ఆయన శిష్యుడిట్లు చెప్పెనట. "అపశబ్ద భయంనాస్తి అప్పలాచార్య సన్నిధౌ." అప్పలాచార్యులు గారు ఎంతటి అపశబ్దమును వాడిన దానిని సుశబ్దము చేయ గలడని," ఆశిష్యుని అభిప్రాయము. రామలింగకవి అంతట యిట్లనెను. "అనాచార భయంనాస్తి, తిష్టన్మూత్రస్య సన్నిధౌ." అనగా 'అప్పలాచార్యుని సన్నిధిలో నపశబ్ద భయములేదు; మూత్రవిసర్జన సలుపువాని సన్నిధిలోగూడ అనాచార భయములేదు;' ఈవిధముగా వికటకవి ప్రజలను నవ్వించుచుండెను. ఈ కందాళ యప్పలాచార్యులు కృష్ణ రాయుల కాలములోనివారు. ఈయన వైష్ణవగురువై దేశ పర్యటన చేసి, శిష్యులను, సంపాదించుకొన్న ఆధారములు లేవు; కాని 'కందాళప్ప' గురువై శిష్యులను సంపాదించు కొన్న ఆధారములు లభ్యమైనవి; కాన కందాళ యప్పయే గురువు. మొదటి పద్యములోని 'శ్రీరంగరాజు' దేవుడని శేషయ్యగా రభిప్రాయపడిరి: కాని ఆయన క్రీ శ. 1574–1585 వరకు పాలించిన జీర్ణకర్ణాట రాజ్యప్రభువు. 'ఎనుములపల్లి పెద్ద నామాత్యుడు, 'సీతాపతిరాజు' చనిపోయినతర్వాత మంత్రి త్వము పోవుటచేత, తిరుమలరాయల కుమారుడు యువరాజు అయిన 'శ్రీరంగరాయల' నాశ్రయించుటకు పెనుగొండ కేగియుండవచ్చును. ఈ విధముగాను, కందాళ యప్ప' గురువు ద్వారాను, శ్రీరంగ రాజుకు పెద్దనామాత్యు నికి ప్రభుసేవక సంబంధ మేర్పడవచ్చును. ఈ విధముగా శ్రీరంగరాజు, కందాళప్ప, పెద్దనామాత్యుడు, విరూరి

వేదాద్రి, రామకృష్ణకవి సమకాలీనులు; క్రీ. శ. 1560 ప్రాంతపు వారగుచున్నారు.

ఇబ్రహీం కుతుబ్‌షా (క్రీ. శ. 1550–1587) కుమారుడైన 'ఫజల్ ఖాన్' జీర్ణ కర్ణాటరాజు 1 వ శ్రీరంగరాయలకు గోల్కొండ నవాబునకు సంధి చేసినట్లు కూడ తెలియుచున్నదని పండితులు వ్రాసిరి. ("పెనుఘాజులతో సిరంగరాయని కడకేగి మాటల నయాయనఁ దేరిచి తెచ్చి") తాళికోట యుద్ధానంతరము తిరుమలదేవరాయలు సదాశివరాయలతో బాటు పెనుగొండకు బోయెను. తిరుమలదేవరాయలు, ఈయన కొమరుడు శ్రీరంగరాయలు జీర్ణకర్ణాటరాజ్య పునరుద్ధారులైరి. నరపతివిజయములో నిట్లున్నదని కుందూరు ఈశ్వరదత్తుగారు వ్రాసిరి.

గీ। జీర్ణకర్ణాట భూపునర్జీవకుండు
రమ్యగుణశాలి శ్రీరంగరాయమౌళి.

తాళికోటయుద్ధమునాటికి రామరాయలు, తిరుమలరాయలు వృద్ధులు. కనుక శ్రీరంగరాయలు క్రీ. శ. 1520 ప్రాంతములో జన్మించి యుండవచ్చును. క్రీ. శ. 1540 నుండి ఈయన తండ్రితో బాటు పాలనలో చేతులు గలిపినట్లు తోచుచున్నది. కనుక 1540 తర్వాత పెద్దనామాత్యు డీయనను గలసికొని యుండవచ్చు నని ఊహింపనచ్చును తరువాత వేంకటపతిరాయలు చంద్రగిరిలోనుండి పాలించెను.

4. "ఇంతియకాక లోపాముద్రాగస్త్యులు విరూపాక్షదేవుని సేవించిరని వర్ణించియు నచ్చోనుండు సుప్రసిద్ధ పట్టణ

రాజమగు విద్యానగరమును వర్ణింపకుండుటంబట్టి చూడ, నీ ప్రబంధము క్రీ. శ. 1565 తాళికోట యుద్ధానంతరము రచింపఁబడి యుండునని తోఁచుచున్నది. లేనిచో నచ్చో నుండు ననేకస్థలముల వర్ణించిన యీ మహాకవి సుప్రసిద్ధ మహాపట్టణ నుండెనని, యొక్క వాక్యములోనైనఁ జెప్పి యుండఁడా ? కాన నీ గ్రంథ నిర్మాణ కాలమునకు విజయ నగరము తురుష్కులచే విధ్వస్తమయ్యెనని యూహింపవలసి యున్నది. మీఁద నిరూపింపబడిన రామకృష్ణ కవికాలము కీయ్యది బాధకము గాకుండుటచే నట్లూహించుట యుచిత మేయని తోఁచుచున్నది." ("విద్వాన్ శ్రీ డి. రామమూర్తి) వీరియూహ సరియైనదేయని నేను భావించుచున్నాను. తాళి కోట యుద్ధానంతర మీకృతి రచన జరుగుటచేత ఈకృతి రచన క్రీ. శ. 1572 ప్రాంతమున జరిగియుండవలెను. జీర్ణ కర్ణాటరాజ్య పాలకుడు శ్రీరంగరాయలు (1574-1585) తర్వాత వేంకటపతిరాయలు (1586–1614) పాలించిరి. ఆ కాలమున రామకృష్ణ కవివృద్ధుడై జీవించియుండ వచ్చును.

5. రామకృష్ణుని గురువు, 'భట్టరు చిక్కాచార్యులను, వైష్ణవుడు. కామందక కావ్యమును కృతిపొందిన వేంకటాద్రికి కూడ ఈయనగురువు. పాండురంగ మాహాత్మ్యములో తన గురువునుగూర్చి రామకృష్ణుడిట్లు సత్కవి ప్రశంసాదికములోఁ జేర్కొనుచున్నాడు.

క॥ వాక్కాంతాశ్రయు భట్టరు
చిక్కాచార్యుల మహాత్ము శ్రీ గురుమూర్తిన్

నిక్కపు భక్తి భజించెద
నిక్కావ్య కళా కలాప మీడేఱుటకున్. (17)

ఇంకను 'రామకృష్ణకవి' అల్లుడు 'లింగమగుంట రామకవి'' ఈయన తమ్ముడైన 'తిమ్మకవి', కామందకమను కావ్యమును రచించిన 'వేంకట రామకృష్ణకవులు, వేంకటాద్రి, భట్టరు చిక్కాచార్యులకు శిష్యులని ఈ పద్యము వలన దెలియుచున్నదని కవి చరిత్రలేఖకులు, శేషయ్యగారు వ్రాసిరి.

కం॥ గురు రాయ పట్ట భద్రుని
నరహరు శ్రీరంగ నాయకాంశ భవున్ భ
ట్టరు చిక్కాచార్యుల మ
ద్గురులఁ దలంచి యడుగులకు నతుల్ గావింతున్.
(రామకవి)

సీ॥ శ్రీ వైష్ణవహితుడ జిక్కయ భట్టరు శిష్యుడ.
(లింగమకుంట తిమ్మకవి)

కం॥ శ్రీ చంచద్భట్టరు చి
క్కాచార్యవర్య శిష్య! యతులిత శౌర్య
ప్రాచుర్యధుర్య గుణ ర
త్నాచల! భయలలిత ధైర్య నయతత్వ నిధీ! ॥

నయవినయనిధీ అని పాఠాంతరము. (కామందకము) – వేంకట రామకృష్ణకవులు తమ 'కామందక' రచనాకాలమిట్లు వ్రాసిరని శేషయ్యగా రుదాహరించిరి.

మ॥ రమణీయంబుగ శాలివాహన శకవర్షంబుల్ గతంబై సహ
స్రము నేనూఱును నాఱునై వెలయుగా బ్రాఢిం దెనింగించిరా
రమహిం దిమ్మయ వేంకటాద్రివిభుపేరన్ వేడ్క గామందకీ
యము శ్రీవేంకటరామకృష్ణులు స్వభానవ్వబ్దంబునన్
రూఢిగన్.

ఈ రచనాకాలము క్రీ. శ. 1584 అయినదని శేషయ్యగారు ఇతర చరిత్రకారులు వ్రాసినది. (శా. శ. 1506 స్వభాను.) సత్యముగానేయున్నది. కనుక ఒకే గురువగు భట్టరు చిక్కాచార్యుల'వద్ద ఉపదేశముపొందిన 'వేంకటాద్రి' రామకృష్ణ కవి, ఈయన అల్లుడు 'లింగముగుంట రామకవి, ఈయన తమ్ముడు తిమ్మకవి సమకాలీనులని, క్రీ. శ. 1584 వసంవత్సర ప్రాంతమున గలరని నిశ్చయింపవచ్చును. ఇంకను ఈ 'వేంకటాద్రి' మేనమామయే 'పెదసంగభూపాలుడని' అందరు అంగీకరించినదే. 'పెదతిమ్మరాజు,' 'గురవరాజు' కుమార్తెను పెండ్లాడెను. ఈ తిమ్మరాజు కుమారుడే 'కామందక కృతి భర్త 'వేంకటాద్రి'. తిమ్మరాజు, పెదసంగరాజు తండ్రియైన 'గురవరాజున' కల్లుడైయున్నాడు. ఈవంశవృక్షమిట్లుండును.

మంగయ గురవరాజు

1 పెదసంగరాజు

2 కూతురు - భర్త కొండ్రాజు పెద
పాపమాంబ తిమ్మరాజు

వేంకటాద్రి (ఎఱ్ఱపాలెము పాలకుడు)

అయ్యలరాజు - అయ్యల భాస్కర కవుల గూర్చి వ్రాయుచు శ్రీ వీరేశలింగమిటుల వ్రాసెను. (ఆ. క. చ. తృతీయ భాగము) "కవు లీ గ్రంథమును కొండ్రాజు పెద తిమ్మరాజునకు బుత్రుడును, మంగయ గుర్వరాజునకు దౌహిత్రుడు నయిన వేంకటరాజున కంకితము చేసిరి. ఈ వేంకటరాజు కర్నూలు మండలములోని దొఱ్ఱ పాలెమునకుఁ బాలకుడు. అహోబలక్షేత్ర ధర్మకర్త అగుటచేత కవుల బిలిపించి, రెట్టమతము వ్రాయ ప్రార్థించెను. - ఈ పుస్తక మును బట్టి ఈ కవుల కాలమును నిర్ణయించుటకు మాత్రమే కాక తెనాలి రామకృష్ణుని కాలమును గనుగొనుటకు సహి తము కొంత యాధారము కానవచ్చు చున్నది." పైవిధ ముగా రామకృష్ణ కవినాథుని కాలనిర్ణయము చేయవచ్చును. తెనాలి కవులు అను శీర్షికలో శ్రీ మానవల్లి రామకృష్ణ కవికూడ (1814 ఆంధ్రఉగాది సంచిక) అహోబల శాసన కాలముకూడ క్రీ. శ. 1584 అగునని, ఈ కాలమున వేంకట రాజునకు మేనమామయగు పెదసంగభూపతి 20 ఏండ్ల పూర్వము అని, పాండురంగ కృతి రచనాకాలము క్రీ. శ. 1564 అగునని, హరిలీలా విలాసము తర్వాతదని వ్రాసిరి. శ్రీ మానవల్లి రామకృష్ణకవి, శేషము తిమ్మకవి తన 'అంబ రీష చరిత్రములో' వ్రాసిన గురు పరంపర నుదాహరించెను.

భట్ట పరాశరుడు

|

చిక్కభట్టు - (రామకృష్ణుని గురువు)

|

రంగనాథ దేశికుడు - (ధర్మన గురువు)

|

చిక్కభట్టు

|

రంగనాథుడు

'వేంకటాద్రి' రామకృష్ణ కవినాథుని వలె, చిక్కభట్టు శిష్యుడు. కనుక ఉభయులు సమకాలీనులు. క్రీ. శ. 1584 ప్రాంతపు వారని చెప్పవచ్చును.

ఇంకను మరికొన్ని శాసనములు వీరికి సంబంధించినవి కాన్పించినవి. 'గురవరాజు' యొక్క ఐదవ కుమారుడగు 'బసవ నరేంద్రునికి' 'గంగాధర రాజదేవ చోడ మహారాజను' సూనుడు గలడని, ఆయన 'అనిమెల సంగమేశ్వరునికి' కొంత భూదానము చేసి శా. శ. 1504 న (క్రీ. శ. 1582) ఒక శాసనము వ్రాయించెనని, శేషయ్యగా రుదాహరించిరి. ఇంకను క్రీ. శ. 1545 వ సంవత్సరమున 'గురవరాజు' రెండవకుమారుడైన చిన సంగరాజు వ్రాయించిన శాసనమొకటి లభ్యమైనదని నే. వేంకట రమణయ్యగారు. వ్రాసిరట. శకసంవత్సరము చెరిగి పోయిన ఇంకొక శాసనములో ప్రమాది సంవత్సరమని ఉండుటబట్టి అది క్రీ. శ. 1579 అగుట నిశ్చయము. శేషయ్య

గారు ఇది క్రీ. శ. 1519 అగునని వ్రాసిరి. కాని సోదరుడగు 'గంగాధరరాజు' శాసనమునుబట్టి (1582) ఇది క్రీ. శ. 1579 అగుట ఖాయము. పైవారు పెద సంగరాజుకు సోదరులు; వేంకటాద్రికి మేనమామలై యున్నారు. కనుక వేంకటాద్రి క్రీ. శ. 1580 ప్రాంతమున గలడని, ఈయనతో బాటు రామకృష్ణకవి, 'భట్టరు చిక్కాచార్యుల వద్ద వైష్ణవ మంత్రోపదేశము పొందిన వాడగుటచేత, ఈయనకూడ పైకాలమున నుండెనని నిశ్చయముగా జెప్పవచ్చును.

6. కృష్ణరాయలు క్రీ. శ. 1515-6-23 న కొండవీడు దుర్గమును జయించి, తిమ్మరుసుమంత్రి కప్పగించగా, నాయన తన మేనల్లుడగు నాదెళ్ల అప్పామాత్యుని వినుకొండ, దుర్గి, అమరావతి అనువాని కధిపతి చేసెను. అప్పామాత్యుని తమ్ముడగు "గోపామాత్యుని" కొండవీడుకధిపతి చేసెను. ఉభయులు మేనల్లుండ్రు; ఉభయులకు "తిమ్మరుసు" తన కుమార్తెలనిచ్చి వివాహము చేసెనని పండితులు వ్రాసిరి. ఈ "నాదెళ్ల గోపమంత్రి" కొండవీడును క్రీ. శ. 1515-33 వరకు పాలించినట్లు కాన్పించుచున్నది. పెద్దవాడైన "నాదెళ్ల అప్పామాత్యుని" మునిమనుమరాలు 'లక్ష్మమ్మ' రామకృష్ణుని జననియని తెలియుచున్నదని శ్రీ చాగంటి శేషయ్య తన కవితరంగిణిలో నుల్లేఖించెను. క్రీ. శ. 1515 నాటికి 'అప్పామాత్యునికి' 45 ఏండ్లున్నను, మనుమరాలు గల్గి యుండవచ్చును. మునిమనుమరాలు గల్గుటకు మరి 15 ఏండ్లు పట్టియుండవచ్చును. అనగా క్రీ. శ. 1530 నాటికి రామ

కృష్ణుని జనని జన్మించియుండవలెను. ఆమెకు 13 వ ఏట వివాహమై, సంతానము గల్గుటకు, మరి ఏడువర్షములుపట్టిన క్రీ. శ 1550 నాటికి రామకృష్ణుడు జన్మించియుండవలెను. ఇది అనుమానాస్పదము. శేషయ్యగారు ఈ సంబంధము నెందుండి గ్రహించిరో తెలియకున్నది.

7. పాండురంగమాహాత్మ్యములోని ఈ క్రింది చరణములనుబట్టి, వసుచరిత్ర, ఆముక్తమాల్యదల రచనల అనంతరము ఇది వ్రాయబడియుండును.

"గిరికానుమక్త బుద్ధినుపరిచరునింబోలు." (ఆ 4-ప 242)
"గురుభీతమతికి నాముక్తమాల్యదకు నెనయగుచున్.
(ఆ 4-ప 244)

గిరిక వసుచరిత్రలోని గిరికాకన్య. ఆముక్తమాల్యద రాయల దండయాత్రల అనంతరము అనగా క్రీ. శ. 1521-25 మధ్య కాలములో, రాయలకు మనశ్శాంతిగా నున్నపుడు రచింపబడి యుండును. వసుచరిత్ర తిరుమల దేవరాయల కంకితమొసంగబడుటచేత, ఇందలి చారిత్రక సంఘటనములు క్రీ. శ. 1570 వరకు ఉండుటచేత, ఈ కావ్యము క్రీ. శ. 1571-'72లో రచింపబడుట నిక్కువము; క్రీ. శ. 1572 లో తిరుమల రాయలు మరణించెను. కనుక 'పాండురంగమాహాత్మ్యము' క్రీ. శ. 1572 ప్రాంతమున రచింపబడియుండును. ఇంకను 'రామకృష్ణాఖ్యజామాత' నని చెప్పుకొన్న "లింగమకుంట రామకవి," ఈయన తమ్ముడు "తిమ్మకవి", రామకృష్ణకవి

వలెనే, భట్టరు చిక్కాచార్యుని శిష్యుడు. తిమ్మకవి కాలనిర్ణయము చేయుచు శ్రీ వీరేశలింగముగారు ఇట్లు వ్రాసిరి. "రామకృష్ణునితోడి సమకాలీనుడగుటచేత, లింగమకుంట తిమ్మకవి 1620 సంవత్సర ప్రాంతముల యందున్నవాడు. ఇతడు వృద్ధదశలోఁ గాకుసూరి యప్పకవి కాలములో సహిత ముండి యుండవచ్చును." ఈ అభిప్రాయముతో శేషయ్యగారి వంటి పండితులు ఏకీభవించకపోయిన, మేము ఏకీభవించెదము. పై ముగ్గురికి గురువైన 'చిక్కరు భట్టాచార్యులు క్రీ. శ 1600 ప్రాంతమున నున్నట్లు ఊహించవచ్చును. తిమ్మకవి, ఈయన అన్న 'రామకవి' [క్రీ]. శ. 1620 ప్రాంతమున, మామ రామకృష్ణుడు క్రీ. శ. 1580 ప్రాంతమున నుండవచ్చును. వీరేశలింగముగారిచ్చిన కాలనిర్ణయము సరిగానే యున్నదని తలంచుచున్నాను. దాదాపు 80 ఏండ్ల క్రిందట, చారిత్రిక సామగ్రి సరిగా లేనికాలమున నీ సూక్ష్మగ్రాహి ఇట్టి నిర్ణయముల జేసెను. ఇంకను ఆ కాలములో భట్టరు చిక్కాచార్యులు, కందాళప్ప, తాతాచార్యులు మున్నగువారి పేర్లు పలుతావుల తగిలినవి. పులివర్రు కైఫీయతులో (Vol 14 11) తొండమాను చక్రవర్తి, శ్రీరంగరాజ భట్టరు పేర్లు వ్రాయబడినవి. ఈయన వంశీకులు 'బుచ్చి భట్టరు వరఫు రఘునాథ భట్టరు' ఆయన కుమారుడు వేంకట నరసింహ భట్టరు అయ్యవార్లంగారు. 'చెంగల్వ కాళకవి' రచించిన 'రాజగోపాల విలాసము' బట్టి క్రీ శ. 1633 వ సం॥ న 'విజయరాఘవ రాయలు' శ్రీ రంగరాజకభట్టరుతో ఆంధ్ర దేశమువచ్చి, కృష్ణలో స్నానము చేసినట్లు

తెలియును. కనుక ఈ భట్టరులు 'వైష్ణవ గురువులని చెప్ప వచ్చును. వీరందరికి ఏదియో సంబంధము గలదు.

8. 'పాండురంగమాహాత్మ్య' కృతిభర్త విరూరి వేదాద్రి. ఈయనవద్ద ధనము సమృద్ధిగా లేదని, కేవలము మైత్రివలననే రామకృష్ణ డీకృతి యొసంగెనని, కొందరాంధ్ర పండితులు వ్రాసినారు. నాకిది గొప్పసందేహముగా నున్నది. విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగము కృతినిబట్టి కృష్ణ రాయ లీయనకు తెనాల్యగ్రహార మిచ్చెనని తెలియుచున్నది. 'ఇది యాదిపురాణాది సద్గ్రంథకార కృష్ణరాయదత్త తెనాల్య గ్రహార'యని యున్నది. ఇక 'పాండురంగమాహాత్మ్యము'లోని సీసపద్యము తర్వాత, తేటగీతలో నిట్లున్నది.

తే॥ గీ॥ ఆంధ్రభూమీ కుచాగ్రహారాభమైన
శ్రీ తెనాల్యగ్రహార నిర్ణేత వగ్ర
శాఖశా కోకిలమవీవు సరసకవివి
రమ్య గుణకృష్ణరామయ రామకృష్ణ !

ఈకవి 'విరూరి వేదాద్రిని' గూర్చి పలువిధముల ప్రశంసించెను. ఆయన మంత్రి, విరూరి కరణము, మంగయగురవరాజు కొడుకు 'పెదసంగభూపాలుని' వ్రాయస ప్రవృత్తి. 'నిర్ణేత' యనగా అర్థమేమి? విరూరి వేదాద్రినాథు, వేదాద్రిపతికి, 'వేదాద్రి మంత్రిశేఖరుని మనుచు,' భద్రగుణసీరి విరురి వేదాద్రిశౌరి, పెద్దసంగ భూపాలమణి వ్రాయసప్రవృత్తి, మతిమరున్మంత్రి వేదాద్రిమంత్రివరుడు, మాద్రి మీరు విరూరి వేదాద్రిరాజు, దానధారార్ద్రి మఖల ప్రధాననదుల !

మంత్రిమాత్రుండె వేదాద్రినాథుడు, శ్రీ మద్వేదాద్రి మంత్రి సింహంబునకున్." ఇత్యాది విశేషణముల జూడగా నీయన మామూలు కరణముగా గాన్పించలేదు. బుద్ధియందు బృహస్పతి వంటి వాడని, రాజని, సింహమని, దానవంతుడని ఉండుటచేత, ఈయన అప్పటి రాజుకు సిఫారసు చేయించి గాని, లేక ఇంకోవిధముగా గాని తెనాల్యగ్రహారమునకు నిర్ణేత యగుటకు సహాయపడి యుండవచ్చును. గుంటూరు మండల సర్వస్వాదులందు తెనాల్యగ్రహారమును బొందిన వాడీయనయేయని వ్రాసినారు. శ విజయగద్య ప్రకారము మల్లికార్జున సుతుండు విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగము, కృష్ణరాయలవలన తెనాల్యగ్రహారమును బొందితినని వ్రాసినాడు. గార్లపాటి రామపండితుడు రామలింగేశ్వరుని ఆలయములో బోయిన విగ్రహముల మరల చేయించినట్లు తెనాలి శాసనము, కైఫీయతు తెల్పును.' కాని గార్లపాటి రామపండితుడు 'గార్లపాటి వాస్తవ్యుడు. ఈయన కుమారుడు రామలింగము ఉద్భటారాధ్య చరిత్ర వ్రాసి, కొండవీటి ప్రాంతముననే జీవితయాత్ర గడపెను. ఈయనకు విరూరి వేదాద్రికి సంబంధము తెలియులేదు. తెనాల్యగ్రహారమునకు, ఈయనకుగల సంబంధము తెలియలేదు. రాయలకు ఈయనకుగల సంబంధము నిరూపించుట కాధారములు లేవు. కనుక తెనాలి శాసనము వేయించిన రామ పండితునికి, (క్రీ. శ. 1510) తెనాల్యగ్రహారమును బొందిన విశ్వబ్రాహ్మణుడగు రామలింగనికి (క్రీ.శ. 1462-1526) తరువాత తెనాల్య

గ్రహార నిర్ణేత, తన కులాచార వర్తనప్రకారము వైష్ణవాచారముల ననుసరించునట్టి ఈ భక్తుడు, పాండురంగమాహాత్మ్య కర్త జీవించి యుండవలెను. ఈయన రామపండితుని కుమారుడైనచో క్రీ. శ. 1500 1585 ప్రాంతపు వాడని చెప్పవచ్చును. కాని ఆధారములు మృగ్యము.

9. క్రీ. శ. 1626 (శా. శ. 1548 వ సంవత్సరమున శైవ, వైష్ణవుల తగాదాలు తీర్చుటకు తిరుమల నాయకుని ప్రార్థనపై, అప్పయ్య దీక్షితులు మధుర కేగెనని, లక్ష్మీకుమార తిరుమల తాతాచార్యు లీయన సమకాలీను డని తెలియుచున్నది. కృష్ణరాయల గురువైన 'తాతాచార్యుల'తో రామలింగనికి వాదనలు జరిగియుండవచ్చును. రామకృష్ణకవికి కూడ తాతాచార్యులతో వాదనలు జరిగెనని కొందరు పండితులు వ్రాసిరి. అది సత్యమగుచో రామకృష్ణకవి వాదించినది. 'వేంకటాద్రి (క్రీ. శ. 1586-1614) గురువైన, అప్పయ్యదీక్షితుల సమకాలీనుడయిన 'లక్ష్మీకుమార తిరుమల తాతాచార్యులతో'నని చెప్పవచ్చును. దీనినిబట్టి రామకృష్ణకవి నాథుని కాలము క్రీ. శ. 16 వ శతాబ్దాంతము కావచ్చును. దేవిడి జమీందారు తెనాలిరామకృష్ణ కవిని గూర్చి ఇట్లు వ్రాసెను. (Vol. III - 1378) "ఈయనపేరు తొలుత రామలింగమని యుండెనట, గాని పిదప విష్ణుభక్తుండై రామానుజీయ వైష్ణవమత దీక్షను తిరుమల తాతాచార్య దేశికునివలనఁ బొంది తనపేరు రామకృష్ణుడని మార్చుకొనెననియుం బలమైన ప్రతీతి గలదు." వాదనలు జరిగిన జరగకపోయిన తాతాచార్యులవద్ద ఉపదేశము పొందె

నని పండితులు వ్రాసిరి. ఇది సత్యమగుచో 'లక్ష్మీకుమార తాతాచార్యులు, తన కాలమునాటి రాజగు వేంకటాద్రికి, రామకృష్ణునికి గురూపదేశము చేసి యుండవచ్చును. కనుక 'రామకృష్ణకవి' క్రీ. శ. 1580-1600 ప్రాంతమున జీవించి యుండ వచ్చును. ఈయనయే 'గార్లపాటి రామపండితుని కుమారుడగు 'రామలింగకవి' అయినచో, క్రీ. శ. 1500 ప్రాంతమున జననమొందెనని, క్రీ. శ. 1525 ప్రాంతమున తన ఉద్భటారాధ్య చరిత్రను దేచమంత్రికి కృతి యొసంగి యుండవచ్చునని, తిరుమల తాతాచార్యుల యొద్ద వైష్ణవము స్వీకరించి, తర్వాత క్రీ. శ. 1572 ప్రాంతమున 'పాండురంగ మాహాత్మ్యము' రచించియుండవచ్చునని, ఆఖరు దశలో ఘటికాచల మాహాత్మ్యము రచించి యుండవచ్చునని తోచుచున్నది.

10. ఘటికాచల మాహాత్మ్యమను కృతి తెనాలి రామకృష్ణకవిదని పండితులు వ్రాయుచు ముద్రింపించిరి. ఇందలి అవతారికను 'వేంకటగిరీంద్రుడు, వ్రాసెను. ఈ కృతి 'ఖండోజీకి' అంకిత మివ్వబడెను. ఈయన 'శహాజీమహారాజు' బంధువులలో నొకడును, విచిత్రరాయని కుమారుడునగు 'ఖండోజీరాయడని' తెలియవచ్చుచున్నది. ఈ 'శహాజీ' మహారాష్ట్రుడని క్రీ శ. 1684-1712 వరకు తంజావూరు ప్రాంతమునేలెనని, తెలుగున 20 నాటకముల రచించుటో, లేక కృతిపొందుటో జరిగెనని తెలియుచున్నది. కను ఈయన బంధువైన 'ఖండోజీ' క్రీ. శ. 1700 ప్రాంతపువాడు కావచ్చును. 'ఘటికాచల మాహాత్మ్యము, కృతినందిన

'ఖండోరాయనికే, 'గిరియప్ప' యనుకవి ద్విపదనలచరిత్ర నంకిత మొసంగెనని, నల్గురు ఖండోరాయులు గలరని, ఎవరో తెలియదని, ఒకరు 1600 ప్రాంతమున, మరియొకరు 1684 ప్రాంతమున గలరని, శాసనరీత్యా చెప్పవచ్చునని, శ్రీమానవల్లి రామకృష్ణకవి వ్రాసిరి. సాహిత్యప్రియుడైన 'శహాజీ' బంధు వగుటచేత ఈయనకాలము క్రీ. శ 1700 అగుట నిశ్చ యము. ఈయన కొద్ది ప్రదేశమునకు ప్రభువని, సామంతుడు కావచ్చునని చెప్పవచ్చును. గద్యలో 'సరసకవితాసనాథ తెనాలి రామకృష్ణకవినాథ ప్రణీతము' అని ఉన్నది. పాండు రంగమాహాత్మ్యములోని గద్యలో 'తెనాలి' పేరులేదు. దీనిలో నింకొకచోట 'తెన్నలిరామకృష్ణ' యని యున్నది. ఈ పద్యములు చూడుడు.

(14)

చ॥ భువిని విచిత్రవాక్సరణిఁ బొల్చిన తెన్నలిరామకృష్ణ స
త్కవి కులవజ్రపాణి ఘటికాగిరినాథ మహాచరిత్రమున్
సవరణగా రచించి కృతి సంతతి కన్యక కెన్నయోగ్యుడై
ధవుడొకరుండు లేమికివి తామదిలోన వితాకుజెందుచున్.

తనకీ గ్రంథమును రామకృష్ణకవి పౌత్రుడిచ్చినట్లు 'ఖండోజీ రాయడీ' పద్యమున జెప్పుచున్నాడు.

20 ఉ॥ కావున రామకృష్ణకవికల్పితకావ్య మొకండు దెచ్చి స
ద్భావముతోడ నాకతని పౌత్రుడొసంగె మదంకితంబుగా
నీవిక హారనాయకమణి ప్రతిమానముగా మదీయ వం
శావళి చెప్పి కూర్పుము యశంబు భృశంబుగ సంఘ
టిల్లగన్.

ఈయన తత్పూర్వము కొన్ని కృతులు అంకితము చేసికొన్నట్లు కాన్పించుచున్నది. ఖండోజి యిట్లు చెప్పుచున్నాడు.

గీ॥ ధరణి తొమ్మిది లిబ్బులు దాచుకొన్న
వానికైనను ధనకాంక్ష పోని యట్లు
కృతులు పదివేలు గైకొన్న కీర్తికాముఁ
డైనవానికిఁ జనదు కావ్యాభిలాష.

ఈ గ్రంథమును పౌత్రుఁడొసంగినది సత్యమగుచో, ఖండోజీ కాలనిర్ణయమును బట్టి రెండు తరములు వెనుకకు పోయినచో, క్రీ. శ. 1650 ప్రాంతమున రామకృష్ణకవి ఉన్నట్లు చెప్పవచ్చును. కాని ఆగ్రంథమును దెచ్చినది మనుమడు కాదని, మునిమనుమడు తెచ్చి యుండవచ్చునని కొందరు పండితులు వ్రాసినారు. అట్లయినచో, నాల్గుతరములు వెనుకకు బోయిన క్రీ. శ. 1620 ప్రాంతమగును. ఇంచుమించుగా వీరేశలింగముగారి కాలనిర్ణయమునకు అనగా వేంకటాద్రి కాలమునకు సరిపోవును. పాండురంగ మాహాత్మ్యము లోని గద్యలో తెనాలి లేదు. ఈకృతిలో 'తెన్నలి' పేరున్నది. కవిత్వము భిన్నముగా నుండుటచేత, ఆమనుమడెవరో, ఎన్నాళ్లీ గ్రంథము దాగియుండెనో తెలియకుండుట చేత, ఈ కృతి రామకృష్ణకవి రచితమగునాయని సందేహము గలుగుచున్నది. కవిత్వము భిన్నమని అంగీకరించుచు, కొందరు పండితులిది రామకృష్ణుడు వార్ధక్యములో రచించి యుండవచ్చునని వ్రాసిరి. దీని నింకను విచారించవలసి యున్నది. అవతారికను రామకృష్ణకవి వ్రాయలేదు.

11. సాహిత్య అకాడమీవారు ప్రచురించిన 'ఘటి

కాచలమాహాత్మ్యమునకు' పీఠిక వ్రాయుచు శ్రీ కేతవరపు వేంకటరామకోటి శాస్త్రిగారిట్లు, రామకృష్ణుని కాలనిర్ణయము నుజేసిరి. ఘటికాచల మొకమఠము. ఆ మఠాచార్యులలో దొడ్డయాచార్య నామధేయులు గలరు. చక్రపురి రాఘవాచార్యుడు 'కందాళ దొడ్డయాచార్యు'లకు శిష్యుడు. ఆదొడ్డయాచార్యులు 'అప్పలాచార్యుల' కొడుకట. తండ్రి కొడుకులు కలిసిన శాసనము క్రీ. శ. 1545 నాటిది కలదని, పాండురంగ మాహాత్మ్య కృతిభర్త, వేదాద్రి గురువు కందాళయప్పగారు, కందాళ అప్పలాచార్యులు అని, ఈయనయే దొడ్డయాచార్యుల తండ్రి అప్పలాచార్యులే కావచ్చునని, ఘటికాచల మాహాత్మ్య కృతికి ప్రోత్సాహమీయునిదే కావచ్చునని వ్రాసిరి. రాఘవాచార్యుని నలచరిత్ర రచన క్రీ. శ, 1620 కావచ్చునని సి. పి. బ్రౌను వ్రాసెనట; రాఘవాచార్యులు అప్పటివాడు కావచ్చునని వీరి అభిప్రాయము. కనుక 'కందాళ అప్పలాచార్యులు, ఈయన సూనుడు 'దొడ్డయాచార్యులు, ఈయన శిష్యుడు, నలచరిత్ర కర్త, చక్రపురి రాఘవాచార్యులు, పాండురంగ మాహాత్మ్య కృతిభర్త విరూరి వేదాద్రి, రామకృష్ణ కవినాథుడు క్రీ. శ. 1580 ప్రాంతమున సమకాలీనులై జీవించియుండిరని చెప్పవచ్చును.

## V అష్టదిగ్గజములు

కృష్ణరాయల ఆస్థానములో నష్టదిగ్గజములు గలరని అందరంగీకరించినదే. ఇది వైష్ణవ సాంప్రదాయమట. నవరత్నములు శైవ సాంప్రదాయమా? ఈకవులెవరను విషయ

ములో భిన్నాభిప్రాయమున్నది. ఆ విషయము చర్చించెదము.

1. శాసనములు: — క్రీ. శ. 1528 వసంవత్సరములోని (శా. శ. 1450 సర్వజిత్తు) కడపజిల్లా తిప్పలూరు గ్రామములోని శాసనమునుబట్టి ఆగ్రామము రాయల అష్టదిగ్గజములకు దానమివ్వబడినట్లు తేలుచున్నది. దొమ్మర్లు యిచ్చుపన్ను ఈ గ్రామమున నున్న శివ, విష్ణువుల దేవాలయములో ఆరగింపులకు సమర్పించిరి (క.జీ పుట 521)

2. సాహిత్యము — కృష్ణరాయలకుమార్తె 'మోహనాంగి, మారీచీ పరిణయములో పెద్దన, తిమ్మన, ధూర్జటి మల్లన అని నాల్గు పేర్లనిచ్చి 'మున్నగు అష్టదిగ్గజంబులను కవుల,' అని పేర్కొనెను. ధూర్జటి కృష్ణరాయ విజయము'లో మాదయగారి మల్లన, పెద్దన, ముక్కుతిమ్మన, ఈయన ఆస్థానమునగలరని వ్రాసెను.

3. విద్వాంసులు:— "హెచ్. హీరాస్" "విజయనగర సామ్రాజ్యము"అను ఆంగ్లగ్రంథమున, పెద్దన, తిమ్మన అయ్యలరాజు, ధూర్జటి, మల్లన, పింగళిసూరన్న, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణుడు అనువారి పేర్లొని, కడపటి ముగ్గురు కృష్ణరాయని కాలములో నేకృతిని వ్రాయలేదనెను. ("The last three did not write any work during the time of Krishna Raya") కుందూరి ఈశ్వరదత్తుగారు వీరుగాక 9 కంచుకూరి రుద్రకవి 10 తాళ్ళపాక పెదతిరుమలయ్య, 11 తాళ్ళపాక చిన్నన్న, 12 చింతలపూడి ఎల్లనకవి, 13కుమ్మరి మల్లమ్మ, 14 ఎడపాటి ఎఱ్ఱన, 15 సంకుసాల నృసింహకవి ఆకాలముగాటి

వ్రాసెను. ఇంకను "శంకరకవి" రాయల ఆస్థానకవియని కొందరువ్రాసిరి. విశ్వబ్రాహ్మణుడగు కందుకూరి రుద్రకవి వంశీకులు, కందుకూరివద్ద చింతలపాలెములో ఉన్నారని, వారి వంశీకులవద్ద వారిచరిత్ర దొరకినదని ప్రభాకరశాస్త్రి గారు వ్రాసిరి. ఈయనకు మొదట రాయలదర్శనము కాలేదట. మంగల కొండోజీ సాయమున రాజదర్శనము కల్గినదట! రాయల ఆస్థానమండపమున ఈశాన్య సింహాసన మొసంగిరట! ఈయన రాయల ఆస్థానమున 12 ఏండ్లుండెనట! పెద్దన, తిమ్మన, పుత్తేటి రామభద్రయ, పింగళి సూరన, కవిరాట్టు, తెనాలి రామలింగయ, భట్టుమూర్తి యనువారితో దాతయాచార్యులతో ననేకవిధముల వాగ్వాదములు సలిపెనట! కవిరాట్టు ఎవరో అని ప్రభాకరశాస్త్రిగారువ్రాసిరి. శా. శ. 1480 (క్రీ. శ. 1558) జయ సం॥ మాఘ శు పంచమీ జయవాసరమున మల్కి బ్రహీమ్ ప్రభువు రుద్ర కవికి రెంటచింతల (చింతలపాలెము) గ్రామము నొసంగినారు. దీనికి శాసనప్రమాణముగలదు కృష్ణరాయల కాలమున నొక రుద్రకవి, ఇబ్రహీం కాలమునస్నింకొక రుద్రకవి కలరని వారి వంశీకులు చెప్పుచున్నారని శాస్త్రిగారువ్రాసిరి. కాని రాయలకాలమున నీయన యువకుడై యుండవచ్చునని నిరంకుశోపాఖ్యాన రచనాకాలమునాటికి వృద్ధుడై యుండ వచ్చునని కొందరు వ్రాసిరి. దీనినింకను పరిశోధించవలెను. 'డా. బోల శంకరవ్యాస' 'భారతీయ సాహిత్యకా రూపరేఖా' అను హిందీ గ్రంథమున, కృష్ణదేవరాయల కాలమున ... పెదన, తిమ్మన, ధూర్జటి, చిన్నన్న, నృసింహ

కవి, అయ్యలరాజు, పింగళి సూరన్న, తెనాలి రామకృష్ణుడు, రామరాజ భూషణుడు' అనువారిని బేర్కొనెను. శ్రీకిళంబి రాఘవాచారిగారు 'కృష్ణరాయలు' అను గ్రంథమున 'తెనాలి రామకృష్ణుడు, రామరాజ భూషణుడు, పింగళి సూరన్న' అను ముగ్గురును రాయలకు దరువాతవారని కొందరు విమర్శకులు దలంచుచున్నారు' అని వ్రాసిరి. 1925 సెప్టెంబరు భారతిలో 'కాళహస్తి మాహాత్మ్య విమర్శనము' వ్రాయుచు, '(శ్రీ) మేడేపల్లి వేంకట రమణాచార్యులుగారు' ఎనిమిది మంది పేర్లు లిఖించి, మొదటి అయిదుగురుమాత్ర మాకాలమందున్నట్లు కొన్ని గ్రంథ నిదర్శనములు కనబడుచున్నవని, పింగళి సూరనార్యుడు, రామరాజభూషణుడు, తెనాలి రామకృష్ణుడు కృష్ణరాయల సభలో నున్నట్లు గ్రంథ ప్రమాణ మేమియు గానరాదనియు వ్రాసిరి. శ్రీ లక్ష్మణరావుగారు రామకృష్ణునిగూర్చి వ్రాయుచు, "ఇతడు రాయల యొద్ద అష్టదిగ్గజములలోనివాడె యని కథలున్నను, ఇతనికాల మిది యని చెప్పుటకు వీలులేదు. ఈకవి కృష్ణరాయల ఆస్థానములో లేడని బ్రహ్మశ్రీ వీరేశలింగము పంతులుగారు వ్రాసియున్నారు. ఆవిషయమింకను చింత్యము" - అని హైందవ చక్రవర్తులు' అను గ్రంథమున వ్రాసిరి. 'సమగ్రాంధ్ర సాహిత్యము'లో శ్రీ ఆరుద్రగారు తొమ్మిదిమంది ఆంధ్ర విద్వాంసులిచ్చిన అష్టదిగ్గజముల పేర్ల నిచ్చుచు, ఈ యజ్ఞ గారి జాపితా సరియైనదను అభిప్రాయమునకు వచ్చిరి. తిమ్మన, ధూర్జటి, పెద్దన, మల్లన, చింతలపూడి ఎల్లన (రాధా మాధవకవి) రామకృష్ణ, పుతే...

MEMORIAL LIBR
V.R NARLA

A0UAC05B140



కందుకూరి రుద్రకవి, అనువారు అష్టదిగ్గజములని వారి యభిప్రాయము. ఇందులో నలుగురిని అనగా 'తిమ్మన, ' ధూర్జటి, పెద్దన, రామకృష్ణ అనువారిని అనేకమంది విద్వాంసులంగీకరించిరి; కాని మేము రామకృష్ణు నంగీకరించుటలేదు. విశ్వబ్రాహ్మణుడు రామలింగము గలడనియే మాయభిప్రాయము. కృష్ణరాయలు, మంత్రితిమ్మరుసుతో, అష్టదిగ్గజములు ఎనిమిది దిశల గూర్చుండి యుండెడివారని తెలియవచ్చుచున్నది. శ్రీ నిడదవోలు వేంకటరావుగారు "సంస్కృతకర్ణాటాంధ్ర కవి సమ్మిళితమగు శ్రీకృష్ణదేవరాయని భువన విజయ సభాగారమున" అని పేర్కొనిరి. అష్టదిగ్గజములతోబాటు సంస్కృత కర్ణాటకవులు కూర్చుండి యుండవచ్చును పెద్దన "భువనవిజయాఖ్య సంసద్భవన స్థిత సింహాపీఠి" యని పేర్కొనెను 'భువన విజయాఖ్య'' అని తిమ్మన పేర్కొనెను. దీనినే "పియస్'విజయభవనము (House of victory) అని పేర్కొనెను కళింగవిజయమైన తర్వాత క్రీ. శ. 1520 ప్రాంతమున నీభవననిర్మాణము జరిగి యుండునని తోచుచున్నద. ఇటీవలి విద్వాంసులు "శ్రీ ఈయూణ్ణి" మున్నగువారు విశ్వబ్రాహ్మణుడగు కందుకూరి రుద్రకవికి న్యాయము గల్గించిరి. ఈయన విశ్వబ్రాహ్మణుడగుటచేత ఈయనకు రాజదర్శనము కానివ్వలేదు. "మంగలి కొండోజీ" సాయంబున నీయన రాయల ఆస్థానమున ప్రవేశించెను. క్రీ. శ. 1544-50 మధ్యనున్న "సదాశివరాయని" శాసనములలో నీయన పేరున్నదని ...ంసులు వ్రాసిరి. కాన ఈయనకు గొప్ప ప్రాపక ...గకవి కొండోజినిగూర్చి యిట్లుచెప్పెనట.

BCi

| | | |
|---|---|---|
| 31. | వ్యాసావళి 1వ భాగము | 1-00 |
| 32. | ,, 2వ భాగము | 1-00 |
| 33. | ప్రాచీన భారతీయ గ్రంథాలయ చరిత్ర | 2-50 |
| 34. | ప్రాచీన ఆంధ్రదేశ గ్రంథాలయ చరిత్ర | 2-00 |
| 35. | చారిత్రక శిరోమణి ఉపన్యాసములు | 1-00 |
| 36. | రామాయణములోని లంకానగర నిరూపణ | |
| 37. | వాల్మీకి రామాయణ విమర్శనము | 3.00 |
| 38. | మహాభారత విమర్శనము | 8-00 |
| 39. | చారిత్రక శ్రీశైలము | 5.00 |
| 40. | చారిత్రక కాశి | 2-00 |
| 41. | మోదుకూరు గ్రామచరిత్ర | 1-00 |
| 42. | మోపఱ్ఱు ,, | 0-50 |
| 43. | పచ్చల తాడిపఱ్ఱు ,, | 0-50 |
| 44. | తురుమెళ్ళ ,, | 0-50 |

## BOOKS PUBLISHED BY THE HISTORIAN

1. English Education Rs. 0-25 2. The voice of secular Democracy in India or Nehruism interpreted Rs. 1-00 3. Gandhi in the eyes of the world Rs. 2-00 4. Guntur District Manual Rs. 1-25 5. The Secrets of Kashmir, Goa and Tibet Rs. 1-00 6. Mr. Kasu Brahmananda Reddy – An architect of Modern Andhra Rs. 1-00 7. 74th year Birth Day present to Nehru 0-50

## BOOKS TO BE PUBLISHED

8. Date of Kalidasa 9. Birthday presents to Nehru 10. Peaceful co-existence 11. Forgotten India 12. Fostering of International understanding 13. A new Thesis on Education 14. The glory of the Indian National Flag.

*For Copies :* **K. L. Narayana**, B. A.
Moparru, Tenali Tq., (A.P.)

13C

# చారిత్రకశిరోమణి-శ్రీ కొడాలి లక్ష్మీనారాయణ

జననము: 1908-5-14

తల్లిదండ్రులు: శ్రీరామమ్మ-నరసింహము

జన్మభూమి: మోపఱ్ఱు, గుంటూరు జిల్లా

అక్షరాభ్యాసము: 1914 - ఆగష్టు, ఆదిమగురువు - శ్రీ అంబడిపూడి నారాయణ, 'ఓం నమః, సిద్ధం నమః శివాయనమః అనుమంత్రమును దిద్దించి, జగతిలో బహుఖ్యాతినొంద వగుదువు'అని ఆశీర్వదించిన బ్రాహ్మణోత్తముడు.

నేర్చినవిద్యలు: ఆంగ్లభాష బి.ఏ.,బి.యిడి. క్లాసు. (C.T.C.) రాజమండ్రి ప్రభుత్వ ట్రెయినింగు కాలేజి-హిందీ మాధ్యమిక I Class- తెలుగు పంచకావ్యములు - ఆయుర్వేదము, జ్యోతిషము - జాతకభాగము, హస్తసాముద్రికము.

ఆధ్యాత్మికవిద్యాగురువులు: శ్రీ పిడూరి రంగారెడ్డి-గోగర్తి రామదాసు

అభిమానవిషయములు: వేదాంతము, చరిత్ర, పరిశోధన, విమర్శనము, చారిత్రక క్షేత్రముల సందర్శనము.

ఇతిహాస పరిశోధకమాల: 1930 లో స్థాపితము

వృత్తి: హైస్కూల్ సెకండరీ పాఠశాలలలో సాంఘికశాస్త్ర అధ్యాపకులుగా చేసి రిటైరు అగుట.

రచనలు: ముద్రించబడినవి 37. అముద్రితములు 20.

షష్టిపూర్తి ఉత్సవము: 1968-మే నెల 11వ తేదీన-బెజవాడ హనుమాన్‌పేటలోని కృష్ణాలోకల్ లైబ్రరీ అథారిటీవారి బ్రాంచి గ్రంథాలయములో జరుపబడినది.

సన్మానములు: తూర్పుగోదావరిజిల్లాలోని 'పామఱ్ఱు', బెజవాడ, ఏలూరు, చిలుమూరు, తెనాలి(4 సార్లు), తాడికొండ, చేబ్రోలు, పచ్చల తాడిపఱ్ఱు, మానికొండ, చల్లపల్లి, మోపఱ్ఱు, పొన్నూరు దేవస్థానము, పరిమి, నల్లగొండ మున్నగుచోట్ల.

ప్రభుత్వసన్మానము: గుంటూరు ది. 17-12-1966

ప్రశంసలు: జార్జిబెర్నార్డ్‌షా, అట్లీ, చర్చిల్, మౌంట్ బాటన్, జాన్సన్, చెస్టర్‌బౌల్స్, కెనడీగార్లు, మాల్కంమాక్డొనాల్డ్, నెహ్రూ, రాజేంద్రప్రసాద్, శ్రీనార్ల మున్నగు పెద్దలనుండి మా పరిశోధనల శ్లాఘింపుచు అసంఖ్యాకములుగా జాబులువచ్చినవి.

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | ACUA1058140 |
| పుస్తకం పేరు | విశ్వబ్రాహ్మణుడగు తెనాలి రామలింగని చరిత్ర |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 115 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | zero |
| లేని పేజీలు | 0 |
| తయారు చేసినది | kethira |
| పేజీలు సరిచేసినది | kethira |
| స్కాన్ చేసినది | teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |